కంచి
ధర్మవరం
బెంగుళూరు
బెనారస్
పట్టుచీరలకు
లక్ష్మీ జనరల్ స్టోర్సు గవర్నరుపేట విజయవాడ

VISALAANDHRA, VIJAYAWADA-4 • Phone 31 • • • Regd No M- 208

విశాలాంధ్ర

సంపుటి 14 సంచిక 104] విజయవాడ • 28 6-1964 ఆదివారం [8 పేజీలు 13 న.పై.

ఆర్థిక వ్యవస్థలో విదేశీ పెట్టుబడుల ప్రవేశం దేశ స్వాతంత్ర్యానికే హానికరం

ప్రభుత్వ రంగంలో పనిచేసే కార్మికుల మహాసభలో శ్రీ కృష్ణమీనన్ ప్రసంగం

ఆర్థిక స్వాతంత్ర్య సాధనలో ప్రభుత్వరంగానికి ప్రత్యేక స్థానం కలదని వివరణ

బెంగుళూరు జూన్ 26

విదేశీ పెట్టుబడులు మన ఆర్థిక వ్యవస్థలో ప్రవేశించటం దేశ స్వాతంత్ర్యానికే భంగకరమని మాజీ రక్షణ మంత్రి శ్రీ కృష్ణమీనన్ ఇక్కడ ప్రభుత్వ రంగంలో పని చేసే కార్మికుల మహాసభలో మాట్లాడుతూ తెలియజేశారు రాజకీయ స్వాతంత్ర్యం మనం పొందామని యిక ఆర్థిక స్వాతంత్ర్యం రావాలని, అపుడు గాని ప్రజల సమస్యలు పరిష్కారం కావని ఈ కృషిలో ప్రభుత్వ రంగం గణనీయమైన పాత్ర వహిస్తున్నదని కూడా శ్రీ కృష్ణమీనన్ తెలియజేశారు

పరిశ్రమల యాజమాన్యంలో కార్మికులు పాలుపంచుకోనటంలో ఎందుకు చేయలేమని మాజీ రక్షణశాఖామంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ వేటిలాగా యిచ్చుట చెప్పారు

[illegible] అభిప్రాయపడి, యాజమాన్యంలోకి వచ్చే వివరణ కార్మికులకు కొంగజేయాలనీ చెప్పారు. పరిశ్రమల యాజమాన్యంలో కార్మికులు పాల్గొనాలనే అభిప్రాయమానికి ప్రజాభిప్రాయాన్ని అనుకూలంగా మార్చటానికి పండిత నెహ్రూ గొప్ప కృషిచేశారనీ తమ తగాదాలలో పడి కార్మికులు పనచకూడదనీ పరిశ్రమ తమదే పనే భావం ఉండాలనీ, దాని అభివృద్ధికి తోడ్పడాలనీ కోరారు.

యాజమాన్యంలో పాలొనటమంటే పరిశ్రమను కంట్రోలు చేయటం మాత్రమేకాదనీ ఉత్పత్తి చేయటంలో కూడా పాల్గొనాలనీ చెప్పారు.

పబ్లిక్ రంగంలోని పరిశ్రమలలో పనిచేసే కార్మికుల జాతీయమహాసభలో రెండవ రోజున శ్రీ కృష్ణమీనన్ మాట్లాడుతూ పై విషయం చెప్పారు

అఖిలభారత ట్రేడ్‌యూనియన్ ప్రధాన కార్యదర్శి, భారత కమ్యూనిస్టుపార్టీ అధ్యక్షులు శ్రీ ఎస్ ఏ. డాంగే యీ మహాసభకు అధ్యక్షత వహించారు.

సమ్మె చేయటానికి కేవలం న్యాయ దృష్టితోనే కార్మికులు ఆలోచించ కూడదనీ సమ్మె న్యాయ దృష్టి మీద మాత్రమే ఆధారపడి లేదనీ, అది ప్రజాభిప్రాయంపై ఆధారపడి ఉందని, పబ్లిక్ రంగంలోని పరిశ్రమలలో ముఖ్యంగా రక్షణ పరిశ్రమలలో పని చేసేవారు నిగ్రహం వహించాలనీకోరారు

దేశంలో రాజకీయ ప్రజాస్వామ్యం ఏర్పడగానే ప్రజల కోర్కెలు ఎక్కువైనా యన్నారు. ఆర్థిక బలంతో మాత్రమే ఆ కోర్కెలను తీర్చగల మన్నారు. ఆ విషయంలో పబ్లిక్ రంగంలోని సంస్థలు ప్రముఖ పాత్ర నిర్వహిస్తున్నా యన్నారు

స్వాతంత్ర్యానికి అడ్డుగా తయారౌతుంది కాబట్టి దేశంలోని ఆర్థిక విధానంమీద పోరాటం

3 లక్షల టన్నుల బియ్యం, గోధుమలు మహారాష్ట్రకు సరఫరా

న్యూఢిల్లీ జూన్ 26

మహారాష్ట్ర అవసరాలు తీర్చటానికిగాను జూలై ఆగస్టు, సెప్టెంబరు నెలలకు మూడు లక్షల టన్నుల గోధుమలు, బియ్యం సరఫరా చేయటానికి కేంద్ర ప్రభుత్వం అంగీకరించిందని రాష్ట్ర పౌర సరఫరాశాఖ మంత్రి శ్రీ హనుమంతయ్యాచార్ నేడిచ్చిన పత్రికా విలేకరులతో మాట్లాడుతూ చెప్పారు.

ఈ మూడు లక్షలలోనూ 1.5 లక్షల టన్నుల గోధుమ, 1.2 లక్షల టన్నుల బియ్యం సరఫరా చేస్తారు

ఈనెల అవసరాలను తట్టుకోటానికి లక్ష టన్నుల ఆహార ధాన్యాలను కేంద్ర ప్రభుత్వం విడుదల చేసింది.

జిల్లాలకు సరఫరా చేయటానికి వ్యాగన్ రవాణా ఎక్కువ చేశామనికూడా శ్రీ తలియాచార్ చెప్పారు

బొంబాయి రేవులోని రద్దీ తగిలటానికి మద్రాసు నుండి గోధుమలను రైలు ద్వారా రవాణా చేసటానికి గోధుమలు తెచ్చే ఓడను మార్మగోవా రేవుకు మరలించి అక్కడనుండి ట్రక్కుల ద్వారా జిల్లాలకు సరఫరా చేయటానికి మహారాష్ట్ర ప్రభుత్వం ఒక చర్యకం తీయాలని చేసినదని కూడా చెప్పారు. బొంబాయి రేవులో ఆహారధాన్యాల దిగుమతి సదుపాయం సహాయంతో చేస్తామన్నారు.

తిండి గింజల ధరల సమస్య కాంగ్రెసు వర్కింగ్ కమిటీ తీర్మానం

న్యూఢిల్లీ జూన్ 26

ఆహార ధాన్యాల ధరలు పెరగకుండా చేయడానికి ప్రభుత్వం తీసుకొంటున్న తక్షణ చర్యలను నేడు కాంగ్రెసు వర్కింగ్ కమిటీ ఆమోదించింది

మూడురోజులుగా ఆహార సమస్యపై జరిగిన ముఖ్యమంత్రుల సమావేశ నిర్ణయాలను హోమ్ మంత్రి శ్రీ నందా వర్కింగ్ కమిటీ సభ్యులకు తెలియజేశారు.

అధిక లాభాలను, దొంగ వ్యాపారాన్ని, ఇతర సంఘ వ్యతిరేక చర్యలను అరికట్టేందుకు అవసరమైన గట్టిచర్యలు అందుకు అవసరమైన యంత్రాంగాన్ని నెలకొల్పుతున్నామని శ్రీ నందా చెప్పారు

మైసూరు కు కేంద్రం సరఫరా 10 వేల టన్నుల బియ్యం 20 వేల టన్నుల గోధుమలు

న్యూఢిల్లీ జూన్ 26

మైసూరు రాష్ట్రానికి వెనువెంటనే పది వేల టన్నుల బియ్యాన్ని 20 వేల టన్నుల గోధుమలనూ సరఫరా చేయడానికి కేంద్ర ప్రభుత్వం అనుమతి చింది.

దీనితో ఇప్పుడు మైసూరులోవున్న ఆహార కొరత పరిస్థితిని అధిగమించ వచ్చునని అనుకొంటున్నారు.

పాములవాణ్ణే మ్రింగే పాము



ఆహారధాన్యాలధరలను అదుపులో పెట్టేందుకు ఢిల్లీలో ముఖ్యమంత్రుల సమావేశం జరిగింది —వార్త (కార్టూనిస్టు—కొణసం)

కమ్యూనిస్టుపార్టీలో ఐక్యతకై యత్నం

శ్రీ నంబూద్రిపాద్ తో పార్టీ కేంద్ర కార్యదర్శివర్గ ప్రతినిధులచర్చ

న్యూఢిల్లీ జూన్ 62

కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కార్యదర్శివర్గ సభ్యులకు పార్టీ జాతీయ సమితికి పస్పెండ్ చేయబడిన వారికీ, మధ్య నేడు ఐక్యతకై సంధానాలు ప్రారంభమయ్యాయి

కేంద్ర కార్యదర్శివర్గ సభ్యులు శ్రీ దాంగే రాజేశ్వరరావు, డాక్టరు గంగాధర అధికారి, శ్రీ భూపేష్‌గుప్తా లతో శ్రీ ఇ యం యస్ నంబూద్రిపాద్ నేడు రెండు గంటలసేపు చర్చలు జరిపారు.

పార్టీలో మెజారిటీ మైనారిటీలమధ్య ఐక్యతను పునరుద్ధరించేందుకు తీసుకోదగు చర్యలను గురించి ఈసమావేశంలో వీరు చర్చించుతున్నట్లు తెలుస్తూంది

ఈ నెల మొదట్లో జాతీయసమితి ఇక్కడ సమావేశ మయినపుడు 32 మంది సభ్యులపై తీసుకున్న క్రమశిక్షణా చర్యను ఉపసంహరించుకునేందుకు జాతీయసమితి సిద్ధంగా ఉన్నదని అయితే అందుకుగాను వారు మెజారిటీ ఆమోదించిన తీర్మానాలకు బద్ధులై ఉండాలనీ పోటీ కమిటీలను రద్దుచేయాలనీ జాతీయ సమితి స్పష్టం చేసింది పార్టీ ఐక్యతకై అవసరమయితే సంధానాలు చర్చలు జరిపేందుకు. అదే విధంగా ఐక్యతా లక్ష్యసాధనకు మరి కొన్ని చర్యలు తీసుకొనేందుకు కేంద్ర కార్యదర్శి వర్గానికి జాతీయసమితి అధికార మిచ్చింది.

శ్రీ నంబూద్రిపాద్ తిరిగి వచ్చే నెల మొదట్లో ఢిల్లీ వస్తాడు. అదే సమయానికి శ్రీ జ్యోతిబాసు శ్రీ ప్రమోద్‌దాస్‌గుప్తాలు కూడ ఢిల్లీలో ఉంటారు

వ భాషణలు తిరిగి అప్పుడు ప్రారంభ కావచ్చు ఆ సంభాషణల సమయంలో వైర్మన్

(మిగతా 7 వ పేజీలో)

కౌలుదారీ బిల్లుపై సెలెక్టు కమిటీ నివేదిక సమర్పణ

శాసనసభకు మంత్రి శ్రీనూకల రామచంద్రారెడ్డిచే

హైదరాబాద్ జూన్ 27

ఆంధ్రప్రదేశ్ కౌలుదారీ బిల్లుపై తాయీదులు సెలక్టుకమిటీ నివేదికను శాసనసభలో రెవిన్యూ మంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి నేడు సమర్పించారు.

దీనిలో ప్రతిపక్ష సభ్యులు భిన్నాభిప్రాయ నివేదికను సమర్పిస్తూ ఈ చట్టం భూస్వాములకు అనుకూలంగా ఉందని ప్రకటించారు. తెలంగాణాలో చట్టంలోఉన్న అభివృద్ధికర అంశాలను, ఈ చట్టం చెయ్యనేని భూస్వాములకు లాభదాయకంగా తయారయిందని విమర్శించారు. ఇప్పుడు ఈ మార్పులలో తెలంగాణా కౌలుదార్లపై అదనపుభారం మోపబడిం ఇని వీరు తెలియచేశారు

సాధారణంగా ప్రకారం యాక్టు తమ పిల్లలకు పెన్షన్ సర్టిఫికెట్లు అందజేసిన తమవారు వారు గుర్తించబడుతారు.

ఈ మారిన చట్టం ఆధారంలో కౌలుదార్లు పేపర్ స్థిరపడానికి తోడ్పడుతుందని వీరు విమర్శించారు.

శాసనసభలో నేడు ప్రజాపక్ష మునిసిపాల్టీ బిల్లును మంత్రి శ్రీ అంపాటి వెంకట్రామయ్య ప్రవేశపెడుతూ అక్కడ్రాయ్ వస్తువును నిర్మాణించినట్లు ప్రకటించారు.

మునిసిపల్ చైర్మనువదవి ఖాళీఅయినపుడు 15 రోజులలో చైర్మను పదవికి వైస్‌చైర్మన్ ఎన్నిక జరిపించాలని అప్పటికి ఆ ఎన్నిక జరగనిచో కౌన్సిల్‌ను ప్రభుత్వమే సమావేశ పరచి చైర్మన్ ఎన్నిక జరిపేందుకు ఈ బిల్లు అవకాశమిస్తుంది.

చైర్మన్‌పై అవిశ్వాసం ప్రకటించే తీర్మానికి మూడింట రెండువంతులు ఓట్లు రావాలని ఈ బిల్లు నిర్దేశించింది

సెలక్షన్ గ్రేడ్ మునిసిపల్ చైయిర్మన్‌కు 250 రూ ఫస్ట్ గ్రేడ్ మునిసిపల్ చైర్మనుకు 200 రూ సెకండ్‌గ్రేడ్ థర్డ్‌గ్రేడ్ మునిసిపల్ చైర్మన్‌లకు 150రూ గౌరవ వేతనం ఈబిల్లు ద్వారా ఇవ్వబడుతుంది.

ధాన్యవ్యాపారసంస్థ నిర్మాణంపై కేంద్రప్రభుత్వ నిర్ణయం వాయిదా

వివరంగా పరిశీలించిన మీదటనే నిర్ణయం తీసుకోవడం ఉచితమని భావన

న్యూఢిల్లీ జూన్ 26

90 నిముషాలపాటు చర్చించుకొన్న తరువాత కేంద్రమంత్రిమండలి తిండిగింజల ధరలను అదుపులో పెట్టడానికి తీసుకోవలసిన చర్యలపై ఆహారమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం చూపించిన దీర్ఘకాల చర్యలపై తుది నిర్ణయాన్ని వాయిదా వేసింది

ధరలను అదుపులో పెట్టడానికి శ్రీ సుబ్రహ్మణ్యం రెండు ముఖ్యమైన చర్యలను సూచించారు (1) ఉత్పత్తిపెంచటానికి వినియోగదారులకి న్యాయమైన, సహేతుకమైన ధరను నిర్ణయించేందుకు ఉన్నత స్థాయిలో ఒక సాంకేతిక నిపుణుల కమిటీని నెలకొల్పాలి (2) ఆహార ధాన్యాల వాణిజ్య కార్పొరేషన్‌ను నెలకొల్పడం ఈ కార్పొరేషన్ ప్రయివేటు రంగంలో ధాన్య వ్యాపారంలో పోటీ చేసి ఐదు సంవత్సరాల లోపులో ధాన్యం వ్యాపారంలో పై చేయి సంపాదించ గలగాలి.

ఆహార మంత్రి సూచించిన ఈ రెండు ప్రతిపాదనలూ సూత్రప్రాయంగా ఆమోదకరమేనని మంత్రివర్గం భావించింది అయితే యావత్తు సమస్యనూ యి కా విపరంగా పరిశీలించితే కాని మంత్రివర్గం ఈ ప్రతిపాదనలను ఆమోదించడం సంచిదికాదని భావించబడింది.

ప్రస్తుత క్లిష్టపరిస్థితి అధిగమించడానికి ఆహారమంత్రి సూచించిన తక్షణ చర్యలను ఆమోదించింది అవి యివి అమెరికా, పాకిస్తాన్‌లనుండి దిగుమతులను చేసుకోవడం, దక్షిణాది బియ్యం మండలాల మధ్యగల ఆంక్షలను రద్దుచేయడం అలాగే మహారాష్ట్రమధ్య ప్రదేశ్ మధ్యగల ఆంక్షలను కూడ రద్దుచేయడం టోకు వ్యాపారాన్ని అచ్చితంగా కంట్రోలు చేయడము

కేంద్ర మంత్రివర్గ సమావేశానికి ముందు ఒక గంటసేపు దరల ఉపసంఘం సమావేశమైంది.

ముఖ్యమంత్రుల సమావేశ నిర్ణయాలు

ఆహారధాన్యాల వాణిజ్యకార్పొరేషన్‌నునెలకొల్పాలన్న ఆహారమంత్రిప్రతిపాదనపైముఖ్యమంత్రుల సమావేశం ఎలాంటి నిర్ణయాన్ని తీసుకొనలేదు

వివిధ రాష్ట్రాల్లో బియ్యానికి గోధుమలకు గరిష్ఠధరలను నిర్ణయించే దృష్టితో వెంటనే శాస్త్రీయమైన అధ్యయనంచేయాలని సమావేశం నిర్ణయించింది.

సమావేశం ఇంకా ఈ క్రింది నిర్ణయాలను కొన సాగాలి రాష్ట్రాలకు తగినంతగా బియ్యాన్ని గోధుమలను సరఫరా చేయగలమని భారత ప్రభుత్వం హామీ నిచ్చింది.

3 ఇప్పుడున్న గోధుమల మండలాలు యథాతథంగానే కొనసాగి తదితరాలు అయితే కొరత రాష్ట్రాలకు అవసరమైన గోధుమలను కేంద్ర ప్రభుత్వం సరఫరా చేయడానికి ఏర్పాట్లు చేస్తుంది.

4 ఎలాంటి కరవైన అంకలూ వుండరాదు ఒక రాష్ట్రం నుండి మరొక రాష్ట్రానికి ఒక రాష్ట్రంలోనూ ముడి తిండి గింజలు వస్తుల రవాణాపై ఎలాంటి ఆంక్షలూ వుండరాదు అలాంటి ఆంక్షలను ఇతరత ముందు ఏ రాష్ట్ర ప్రభుత్వమైనా విధించివుంటే వాటిని వెంటనే ఉపసంహరించుకోవాలి కాయధాన్యాల రవాణాపై కొన్ని రాష్ట్రాల మధ్యగల ఆంక్షలను మాత్రం కేంద్ర ప్రభుత్వం ఆమోదం పొంది కొనసాగించుకోవచ్చు

నిరాయుధీకరణకై పశ్చిమ రాజ్యాలకు సోవియట్ పిలుపు

జెనీవా, జూన్ 26

సైనిక వ్యయంలో నూటికి పదివంతులనుండి 15 వంతుల వరకు కోత పెట్టాలన్న ఒప్పందంపై సంతకం చేయడం క్లిష్టతరంగా భావించే పశ్చిమ రాజ్యాలు కనీసం ఈ విషయమై జరిగే చర్చలలో పాల్గొనడానికి తమ అంగీకారాన్నైనా ప్రకటించాలని సోవియట్ యూనియన్ నిన్న పశ్చిమ దేశాలను కోరింది

ఇక్కడ జరుగుతున్న 17 రాజ్యాల నిరాయుధీకరణ మహాసభలో సోవియట్ విదేశాంగ శాఖ ఉపమంత్రి వాలెరియన్ జోరిన్ ప్రసంగిస్తూ ఈ సమావేశం ప్రథమ దశగా పాక్షికమైన చర్యనైనా అంగీకరించాలని చెప్పారు జోరిన్ ఇంకా ఇలా అన్నారు

సైనిక బడ్జెటులో నూటికిపదివ తులమంది పదిహేను వంతుల వరకూ కోత పెట్టాలన్న మా ప్రతిపాదనభావం ఈసమస్యపై అవరణలో పెద్ద రాజ్యాలు - ధనిక రాజ్యాలు తప్పని సరిగా ఒకే మేరకు తగ్గించు జరపాలన్నది కాదు అయా రాజ్యాల యథార్థ పరిస్థితి దృష్టిలోకి తీసుకొనడానికి కూడా వీలుంటుంది

సోవియట్ ప్రభుత్వం కూడా ఈ విషయాన్ని దృష్టిలోకి తీసుకుంది"

సైనిక వ్యయంలో నూటికి పది వంతుల నుండి 15 వంతుల వరకూ కోత పెట్టడానికి ఒప్పందం కుదిరితే దానివల్ల పొదుపు అయ్యే నిధుల్లో కొంత మేరకు అభివృద్ధిపొందే దేశాలకు సహాయం చేయడానికి సోవియట్ ప్రభుత్వం సిద్ధంగావుందని కూడా ఆయన చెప్పారు

ఆయుధ నిర్మాణానికి ఉపకరించే పదార్థాల ఉత్పత్తిని తగ్గించడానికి ఒప్పందం చేసుకోవలసి అమెరికా పక్షకంలోని అంశాలనుగురించి అమెరికా ప్రతినిధి విలియం ఫాస్టర్ వివరించారు.

బోధన్ మునిసిపల్ ఎన్నికలు ఆగస్టు 11 వ తేదీన

బోధన్, జూన్ 26

నిజామాబాద్ జిల్లాలోని బోధన్ మునిసిపాలిటీకి ఎన్నికలు జరుగుతాయని ప్రభుత్వం నేడు ప్రకటించింది.

ప్రధాన మంత్రి శాస్త్రికి కొద్దిగా అస్వస్థత

సంపూర్ణంగా విశ్రాంతి తీసుకోవలసిందిగా డాక్టర్ల సలహా

న్యూఢిల్లీ జూన్ 27

ప్రధాని శాస్త్రికి పని వాత్తిడి ఎక్కువ కావడం వలన నేడు ఆయనకు కొంచెం జ్వరం తగిలింది.

వచ్చేకొద్దిరోజులపాటు ఆయన సంపూర్ణంగా విశ్రాంతి తీసుకోవాలని డాక్టర్లు సలహాలిచ్చారు అందువలన ఆయన కార్యక్రమా లన్నింటినీ రద్దుచేశారు

ప్రధానిశాస్త్రి కుమారుడుహరికృష్ణ పత్రికల వారితోమాట్లాడుతూ గురువారం నాడు ముఖ్యమంత్రుల సమావేశం నుండి తిరిగి వాగానే ఆయన దాగా బడలికగా కనిపించా రన్నారు.

నిన్నటి రోజున అపీసుకు వెళ్లవలదని కుటుంబంలోని అందరూ వారి చినప్పటికీ ఆయన రెండు మంత్రివర్గ సమావేశాలనూ ముఖ్యమంత్రుల సమావేశాలకు హాజరయ్యారని చెప్పారు.

నిన్న సాయంత్రం 7 గంటలకు బాగా అలసిపోయి ఇంటికి చేరారనీ, అంతుకు తరువాత చాలా మంది ముఖ్యమంత్రులువచ్చి ఆయనను కలుసుకొని మాట్లాడి వెళ్ళారని శ్రీ హరికృష్ణ చెప్పారు. అనారికి రాత్రి 7 గంటలకు కుటుంబ సభ్యుల వొత్తిడిపైననే ఆయన పడుకోవడానికి వెళ్లారు

ప్రధాన మంత్రికి గత రాత్రి కాస్త నిద్రపట్టలేదు

కొద్దిగా ఆహారం తీసుకున్న తరువాత తెల్లవారు జామున 11-30 గంటలకు మాత్రమే ఆయనకు నిద్రపట్టింది.

ఇంతకుముందు ఆయనకు వచ్చిన గుండె జబ్బు పోయే రాలేదని అయితే ఆ విషయంలో అన్ని జాగ్రత్తలను తీసుకొంటున్నామని శ్రీ హరికృష్ణ చెప్పారు.

ఈ నేల ఉదయం 7 గంటలకు రాష్ట్రపతి రాధాకృష్ణన్ శాస్త్రి యింటికి వెళ్ళి చూశారు

హోంమంత్రి శ్రీ నందా ఆర్థికమంత్రి టి టి కృష్ణమాచారి పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ సత్యనారాయణసిన్హా కాశ్మీరు ప్రధాని శ్రీ సాదిక్ శ్రీ శాస్త్రి యింటికివెళ్ళి ఆయన ఆరోగ్యాన్ని గురించి తెలుసుకొని వచ్చారు.

శ్రీ నారాయణరాజు, అంకేశవుల నాయుడు మృతికి శాసనసభ సంతాపం

హైదరాబాద్, జూన్ 27

శ్రీ దుర్గుబుల్లారి నారాయణరాజు శ్రీ అంకేశవుల నాయుడుగార్ల అకాల మరణానికి ప్రదేశ్ శాసనసభ నేడు తన ప్రగాఢసంతాపాన్ని తెలిపింది.

వీరి గుణగణాలను గురించి ముఖ్యమంత్రి స్పీకర్, ప్రతిపక్షసభ్యులు, ప్రభుత్వ ఎక్కువ సభ్యులు ప్రసంగించారు

కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ వి కా సత్యనారాయణ ప్రసంగిస్తూ తీవరం ప్రాంత లో కాలేజి ఏర్పాటుకని గుర్తించి మిమరంలో కాలేజి నిర్మించేందుకు ఎంతో కృషి చేశారని ప్రస్తుతించారు.

సహకార రంగంలోను, విద్యారంగంలోను అమలుజేసిన ఆదర్శాలను అరికట్టేందుకు శ్రీ వి కా సత్యనారాయణ తగ్గరు చూపు.

నర్సాపురం సమితి ఎన్నికలు

నర్సాపురం, జూన్ 27

పశ్చిమ గోదావరిజిల్లా నర్సాపురం మెజిస్ట్రేటు మచ్చాయిసమితికి జూన్ 30వ తేదీన ఎన్నికలు జరిగాయి

శ్రీయుతులు చేగొండి వెంకటహరిరామజోగయ్య పోలిశెట్టి శేషావతారం, శ్రీమతి ఇ రామలక్ష్మి శ్రీమతి సీతారత్నం చేదిన వెంకన్న యం తమ్మిశ్వరరావార్థ సమితికి కోఆప్టు చేసుకొనబడినారు శ్రీ వెంకట హరిరామజోగయ్యగారు అధ్యక్షులుగా మరి శ్రీ అందే సత్యయ్య గారు ఉపాధ్యక్షులుగాను ఎన్నుకొనబడినారు.

ఆలేరు

నల్లగొండజిల్లా భువనగిరి తాలూకా ఆలేరు నియోజకవర్గ సమితికి కమ్యూనిస్టుపార్టీ బలపరచిన అభ్యర్థి శ్రీ పొన్నారెడ్డి (కాంగ్రెస్) అధ్యక్షులుగా శ్రీ రమురామరావుగారు ఉపాధ్యక్షులుగా ఎన్నికయినారు.

ఒక బహిరంగ ఫలితంగా, శ్రీకాలు తిమ్మారెడ్డి, శ్రీనారాయణ శ్రీమతి కె సుశీలాదేవి(కమ్యూ) శ్రీ పొన్నారెడ్డి శ్రీ బుచ్చిరెడ్డు శ్రీమతి వెంకమ్మ (కాం) కోఆప్షన్‌లో ఎన్నుకోబడినారు.

మైసూరు-మహారాష్ట్ర సరిహద్దు సమస్యలు శ్రీ నందాతో మాట్లాడలేదని శ్రీ నిజలింగప్ప ప్రకటన

న్యూఢిల్లీ జూన్ 28

మైసూరు - మహారాష్ట్ర సరిహద్దు సమస్యలను గురించి కేంద్ర హోంశాఖామంత్రి శ్రీ నందాతో తానేమీ మాట్లాడలేదని మైసూరు ముఖ్యమంత్రి శ్రీ ఎస్ నిజలింగప్ప నేడిచ్చిన పత్రికా విలేకరులతో మాట్లాడుతూ చెప్పారు.

ఈ విషయంపై మాట్లాడటానికి తనకు వ్యవధి ఎక్కువదిని మరొక సారి సమావేశం గా చెప్పారు

అసలు ఏమి జరిగిందో తనకు అర్థం కావడం లేదనీ, మహారాష్ట్రలో కొంత భాగం మైసూరులో ఉన్నా మైసూరులోని కొంతభాగం మరో రాష్ట్రంలో ఉన్నా వచ్చిన సమస్యేమి దని ప్రశ్నించారు

శ్రీ శాస్త్రితో కలసి యిటీవల మంగళూరు వెళ్ళినప్పుడు కేరళలో పర్యటిస్తున్న కాసర్ గోడ్‌ను మైసూరులో కలపాలని పెద్దఎత్తున సంచలనం చేశారనీ, ఒక సమస్య నుకదిలి సే వందలాది సమస్యలు పుట్టుకొస్తాయనీ ఏమైనా మన మంతా భారతదేశంలోనే ఉన్నాంగానీ బైట లేమనీ చెప్పారు

మైసూరులోని మైనారిటీల సమస్యలు ప్రస్తావించి, వారిని సరిగా చూడటం లేదని దుష్ప్రచారం చేయమని పనార్ చేస్తున్నానన్నారు.

తిరువన్నతపురం కార్పొరేషన్ ఎన్నికలు

వివిధపార్టీల పోటీలు

తిరువనంతపురం జూన్ 28

ఈనేల ఉదయం జరిగిన ప్రారంభమైన మునిసిపల్ ఎన్నికల్లో పోలింగ్ సర్వ ఎడతెగక మందగా సాగింది

కాని అనంతరం పోలింగ్ చురుగానే సాగింది. ఉదయం 11-30 గంటల వరకు 35 శాతం వరకూ వోట్లు పోలైనాయి. మరికొన్నిచోట్ల పోలింగు ఇంకా ఎక్కువగా వుంది.

ఒకవ్యక్తుడు వోటు వేసివచ్చిన తరువాత తలతిరిగిపడటం ఉన్నదని చెప్పగా అనుమతిస్తే చెప్పారు. అనుమతిలో అతడు మరణించాడు.

తిరువనంతపురం లోని ఒక లక్ష 40 వేల వోటరు నూతన కార్పొరేషన్‌కు 44 మంది సభ్యులను ఎన్నుకోవలసి వుంటుంది.

వోటే లేకుండా ఒకసీటు అప్పుడే కాంగ్రెసుకు లభించింది

కాంగ్రెసుపార్టీ 40 సీటులకు, సి యస్ పి 28 సీటులకు, కమ్యూనిస్టుపార్టీ 9 సీట్లకు ముస్లిం లీగ్ మూడుసీటులకు పోటీచేస్తున్నాయి.

వీటిలో 109 మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నారు వీరిలోపోటీచేస్తున్నకమ్యూనిస్టుపార్టీ నాయకత్వాన ఏర్పడిన పీపుల్స్ ఫ్రంటు అభ్యర్థులపై 29 మంది అభ్యర్థులు పోటీచేస్తున్నారు ఈ ఫ్రంటు నే 10 మంది రివల్యూషనరీ సోషలిస్టుపార్టీ అభ్యర్థులున్నారు

కమ్యూనిస్టుపార్టీలో రెండు వర్గాలవారు ఒకరిమీద ఒకరు పోటీ చేసుకొన్నారు. అధికారపార్టీ పి. యస్ పి తో ఎన్నికల పొత్తును ఏర్పరచుకోగా పోటీపార్టీ ఆర్ యస్ పి తో పొత్తు కలిసి ది.

ఈనేల సాయంత్రం 5 గంటలకు పోలింగు పూర్తి అవుతుంది. రేపు ఓట్లను లెక్కపెడతారు.

శాసనమండలికి అభ్యర్థులు

హైదరాబాద్, జూన్ 28

రాష్ట్ర శాసన మండలిలోని 10 స్థానాలకు జరుగుతున్న యెన్నికలలో (ఒక స్వతంత్ర అభ్యర్థి గా వున్న శ్రీ వి రామకృష్ణారెడ్డి, కాంగ్రెస్ బలపరుస్తున్న స్వతంత్ర అభ్యర్థి శ్రీ సి చిదంబరరెడ్డికి అనుకూలంగా ఉపసంహరించుకున్నారు.

శ్రీ చిదంబరరెడ్డిగారి విజయావకాశాలకు తన అభ్యర్థిత్వం హానికరంగా వుంటు దని భావించి తాను ఉపసంహరించుకున్నట్లు శ్రీ రామకృష్ణారెడ్డిగారు ఒక ప్రకటన చేసినారు.

బెంగాల్
లాంపు ఎక్కువ కాంతివంతమైనది
ఎక్కువకాలం మన్నుతుంది
ఆంధ్ర ప్రదేశ్‌కు సోల్ ఏజెంట్లు:
జి.ఎ పరశురాం అండ్ కంపెనీ,
తిలక్‌రోడ్: హైదరాబాద్ (ఆం. ప్ర)
కృష్ణా గుంటూరు తూ.గో.జి. ఇ పశ్చిమ గోదావరి జిల్లాలకు చీఫ్ స్టాకిస్టులు:
మెన్సర్స్ స్టాండర్డు ఎలక్ట్రికల్ కంపెనీ. పాయ్‌కారోడ్ విజయవాడ.

దినరాజు కబుర్లు

ధాన్యం రవాణాపై ఆంక్షల రద్దు : వర్తక వర్గాల హర్షం

ధరల పెరుగుదల సమస్యను దృష్టిలో ఉంచుకుని మూడు రోజులుగా జరిగిన రాష్ట్రాల ముఖ్య మంత్రుల సమావేశం ముగిసింది. తక్షణ చర్యలుగా కొన్ని నిర్ణయాలను దీర్ఘకాల చర్యలుగా కొన్ని ప్రతిపాదనలను చేసింది. ధాన్యరవాణాలపై ఆంక్షలరద్దువంటి తక్షణ చర్యలు ధాన్య వ్యాపారవర్గాలకు సంతృప్తి కలిగించాయి. ప్రభుత్వం ధాన్యవ్యాపారంలో ప్రవేశించేందుకు వీలు కలిగించే ధాన్యవ్యాపార కార్పొరేషన్ స్థాపనవంటిఅంశాలు కేవలం మాదనలుగానే ఉండిపోయాయి "

ఈసూచనకుముఖ్యమంత్రులందరూ సూత్ర ప్రాయంగా ఆమోదం తెలిపిన తర్వాత కూడా కేంద్ర మంత్రివర్గం. ఈ అంశంపై నిర్ణయంచేయక ఇంకా పరిశీలించవలసి ఉంటుందని వాయిదా వేయటం విచారకరం. ఆహార సమస్య తీవ్రతను ప్రభుత్వం ఏ మాత్రం గుర్తించటంలేదని వ్యాపారవర్గాల ప్రభావానికి లోనై కనీస చర్యలను సైతంవాయిదావేస్తున్నదని స్పష్టమౌతున్నది.

తక్షణ చర్యలుగా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలివి:

1 ఆంధ్ర మద్రాసు రాష్ట్రాలలో బెవి ధాన్యనేకరణ పద్ధతులు రద్దయినాయి దక్షిణ మండలం రాష్ట్రాల మధ్య ధాన్యం రవాణాపై గల ఆంక్షలన్నీ తొలగింప బడ్డాయి

2 మధ్యప్రదేశ్, మహారాష్ట్రల మధ్య ప్రభుత్వ స్థాయిలో ప్రస్తుతం వ్యాపారం జరుగుతున్నది ఎగుమతి లైసెన్సులున్న వ్యాపారులు మాత్రమే ప్రభుత్వ ఏజెంట్లుగా ఈ వ్యాపారం నిర్వహిస్తున్నారు. ఈ పద్ధతిని రద్దుచేసి రెండు రాష్ట్రాల మధ్య స్వేచ్ఛా వ్యాపారం జరగాలని ముఖ్య మంత్రుల సమావేశం. మొదటి రోజున నిర్ణయించింది. కాని మధ్యప్రదేశ్ ముఖ్య మంత్రి డి. పి. మిశ్రా ఈ నిర్ణయం పట్ల తీవ్ర అభ్యంతరం చెప్పటంతో ఈ నిర్ణయం మార్చివేయబడ్డది ప్రభుత్వ స్థాయిలో వ్యాపారం జరుగుతున్న ప్రస్తుత విధానమే కొనసాగుతుంది

3 ఆహారసంక్షోభం తీవ్రస్థాయిలోఉన్న పశ్చిమబెంగాల్‌కు ఒరిస్సానుండి స్వేచ్ఛగా బియ్యం రవాణాకు అనుమతించే విషయాన్ని సమావేశం పరిశీలించింది ఈ ఆంక్షలను రద్దు చేయాలనే ధోరణి వ్యక్తమైంది కాని అలా జరిగితే ఒరిస్సాలో కరువు పరిస్థితి లేర్పడతాయేమోననే భయంతో ఈఆంక్షలనుప్రభుత్వం రద్దుచేయలేదు పశ్చిమబెంగాల్‌కు కావలసిన ఆహారధాన్యాలను కేంద్రం ఇదివరకు వలెనే సప్లయిచేస్తూ ఉంటుందని కేంద్ర హోమీ మాత్రం ఇచ్చింది

4 ఉత్తరాదిన ప్రస్తుతమున్న గోధుమ మండలాల పద్ధతి కొనసాగుతుంది.

ఇవీ తక్షణం అమలులోకి వచ్చేనిర్ణయాలు

ఈ నిర్ణయాలను తరుగు రాష్ట్రాలైన మహారాష్ట్ర గుజరాత్, మైసూరు, కేరళ, మద్రాసు వంటివి హర్షించాయి. ఈ చర్యల ద్వారా తాత్కాలికంగా తరుగు రాష్ట్రాలలో ధరలు కొంచెం తగ్గవచ్చు కాని, ఇవి తాత్కాలికం మాత్రమే.

ధాన్యం రవాణా వ్యాపారంపై ప్రయివేటు వ్యాపారస్తులకు పూర్తిస్వేచ్ఛ లభించటంతో వారు ధాన్యాన్నిలెవ్వచేసి మిగులురాష్ట్రాలలోనే గాక తరుగు రాష్ట్రాలలో సైతం త్వరలో కృత్రిమంగా ధరలు పెంచే ప్రమాదం ఉండనే ఉంది

ఈ నిర్ణయాలన్నిటికీ ధాన్యవ్యాపారస్తులు హర్షం వెలిబుచ్చారు తాము మొదటినుంచీ వెలిబుచ్చుతున్న కోర్కెను ప్రభుత్వం ఇప్పుడు అంగీకరించిందని అఖిలభారత ధాన్యవ్యాపారుల సంఘాధ్యక్షుడు హసీంప్రేమ్‌జీ ఒక ప్రకటన చేశారు

మిగుల రాష్ట్రాల ఆందోళన

కాని మిగులురాష్ట్రాలకు చెందిన ముఖ్యమంత్రులు ఈ నిర్ణయంపట్ల ఆందోళన వెలిబుచ్చారు.

ఆంధ్ర ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ ధాన్యం రవాణాపై ఆంక్షలు పూర్తిగా రద్దయితే ఆంధ్రలో ధరలు పెరిగి ప్రమాదమున్నదని, కనుక ఎంతోకొంత మేరకు రవాణాపై ఆంక్ష లుండటం అవసరమని అన్నారు.

గత సంవత్సరం ఒరిస్సా నుండి, వర్తకులు వచ్చి పశ్చిమ గోదావరిజిల్లా తాడేపల్లిగూడెం మార్కెట్లో ధాన్యం విపరీతంగా కొనటం ప్రారంభించటంతో, ఆంధ్రలో ధరలు విపరీతంగా పెరిగిన విషయం అసుతప్పైక వేద్యం తిరిగి అట్టి పరిస్థితులు ఏర్పడేప్రమాదముంది.

పశ్చిమ గోదావరిజిల్లా ఆంధ్రలోని అన్ని జిల్లాల కంటె ధాన్యాన్ని హెచ్చుగా పండించే ప్రాంతం ఆ జిల్లా ముఖ్యపట్టణం ఏలూరులో అక్కుళ్ళకు కొరత ఏర్పడింది

కిలోగ్రాం అక్కుళ్ళ 58 వ పైసలకు అమ్మాలని జిల్లా నుండి అక్కుళ్ళను ఇతర ప్రాంతాలకు ఎగుమతి చేయరాదని జిల్లా కలెక్టరు ఆంక్ష విధించాడు. ప్రజల అవసరాలను పరిష్కరించవలసిన తక్షణ బాధ్యత ఉన్నందున జిల్లాకలెక్టరు ఈనిర్ణయాన్ని చేశారు కాని కేంద్రప్రభుత్వం నిర్ణయంమేరకు ఆంధ్ర నుండి కేరళ మద్రాసురాష్ట్రాలకు, ధాన్యం రవాణాపై గల ఆంక్షలన్నీ రద్దవుతాయి.

ధాన్యం దిగుమతులు

దేశంలో ఏర్పడ్డ ఆహార క్షీణతను తొలగించేందుకు ప్రభుత్వం తీసుకొన్న మరొక నిర్ణయం. అమెరికా నుండి, తదితర దేశాల నుండి పెద్దఎత్తున ధాన్యాన్ని దిగుమతి చేసుకోవటం

ఒకలక్ష టన్నుల బియ్యాన్ని పాకిస్తాన్‌నుండి దిగుమతి చేసుకోటానికి వెస్టాండనే ఒప్పందం కుదరబోతున్నదనీ మరొక లక్షటన్నులబియ్యం దిగుమతికి ప్రయత్నాలు జరుగుతున్నాయనీ ప్రభుత్వం ప్రకటించింది తాయ్‌లాండ్ వంటి దేశాలనుండి సైతం బియ్యం దిగుమతి చేసుకునేందుకు ప్రభుత్వం ఆలోచిస్తున్నది.

అమెరికా ప్రతి నెలా 4 లక్షల టన్నుల కంటె హెచ్చుగా గోధుమలను సప్లయి చేయటానికి అంగీకరించిందని ఆగస్టులోచేతికి వచ్చే వంటనుండి బియ్యాన్ని సప్లయి చేసేవిషయంలో కూడా అమెరికా సుముఖంగా ఉన్నదని ఆహార మంత్రి సుబ్రహ్మణ్యం ప్రకటించాడు

ఈ దిగుమతులన్నిటి కారణంగా కేంద్రానికి తగినన్ని నిల్వలు ఏర్పడతాయనీ, తరుగు రాష్ట్రాలకు అవసరమైతే ధాన్యాన్ని కేంద్రం సప్లయి చేయగలుగుతుందనీ ప్రధానమంత్రి శాస్త్రి ఆహారమంత్రి సుబ్రహ్మణ్యంగారలు హామీ యిచ్చారు

మైసూరు, మహారాష్ట్ర గుజరాత్, పశ్చిమ బెంగాల్‌వంటి తరుగురాష్ట్రాలన్నీ తమకు వెస్టాండనే కేంద్రం ధాన్యాన్నిసప్లయిచేయాలని కోరుతున్నప్పట్టికీ, తక్షణరక్షగా ఇతరదేశాల నుండి ధాన్యదిగుమతి చేసుకోవటంతప్పనిసరే కావచ్చు —

కాని ఇది తాత్కాలిక చర్యగా మాత్రమే ఉండాలి.

ఆహార స్వయంసమృద్ధిని పాటించాలనే దీర్ఘకాలిక లక్ష్యమూ ధాన్యాన్ని చౌకగా ప్రజలందరికీ అందించే ప్రభుత్వ యంత్రాంగాన్ని రూపొందించే పట్టుదలకూడా ఇందుకు తోడించినట్లయితేనే, ప్రభుత్వ చర్యకు అర్థంచేసుకోవచ్చు

కాని అలాజరగటంలేదు ఆహారసంక్షోభం వచ్చినప్పుడల్లా, దిగుమతులద్వారా అసంతోషం నుండి బైటపడాలనేయత్నం గత పదేండ్లుగా జరుగుతూ ఉన్నది. ఇప్పుడూ అదే జరిగింది

వచ్చే వంటకాలం నాటికి ప్రభుత్వం ధాన్య వ్యాపారంలో ప్రవేశించేందుకు వీలు కలిగించే ధాన్య వ్యాపార కార్పొరేషన్ స్థాపన నిర్ణయం వాయిదాపడ్డది. ఆదేవిధంగా ఉత్పత్తిదారులూ వినిమయదారులూ గిట్టుబాటు అయే విధంగా ధాన్య ధరలను నిర్ణయించేందుకు ఒకయంత్రాంగాన్ని నిర్మించాలనే ఆహార మంత్రి సూచన కూడా వాయిదాపడ్డది

ఈ ధోరణి అత్యంత ప్రమాదకరం

ధాన్యవ్యాపార కార్పొరేషన్ ఏర్పరచే నిర్ణయం వాయిదా

మొదటిరోజు ముఖ్యమంత్రుల సమావేశంలో పై అంశాలను ప్రతిపాదన రూపంలో ఆహార మంత్రి సుబ్రహ్మణ్యం ప్రవేశపెట్టినా, దాదాపు ఈ విషయమై అంతిమ నిర్ణయం జరిగిందా అనే విధంగానే ఆయన ప్రసంగించాడు ముఖ్యమంత్రులందరూ స్థూలంగా ఈ ప్రతిపాదనకు సమ్మతించినట్లు కూడా వ్యక్తమైంది.

కాగా ఆఖరు రోజున ముఖ్యమంత్రుల సమావేశానికి ముందుగా కేంద్రమంత్రివర్గం 1½ గంటలు సమావేశమై ఈ రెండు అంశాల పైనా నిర్ణయాన్ని వాయిదావేసింది

పై రెండు ప్రతిపాదనలకు కేంద్ర మంత్రివర్గం సుముఖంగానే ఉన్నదనీ, అయితే అంతిమ నిర్ణయం తీసుకునేముందు మరింత వివరంగా ఈ ప్రతిపాదనలను పరిశీలించాలని కేంద్ర మంత్రివర్గం భావించినట్లు ఒక ప్రకటన వెలువడ్డది

సమగ్ర పరిశీలన పేరుతో నిర్ణయాలు తీసుకోకుండా వాయిదా వేయటం, చేసిన నిర్ణయాలను సైతం తిరగతోడటం కేంద్ర ప్రభుత్వానికి కొత్తకాదు అందునా గుత్తవర్గాలు అభివృద్ధి విరోధక వర్గాలు గట్టిగా వ్యతిరేకిస్తున్న అంశాలపై నిర్ణయాన్ని వాయిదా వేయటమంటే ఆ ప్రతిపాదన ఇక బుట్టదాఖలైనట్లేనని ప్రజలు అనుమానించటంలో ఆశ్చర్యంలేదు

ధాన్య వ్యాపార కార్పొరేషన్‌ను స్థాపించాలని సుబ్రహ్మణ్యం చేసిన ప్రతిపాదన, అతి కనీసమైన సూచన

ఈ సంస్థ ఇతర వ్యాపార సంస్థల వలెనే లైసెన్సు పుచ్చుకొని ప్రయివేటు వ్యాపారస్తులతోపాటు మార్కెట్లో ప్రవేశించి ధాన్యం కొనుగోలు చేస్తుందనీ, మొదట్లో బియ్యం మాత్రమే కొంటుందని సుబ్రహ్మణ్యం తెలియజేశారు

"బోలు వ్యాపారస్తుల వద్దనున్న ధాన్యంలో కొంతభాగాన్ని ఈ సంస్థకు స్వాధీనం చేయవలసిందిగా కోరేహక్కు ప్రభుత్వానికి ఉంటుందని" కూడా సుబ్రహ్మణ్యం తెలియజేశారు

ఇట్టి కార్పొరేషన్ వెంటనే ఏర్పడితేనే వచ్చే వంటకాలం నాటికి ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేయటు సాధ్యమౌతుంది మరొక అయిదారు నెలలతరువాత కొత్తపంట పెద్దఎత్తున మార్కెట్లోకి రాదు ఇప్పటినుంచీ ఏర్పాట్లు చేసుకుంటేగాని ప్రభుత్వ వ్యాపార సంస్థ అప్పటికి మార్కెట్లోకి ప్రవేశించలేదు ఆగస్టు సెప్టెంబరు నెలలు ఆహార కొరత తీవ్రమవు దరించే మాసాలు. ఇప్పటికే ధాన్యం ధరలు విపరీతంగా పెరిగాయి రాబోవు రెండు మూడు నెల్లో ధరలు మరింత పెరిగే ప్రమాదం స్పష్టంగా కనిపిస్తున్నది

మొన్న వందుగ అంతా ముందుడగా ప్రభుత్వం కనీస చర్య జన ధాన్య వ్యాపార కార్పొరేషన్ స్థాపనను సైతం వాయిదా వేసిందంటే, గుత్త వ్యాపార వరాల వత్తిడికి లొంగే ఆనవరంగా చేసిందని భావించవలసి ఉంటుంది

ధాన్యవ్యాపారంలో ప్రభుత్వం ప్రవేశించటం మినహా మరోమార్గమే లేదని, కేంద్ర ఆర్థిక మంత్రి కృష్ణమాచారి శ్రీ శాస్త్రి మంత్రివర్గం పదవిలోకి ప్రవేశించిన వెంటనే ప్రకటించారు ధాన్య నేకరణకు అవసరమైన యంత్రాంగాన్ని రూపొందించుకోవటం తక్షణ చర్యఅని ప్రధాని శాస్త్రి ముఖ్యమంత్రులసమావేశాన్ని ప్రారంభిస్తూ ప్రకటించారు

కాని అట్టి తక్షణచర్యను తీసుకునే విషయంలో కేంద్రప్రభుత్వం తటపటాయిస్తున్నది నిర్ణయాన్ని ఎందుకు వాయిదావేస్తున్నదో!

ప్రభుత్వం ధాన్య వ్యాపారంలో ప్రవేశించరాదని స్వేచ్ఛా వ్యాపారాన్ని అమలుపరచాలని మితవాద వర్గాలు గట్టిగా ఒత్తిడి చేస్తున్నాయి నరోదయ నాయకుడు జయప్రకాశ్ నారాయణ్ ఈ ప్రతిపాదనను వదేవదే వ్యతిరేకిస్తున్నాడు

రాష్ట్ర ముఖ్యమంత్రులలో సైతం బీహార్ ఉత్తరప్రదేశ్‌కు చెందిన ముఖ్యమంత్రులు మరికొందరూ ప్రభుత్వమే ధాన్యవ్యాపారం చేయాలన్న ప్రతిపాదనను తీవ్రంగా వ్యతిరేకించారు గుత్త వ్యాపార వర్గాలు ఈ ప్రతిపాదనను సహజంగానే మొదటినుండీ వ్యతిరేకిస్తున్నాయి

ఈ వర్గాల వత్తిడి మూలంగా ప్రభుత్వం ధాన్యవ్యాపార సంస్థ నిర్మాణాన్ని వాయిదా వేయడం అంటే, ప్రజల కిచ్చిన వాగ్దానాలను ప్రతినిత్యమూ చేస్తున్న ప్రకటనలనూ భంగం చేయటమే తప్ప వేరుకాదు

వివిధ రాష్ట్రాలలో ఆహారసమస్య ఇప్పటికే అతి తీవ్రరూపం దరించింది.

తిండిగింజలకై లూటీలు

మధ్యప్రదేశ్ మిగులు రాష్ట్రం అయినా అక్కడ తిండిగింజల కొరత హెచ్చుగాఉంది పత్తర్‌పూర్ జిల్లాలోని బిజావర్ అనుచోట గత ఆదివారంనాడు అన్నార్తులైన ప్రజలు తిండిగింజల దుకాణాలపైనడి లూటీ చేశారు.

మహారాష్ట్ర తరుగు రాష్ట్రం. బొంబాయికి 25 మైళ్ళ దూరంలో వాషిల అనుచోట, రాత్రి చౌక డిపోకు బియ్యం వచ్చాయని తెలిసి, ప్రజలు ఒక్కుమ్మడి దుకాణాల వద్ద మూగటంతో, ఆ తొక్కిసలాటలో ఒక వ్యక్తి చనిపోయాడు. పెక్కుమందికి గాయాలు తగిలాయి

అదే ప్రాంతంలో, అన్నార్తులైన ప్రజలు, దోవదోతున్న గొర్రెల మందనిని తమ కొక గొర్రెను ఇవ్వలేదనే కోపంతో హత్యచేశారు

ఇలాంటి ఉదంతాలు అన్నీ పత్రికల్లోకి ఎక్కవు. కొన్నిమాత్రమే దాహ్యవన దానికి తెలుస్తాయి ఇలాంటి దుర్ఘటనలు ప్రతినిత్యమూ దేశంలో ఏదో ఒక మూలజరుగుతూనే ఉన్నాయనేది మాత్రం వాస్తవం

ఆహార సమస్య తీవ్రతను ప్రభుత్వం గుర్తించటానికి తోడుపడనట్లు దాలు అయినా అ గుర్తింపు ప్రభుత్వవరాలలో కలగటంలేదు

వివిధ రాష్ట్రాలలో పరిస్థితి రోజు రోజుకూ క్షీణిస్తున్నది.

బీహార్ మంత్రివరం గత వారం రాంచీలో సమావేశమై, ప్రభుత్వం ధాన్య వ్యాపారంలో ప్రవేశించరాదని తీర్మానించింది. ధరల పెరుగుదలకు సంబంధించిన ఒక నివేదిక సమర్పించబడిగా ఆ నివేదికను చదవనైనా చదవలేదని తెలుస్తున్నది.

ప్రజలకు చౌకగా తిండి గింజలు సప్లయి చేయవలసిన బాధ్యతగల మంత్రివరం ఇంత బాధ్యతారహితంగా ప్రవర్తిస్తుండగా, పాట్నా మార్కెట్‌లో బోరుధరలు విపరీతంగా పెరుగుతున్నవి.

పన్ను బియ్యం ధరలు రు 11-07 కాతం, ముతక రకం బియ్యంధరలు రు 12-08 కాతం, గోధుమ ధరలు రు 33-00 కాతం, పప్పు ధాన్యం ధరలు 35 91 కాతం పెరిగాయి నిన్నపెట్టెల వంటి కొన్ని వరుసలు మొత్తం మార్కెట్లనుండి అదృశ్యమైనాయి

రోజు గడ్డ తగులబడుతుంటే పీఠాధిపతి చక్రవర్తి ఎదేలు వాయించినట్లు, మార్కెట్లో ధర లిలా ముడిపోతుంటే బీహార్ మంత్రి వర్గం రాంచీ కొండలలో సమావేశమై ధాన్య వ్యాపారంలో ప్రభుత్వం ప్రవేశించవలసిన అవసరమే లేదంటూ తీర్మానించింది

ఉత్తర ప్రదేశ్‌కు చెందిన కాన్పూర్ ఆగ్రా, కాశీ లక్నో, అలహాబాద్ వంటి నగరాలలో గోధుమ కొరత తీవ్రంగా ఉంది

ఉత్తరప్రదేశ్‌లోనిగోధుమ ఖండసారి వర్తకులు ప్రభుత్వంపై వత్తిడితెచ్చేందుకు లోగడ మూడు రోజులపాటు సమ్మె చేశారు వీరి వత్తిడికి లొంగి, ప్రభుత్వం ధాన్యవ్యాపారం చేయనక్కరలేదని ప్రదేశ్ మంత్రివర్గం తీర్మానించింది

ప. బెంగాల్ పరిస్థితి

పశ్చిమబెంగాల్‌పరిస్థితి మరీదారుణంగాఉంది

కలకత్తాలోని 60 లక్షల మంది ప్రజలకు రేషన్ దుకాణాలద్వారా బియ్యం సప్లయిచేయాలని పశ్చిమబెంగాల్ ప్రభుత్వం నిర్ణయించింది ఇందుకుగాను నెలకు 30 వేల టన్నుల బియ్యం అవసరం కాని అందు కవసరమైన సరుకు ప్రభుత్వం వద్ద లేదు

కలకత్తాలో బోరు వ్యాపారస్తులవద్ద ధాన్యం నిల్వలున్నాయి కానివాటిని స్వాధీనం చేసుకోటానికి ప్రభుత్వం పూనుకోవటం లేదు ప్రభుత్వం పాక్షికరేషనింగ్ అమలు జరపటం ద్వారా బోరు వ్యాపారస్తులు తమ తమ దాన్యాన్ని విడుదల చేయక తప్పదని ప్రభుత్వ భ్రమ. కాని అలా జరగడం లేదు

బోరు వ్యాపారస్తులు చిల్లర దుకాణాలకు ధాన్యం సప్లయిచేయటంలేదు అలా చేయించవలసిందిగా చిల్లరదుకాణాదార్లు ప్రభుత్వాన్ని అభ్యర్థించగా ప్రభుత్వం అశక్తతప్రకటించింది

ఇందుకు నిరసనగా కలకత్తాలోని 10 వేల చిల్లర దుకాణాలలో సుమారు 30 వేల దుకాణాదారులు ఈ మే 18 వ తేదీన ఒకరోజు సమ్మె చేశారు. ప్రభుత్వం తోక్యం కలిగించుకొని బోరు వర్తకులు ధాన్యం సప్లయి చేసేటట్లు చూస్తామని మాట ఇవ్వటంతో సమ్మెను విరమించారు

ఈలోగా కలకత్తాలోనూ, పశ్చిమబెంగాల్‌లోనూ ధరలు విపరీతంగా పెరుగుతున్నాయి

కంట్రోలురేటుకు బియ్యం ఎక్కడా దొరకడంలేదు సన్నరకం బియ్యం తిరోగ్రాంకెండు రూపాయలకు దొంగమార్కెట్‌లో లభిస్తున్నది బెంగాలీలకు అవసరమైన అవసూనె కిలోగ్రాం ఖరీదు 3 రూ॥ లైంది ముఖ్య ఆహారమైన చేపలు మార్కెట్లో లభించటలేదు

పంట కొరతవల్ల ధాన్యం కొరత ఏర్పడ్డదనేవాదన కుట్రఅబద్ధం బెంగాల్‌లో ఈ ఏడు ధాన్యంపంట 5247 మిలియన్ టన్నులు గత సంవత్సరంకంటే ఇది 9లక్షల టన్నులు హెచ్చు

1964 మే 14 న చేపల నిల్వలు, 433 కి గ్రాములు మే 30 కి 4236 కి గ్రాములకు జూన్ 8 కు 6075 కి గ్రాములకు తూనిల్వలు పెరిగాయి

బియ్యం, చేపలు నిల్వఉండి కూడా మార్కెట్లో సరుకు లభించటం లేదంటే గుత్త వ్యాపారస్తుల గుప్పెట్లోకి సరుకంతా పోవటమే అందుకు ముఖ్యకారణం! ఇంకా ధరలు పెరుగుతాయనే ఆశతో వారు సరుకును నిల్వచేస్తున్నారు.

అస్సాంలో

అస్సాంలో ధాన్య నేకరణకు తోడుగా ప్రభుత్వం నిర్ణయించింది రాష్ట్రసహకారసంఘానికి ఆ బాధ్యత నిచ్చింది కాని ఆ బాధ్యతను సహకారసంఘాలు నిర్వహించ లేకపోయాయి దీంతో ప్రభుత్వం ఆంక్షలను రద్దు చేసి పైపేటు మిల్లర్లు కూడా ధాన్య నేకరణకు పూనుకోవచ్చునని తెలియ జేసింది.

ఈ గందర గోళం పరితంగా ప్రభుత్వ ప్రయివేటు రంగాలూ రెండూ సక్రమంగా నేకరణ చేయలేదు

మణుగు బియ్యం 28 రూ 70 పైలకు అమ్మాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. కాని మార్కెట్లో సరుకు మణుగు 33 రూలకు మాత్రమేదొరుకుతున్నది అడుగడుగునా ప్రభుత్వ అసమర్థత ఈ విధంగా వ్యక్తమౌతున్నది కనుకనే ధాన్య వ్యాపార సంస్థ ద్వారా ధాన్య నేకరణకు ప్రభుత్వం పూనుకుంటుందనే వార్త వెలువడగానే మద్రాసుకు చెందిన కొందరు వర్తకులు ధాన్యం కొనుగోలుకు అస్సాం వెళ్ళారు

ఇదంతా దొంగమార్కెట్లో విడుదల అవుతున్నది.

తంజావూరులో బియ్యంధర తగ్గుదల

తంజావూరు, జూన్ 26

తంజావూరులోని ఆహారధాన్యాల దొంగ వ్యాపారంలో 75 కిలోలుగల బియ్యం బస్తా ధరలో ఎనిమిది రూపాయలు తగ్గిపోయింది.

ఆంధ్రప్రదేశ్, మద్రాసు రాష్ట్రాలలో ధాన్యనేకరణ లెవీలను రద్దుచేస్తామని దక్షిణమండలంలో బియ్యం రవాణాపై ఉన్న నిర్బంధాలను తొలగిస్తామని ప్రకటన రావటంతోనే ఈ ధరలు తగ్గిపోయాయి ఈ ప్రకటన రాకపూర్వం 75 కిలోల బస్తాబియ్యం మార్కెట్టులో యాభై ఎనిమిది రూపాయలు అమ్ముతోంది.

57 కిలోల బస్తా ధాన్యం నేడు మార్కెట్టులో 28-50 రూపాయలకు అమ్ముతోంది. అయితే వ్యాపారస్తులు తమ సరుకును విడుదల చేయటానికి ఆసక్తి చూపడంలేదు మార్కెట్టుకు పెద్దగా సరుకురాలేదు.

లెవీసరకంక్రింద జిల్లాలో నేకరిందవలసిన ముప్పైవేల టన్నులలోనూ ఇరవై వాలుగు వేల మూడువందల టన్నులు నేకరించినట్లు జిల్లాఅధికారులద్వారా తెలుస్తోంది

కడగానే మద్రాసుకు చెందిన కొందరు దొంగ వర్తకులు ఎంతో నిర్లక్ష్యభావంతో 'ప్రభుత్వాన్ని ప్రయోగాలు చేయనివ్వండి పరిణాలు చూద్దాం అని వ్యాఖ్యానించినట్లు తెలుస్తున్నది

మహారాష్ట్రంలో పెత్కుబోట్ల కరువు పరిస్థితి చేర్పడ్డాయి ముఖ్యమంత్రి వసంతదాదా పాటిల్ ఆయిన యోట్మాల్‌లో పరిస్థితి తీవ్రంగాఉంది

మూతకబియ్యం కంట్రోలుధర క్వింటాలు 50 రూలు కాని బజారులో అదే పరుకు 76-78 రూలకుగాని లభ్యం కావటంలేదు 65-72 రూలకు అమ్మవలసిన మధ్యరకం బియ్యం 110 నుంచి 118 రూల వరకుఅమ్ముతున్నది. చౌక డిపోలో సరుకులేదు

మధ్యప్రదేశ్‌నుండి కరణాపై నిషేధం తొలగిస్తే ధరలు తగ్గుతాయని. తనుక నిషేధాలు తొలగించాలని మహారాష్ట్ర ప్రభుత్వవాదన కాని నిజం అదికాదు. మధ్యప్రదేశ్‌నుండి దొంగతనంగా సరుకురవాణా అవుతున్నది ఇదంతా దొంగమార్కెట్లో విడుదల అవుతున్నది.

దొంగరవాణా నిషేధంబదులు మిగులుతగులురాష్ట్రాలవివాదం

ధాన్యం దొంగ రవాణాను ప్రదేశ్ ప్రభుత్వం ఏలాగూ అనలేకపోతున్నది కాబట్టి మొత్తం ఆంక్షలను రద్దుచేస్తే వ్యాపారస్తులు దొంగతనంగాకాక, మామూలుగానే ధాన్యం రవాణా చేస్తారని మహారాష్ట్ర వాదన

కాని అలాచేస్తే మిగులు రాష్ట్రమైన మధ్యప్రదేశ్‌కూ ప్రస్తుత ప్రభుత్వ వ్యాపారం ద్వారా వస్తున్న కొద్దిపాటి ఆదాయం పోతుంది. మధ్యప్రదేశ్‌లో ఇప్పటికే తీవ్రరూపంలో ఉన్న ఆహార సంక్షోభం మరింతతీవ్రమౌతుంది

మధ్యప్రదేశ్ మామూలుగా మిగులు రాష్ట్రమైనా ఈ ఏడు వర్షాభావం వలన గోధుమ పంట తగ్గింది.

1961-62 లో గోధుమ పంట ఉత్పత్తి 21 లక్షల 40 వేల టన్నులు 1962-63 లో ఈ మొత్తంలో 20 వేల టన్నులు తగ్గింది 1963-64 లో 18 లక్షల టన్నులు మాత్రమే ఉత్పత్తి అయింది.

ఈ కొరత వలన గోధుమ ధరలు క్వింటాలుకు 12 రూపాయలు పెరిగాయి అక్కడనుండి మహారాష్ట్రకుగుజరాత్‌కుఅవిచ్ఛిన్నంగా ధాన్యం దొంగతనంగా రవాణా అవుతున్నది.

మధ్యప్రదేశ్ మహారాష్ట్రాలమధ్య జరిగే వ్యాపారం ఇంతవరకూ ప్రభుత్వ స్థాయిలో జరుగుతున్నది. దీనిని రద్దుచేసి ప్రయివేటు వ్యాపారస్తులకు పూర్తిస్వేచ్ఛ ఇవ్వాలని ముఖ్యమంత్రులు మొదటిరోజు సమావేశంలో అభిప్రాయపడ్డారు కాని మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి డి. పి మిశ్రా తీవ్రంగా అభ్యంతరం పెటినముదట ఈ ప్రతిపాదనను విరమించుకున్నారు.

రవాణాపై ఆంక్షలు తొలగిందదమా ఉండటమా అనే విషయాన్నితప్ప గుత్త వ్యాపారవర్గాలపై అదుపు విధించాలనే అంశాన్ని కాంగ్రెసు మంత్రులు ఆలోచించటమే లేదు

ప్రభుత్వమే బియ్యం మిల్లులన్నిటినీ స్వాధీనం చేసుకోవాలని అనునెల క్రితం కుదువేశ్వర్ కాంగ్రెసు మహాసభ తీర్మానించింది.

ఆ నిర్ణయాన్ని అమలు జరపటం కంటే కొత్త బియ్యం మిల్లులను స్థాపించటం మంచిదని ఆ విషయమై ప్రభుత్వం నిర్ణయం చేసిందని ఆహార మంత్రి సుబ్రహ్మణ్యం ప్రకటించాడు

ఈ నిర్ణయం సైతం ఎప్పటికి అమలు జరుగుతుందో తెలియదు

తీర్మానాలు సూచనలు: ప్రతిపాదనలతో నెలల తరబడి కాలక్షేపం చేయటం, తీరా నిర్ణయం చేయవలసి వచ్చేసరికి సమగ్ర పరిశీలన పేరుతో నిర్ణయాన్నివాయిదావేయడం చేసిన నిర్ణయాలను సైతం అమలు జరపక పోవడం ఇవి ప్రభుత్వ విధానంగా ఉంది

వంట తయారులో ధరలు పాటుతప్పి తగ్గుతాయనే ధీమాతో ఉపేక్ష చేయటం కొరత మాసాలలో చేపడితేలేకదిగుమతితో ఎదుచూడటం ఏండ్లతరబడిగా ఆహారరంగంలో ప్రభుత్వం అనుసరిస్తున్న విధానం ఇప్పటికీ అదే విధానాన్ని అనుసరించాలని ప్రభుత్వం అనుకున్నట్లయితే త్వరలోనే దేశమంతటా తీవ్రమైన కరువు పరిస్థితి లేర్పడడం ఖాయం.

సింహళ ప్రభుత్వ ఆదర్శం

గుత్త వ్యాపారులకు వ్యతిరేకంగా కనీస చర్యలు తీసుకునేందుకు సైతం భారత ప్రభుత్వం ఇలా తటపటాయిస్తుండగా, మన పొరుగు దేశమైన సింహళం, గుత్త వ్యాపార వర్గాలకు వ్యతిరేకంగా గమనీయమైన ఎన్నో చర్యలను తీసుకుంటున్నది. విదేశీ నూనెకంపెనీలను ఇదివరకే జాతీయంచేసింది

కాని ఆలాచేస్తే మిగులు రాష్ట్రమైన మధ్యప్రదేశ్‌కూ ప్రస్తుత ప్రభుత్వ వ్యాపారం ద్వారా వస్తున్న కొద్దిపాటి ఆదాయం పోతుంది. మధ్యప్రదేశ్‌లో ఇప్పటికే తీవ్రరూపంలో ఉన్న ఆహార సంక్షోభం మరింతతీవ్రమౌతుంది

మధ్యప్రదేశ్ మామూలుగా మిగులు రాష్ట్రమైనా ఈ ఏడు వర్షాభావం వలన గోధుమ పంట తగ్గింది.

1961-62 లో గోధుమ పంట ఉత్పత్తి 21 లక్షల 40 వేల టన్నులు 1962-63 లో ఈ మొత్తంలో 20 వేల టన్నులు తగ్గింది 1963-64 లో 18 లక్షల టన్నులు మాత్రమే ఉత్పత్తి అయింది.

ఈ కొరత వలన గోధుమ ధరలు క్వింటాలుకు 12 రూపాయలు పెరిగాయి అక్కడనుండి మహారాష్ట్రకుగుజరాత్‌కుఅవిచ్ఛిన్నంగా ధాన్యం దొంగతనంగా రవాణా అవుతున్నది.

మధ్యప్రదేశ్ మహారాష్ట్రాలమధ్య జరిగే వ్యాపారం ఇంతవరకూ ప్రభుత్వ స్థాయిలో జరుగుతున్నది. దీనిని రద్దుచేసి ప్రయివేటు వ్యాపారస్తులకు పూర్తిస్వేచ్ఛ ఇవ్వాలని ముఖ్యమంత్రులు మొదటిరోజు సమావేశంలో అభిప్రాయపడ్డారు కాని మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి డి. పి మిశ్రా తీవ్రంగా అభ్యంతరం పెటినముదట ఈ ప్రతిపాదనను విరమించుకున్నారు.

రవాణాపై ఆంక్షలు తొలగిందదమా ఉండటమా అనే విషయాన్నితప్ప గుత్త వ్యాపారవర్గాలపై అదుపు విధించాలనే అంశాన్ని కాంగ్రెసు మంత్రులు ఆలోచించటమే లేదు

ప్రభుత్వమే బియ్యం మిల్లులన్నిటినీ స్వాధీనం చేసుకోవాలని అనునెల క్రితం కుదువేశ్వర్ కాంగ్రెసు మహాసభ తీర్మానించింది.

ఆ నిర్ణయాన్ని అమలు జరపటం కంటే కొత్త బియ్యం మిల్లులను స్థాపించటం మంచిదని ఆ విషయమై ప్రభుత్వం నిర్ణయం చేసిందని ఆహార మంత్రి సుబ్రహ్మణ్యం ప్రకటించాడు

ఈ నిర్ణయం సైతం ఎప్పటికి అమలు అవుతుందో తెలియదు

తీర్మానాలు సూచనలు: ప్రతిపాదనలతో నెలల తరబడి కాలక్షేపం చేయటం, తీరా నిర్ణయం చేయవలసి వచ్చేసరికి సమగ్ర పరిశీలన పేరుతో నిర్ణయాన్నివాయిదావేయడం చేసిన నిర్ణయాలను సైతం అమలు జరపక పోవడం ఇవి ప్రభుత

జనతంత్రప్రజాస్వామ్యమూ, జాతీయప్రజాస్వామ్యమూ

ప్రశ్న : జనతంత్ర ప్రజాస్వామ్యం, జాతీయ ప్రజాస్వామ్యం అంటే స్పష్టంగా ఏమిటి ? (వి. వి. తుల్కర్ది బొంబాయి)

జవాబు : ద్వితీయ ప్రపంచ యుద్ధానంతరం ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమం జన ప్రజాతంత్ర వాదం అనే నూతన భావాన్ని ప్రతిపాదించింది. ద్వితీయ ప్రపంచ యుద్ధానంతరం వచ్చిన మార్పులను తెలియచేయడానికీ, విముక్తి చెందిన మధ్య తూర్పు యూరప్‌ల చైనా, వియట్‌నామ్, కొరియాలలోని ప్రజల కార్యకలాపం ముందున్న తక్షణ వ్యత్యాసాన్ని తెలియచేయడానికి ఈ గాహనను ప్రతిపాదించింది

ఈ దేశాలన్నింటిలోనూ సర్వసాధారణమైన అంశం ఏమంటే, ఆ దేశాలప్రజలు విదేశీ పరిపాలన నుండి ఎలా విముక్తి చెందాలా అనే సమస్యను ఎదుర్కొంటున్నాయి తూర్పు యూరప్‌పై జర్మనునాజీలు తమ ఉక్కిడాడును బిగించి ప్రత్యక్ష పాలన సాగిస్తున్నారు ద్వితీయ ప్రపంచ యుద్ధానంతరం చైనాలో అమెరికా సామ్రాజ్యవాదులు పూర్తి పెత్తందార్లయ్యారు అయితే వారి పాలన ప్రత్యక్షంగా లేదు కొరియాలో జపాను సామ్రాజ్యవాదం, వియట్‌నాంలో ఫ్రెంచి సామ్రాజ్యవాదమూ పాలిస్తూవున్నాయి

మరొక సర్వసాధారణ అంశం ఏమంటే పెద్ద పెద్ద పెట్టుబడిదారులూ భూస్వాములూ ఈ దేశాల్లో విశేష పాలకులతో కలిసిపోయి, వారికి ఉపగ్రహాలుగా, ఏజెంట్లుగా పని చేయసాగారు ఎడేశ పాలకులు (సామ్రాజ్యవాదులు)పాసిస్టులు భూస్వాములు,పెద్దపెట్టుబడిదారులు (వీరు అనేకరకాలవారు విదేశకాల పరిశ్రమలకు చెందినవారు) కలిసి అభివృద్ధి నిరోధక కూటమిని ఏర్పరచారు ఇందులో విదేశపాలకులది పైచేయిగా ఉండేది.

మరొక సర్వ సాధారణాంశం ఏమంటే విదేశీ పాలకులకు అమ్ముడుపోని కొంతమంది పెట్టుబడిదారులు, లేక విదేశ పాలకులతో అంత సమిహితమైన, విదేశీయురాని సంబంధాలు లేనివారు, అర్థికంగాను రాజకీయంగాను బలహీనంగావున్నారు ఇంతేగాక, వారి వర్గ స్వభావం దేశ శత్రువులతో సామరస్యం రాజీపడేటం ఒకవైపక్క అదే సమయంలో వారికి వ్యతిరేకత మరొకవైపక్క వారి వర్గస్వభావ వారి ఆత్యంత బలహీనమైనస్థితి జాతీయ విమోచన పోరాటానికి నాయకులు గాకుండా అడ్డుపెట్టాయి జాతీయ విమోచన సంఘటనలో ఈగిసలాడే మిత్రునిగానూ భాగస్వామిగానూ ఉండే హోదాకు వారిని తగ్గి చేసాయి

కార్మికవర్గ నాయకత్వం

ఈ పరిస్థితిలో కార్మిక కర్షక మైత్రి ప్రాతిపదికగా గల జాతీయ విమోచన సంఘటనను కార్మికవర్గ మొక్కటే నడిపగలదు ఈ సంఘటనలో పట్టణ మధ్యతరగతి దేశభక్తి కలిగిన పెట్టుబడిదారులు కూడ వుంటారు

తూర్పు మధ్యయూరప్‌లోను కొరియాలో పాసిస్టు ఆక్రమణ హతమార్చుట, పురోగమించుతున్న సమయంలో, పాసిస్టు బలాలను రాజ్యాధికారాన్ని నాశనం చేయడంలో సోవియట్ సాయుధ దళాలు నిర్ణయాత్మక పాత్ర వహించాయి ప్రపంచ అభివృద్ధినిరోధక శక్తులకు నాయకత్వం వహించిన పాసిజాన్ని ప్రధానంగా సోవియట్ యూనియన్ నాశనం చేయడంతో, చైనాలోను వియట్‌నాంలోను జాతీయ విమోచనశక్తులు విజయవంతంగా పురోగమించడానికి అది ఎక్కువగా సహాయపడింది.

ఇంకొక సర్వసాధారణాంశం ఏమంటే ఈ దేశాలలో దేనిలోకూడా ప్రజాతంత్రం అనేది, పౌరసత్వ హక్కుల చిహ్నాలూ లేనే లేవు ఈ దేశాలలో ఉండినది బూర్జువా ప్రజాతంత్రం కాదు పూర్తి పాసిజం దీనికి వ్యతిరేకంగా ఏదోఒకరూపంలో సాయుధపోరాటం తీసుకోవలసి వచ్చింది

కార్మికవర్గ నాయకత్వాన జాతీయ విమోచన సంఘటనకు స్పష్టమైన లక్ష్యమూ కార్యక్రమమూ ఉన్నాయి ఇది జన ప్రజాతంత్ర కార్యక్రమం ఇందులో కార్మిక-కర్షక మైత్రిపై ఆధారపడి కార్మికవర్గ నాయకత్వాన సామ్రాజ్యవాద వ్యతిరేక లేక (పాసిస్టువ్యతిరేక) వర్గాలు నాలు (కార్మిక వర్గం, రైతాంగం, మధ్యతరగతి, దేశభక్తి కల్గిన పెట్టుబడిదారులు) రాజ్యాధికారాన్ని నిర్వహించుతాయి.

భూస్వాముల ఆస్తులను స్వాధీనపర్చుకొని భూమిలేని వారికి భూమిపై జీవించే హక్కు ప్రజలకూ భూమిని పంచిపెట్టే తీవ్రమైన వ్యవసాయ సంస్కరణల కార్యక్రమాన్ని కనకర్తవ్యంగా పైన చెప్పిన రాజ్యాధికారం నిర్వహించుకొంది, ఆది పరిశ్రమలను, బ్యాంకులను కన్నింటినీ, శత్రువులతో సహకరించే పెట్టుబడిదారుల ఇతర ఆస్తులనూ జాతీయం జేసింది. ప్రధానమైన కీలకమైన పరిశ్రమలన్నిటినీ ప్రభుత్వరంగం క్రిందకు తెచ్చింది. కానీ అన్ని సందర్భాలలోను విదేశ శక్తకంటై ప్రభుత్వ గుత్తాధిపత్యం నెలకొల్పబడింది. ప్రభుత్వం స్వదేశంలోని వర్తక రంగంలో కూడ ప్రవేశించింది. ప్రభుత్వ - ప్రజాయేతర సంయుక్త పరిశ్రమల నేకం ప్రభుత్వ పెట్టుబడిదారీ విధానపు రూపాంతరాలు నెలకొల్పబడ్డాయి.

ఆర్థిక కంట్రోలు

విదేశశక్తి కలిగిన పెట్టుబడిదారులు తమ పెత్తనం ఉండటానికి అనుమతించి, కొన్ని పద్ధతులపైన కొంత మేరకు అభివృద్ధి కోసం వారికి సౌకర్యాలు కల్గించబడ్డాయి దీనితోపాటే పెట్టుబడిదారీ విధాన అభివృద్ధిని పరిమితంచేస్తూ, అర్థికవిధానంపై దాని పెత్తనంగాని, దానిలో ఏ భాగం పెత్తనంగాని ఏ విధంగానూ లేకుండా నిరోధించే పద్ధతి అవలంబించబడింది

జన ప్రజాతంత్ర ప్రభుత్వాలు ప్రారంభం నుండి లేక అవి ఏర్పడిన కొద్దికాల నుండి సోవియట్ యూనియన్ కేంద్రంగా కలిగిన రాజ్యవిధానంలో ఒక భాగమయాయి అదే త్వరలో ప్రపంచ సోషలిస్టు విధానంగా రూపొందింది. జన ప్రజాతంత్ర ప్రభుత్వాలు మొదటినుండీ లేక అవి ఏర్పడిన కొద్ది కాలంనుండి సోవియటుయూనియన్‌తో మైత్రి పరస్పర ఐక్యత అనే విదేశాంగ విధానాన్ని అవలంబించాయి. ఇంతేగాక విభిన్న సామాజిక విధానాలుగల రాజ్యాలతో శాంతియుత సహజీవనం అనే విదేశాంగవిధానం కూడా అవలంబించాయి

మూడు సంవత్సరాలు మొదలుకొని ఐదు సంవత్సరాల లోపల జన ప్రజాతంత్ర ప్రభుత్వాలు సోషలిజానికి పరివర్తనను అంతో ఇంతో విభేదంతో త్వరితగతిని పూర్తి చేశాయి సోషలిస్టు నిర్మాణ కర్తవ్యాన్ని చేపట్టాయి కార్మికవర్గ నాయకత్వాన ఉన్న నాల్గు వర్గాల రాజ్యాధికారం అనేక రకాలైన వరపోరాట క్రమంలో గ్రామిక వర్గ నియంతృత్వంలోకి పరివర్తనం చెందింది అనేకవిధాల విభిన్నదశలలో పెట్టుబడిదారులు, ధనికరైతులు ఒక వర్గంగా (వ్యక్తులుగాగాదు) నిర్మాణం అయ్యారు జన ప్రజాతంత్రాలు గ్రామిక వర్గ నియంతృత్వ రూపాలుగా మారాయి.

జన ప్రజాతంత్రం యొక్క గుణాత్మకమైన ఈ రెండవ విభిన్నదశను గురించి ప్రస్తుతం ఇక్కడ చర్చించడం లేదు, కార్మికవర్గ నాయకత్వాన జాతీయ ప్రజాతంత్ర విప్లవం యొక్క నూతన రూపాన్ని జనప్రజాతంత్రం ప్రతిబింబించిన మొదటి దశనుగురించే నొక్కివెప్పవలసి వుంది.

జాతీయ ప్రజాతంత్ర పరిస్థితి ఏమిటి ? యుద్ధానంతర ప్రపంచంలో మరింతగా వచ్చిన మార్పుల ఫలితంగా వచ్చిన నూతన భావం ఇది. రెండవ ప్రపంచ యుద్ధం ముగిసిన తర్వాత దాదాపు రెండు దశాబ్దాలలో ఆసియా ఆఫ్రికా ఖండాలలో వలస విధానం చిరకాలం నుండి ఏర్పడికి పైగా నూతన రాజ్యాలు తల ఎత్తాయి

ఆయాదాలతోను, ఆయాదాలు లేకుండాను విభిన్న ప్రజాపోరాట పద్ధతులద్వారా ఈ రాజ్యాల ప్రజలు సామ్రాజ్యవాదులను తరిమి తమ స్వాతంత్ర్యాన్ని సంపాదించుకున్నారు. ఉత్తర వియట్‌నామ్, చైనాలు మినహా ఈ విజయవంతమైన జాతీయ విమోచనోద్యమాల నాయకత్వం కార్మికవర్గానిది కాదు జాతీయ బూర్జువావర్గం, లేక అతివాద మధ్యతరగతి మేధావులు లేక దేశభక్తికలిగిన భూస్వామ్య వ్యక్తులు పైరం ఈ ఉద్యమాలలో పెక్కింటికి నాయకత్వం వహించి సామ్రాజ్యవాదం తిరోగమించిన పరితంగా అధికారానికి వచ్చారు.

ఇది పూర్తిగా నూతన పరిస్థితి, ఈ నూతన పరిస్థితిని అర్థంచేసుకోడానికి నూతనంగా విముక్తి చెందిన రాజ్యాలు గల ఈవిశాలప్రాంతపుభవిష్యత్‌గురించిన సమస్యలను అర్థం చేసుకోడానికీ, సంవత్సరాల తరబడి అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమం సమష్టిగా చర్చించింది

కొంతమంది ఈ స్వాతంత్ర్యం నిజమైన స్వాతంత్ర్యంకాదని భావించారు తన పరిపాలన పీఠ (సైన్‌బోర్డు) మాత్రం మార్చడానికి సామ్రాజ్యవాదం పన్నిన జియుక్తి మాత్రమే నని భావించారు ఈ నూతన రాజ్యాలు తీవ్ర పరివర్తనాన్వేషణం కల్గియున్నాయనీ, అతిత్వరలోనే ఇవి కార్మికవర్గ నాయకత్వానికో ఏదోరకపు జనప్రజాతంత్ర రూపానికో వెళ్ళిపోతాయనీ లేదా నయా వలసపాలన రూపానికి వెళ్ళిపోతాయనీ మరికొందరు భావించారు.

ఈ అవగాహనను వాస్తవికత అపహాస్యం చేసింది, కొద్దిపాటి రాజ్యాలను మినహాయించి. నూతనంగా స్వాతంత్ర్యం పొందిన ఈ రాజ్యాలు కార్మికవర్గ నాయకత్వాన్ని అంగీకరించేదశకు పోనూలేదు, నయావలసవిధానానికి తిరోగమించనూలేదు పాకిస్తాన్ థాయ్‌లాండ్, ఫిలిప్పైన్స్ ఫ్రెంచి ఆఫ్రికా సమాజ్యలాంటి నయావలస ఉదాహరణలున్నాయి. సోషలిజానికి త్వరితంగా అభివృద్ధి చెందిన క్యూబా ఉదాహరణ వుంది. కాని ఇవి కొద్ది సమూనాగా తీసుకోదగినవికావు.

జాతీయ ప్రజాతంత్ర విప్లవాన్ని పూర్తి చేయడం, జాతీయ పునరుజ్జీవనానికి సంబంధించిన ఆత్యవసర సమస్యలను పరిష్కరించడం, నెట్టుకొన్న స్వాతంత్ర్యానికి గట్టి ఆర్థిక పునాది ఏర్పరచడం, కీలక కర్తవ్యంగా ఉండిపోయింది.

నూతనంగా స్వాతంత్ర్యం పొందిన ఆత్యధిక సంఖ్యాక రాజ్యాలకు, నూతనస్వాతంత్ర్యం పొందిన ఈ కొన్ని దేశాలలో పెట్టుబడిదారీ ఉత్పత్తి సంబంధాలు దాదాపు లేదనవచ్చు. అందుచేత జాతీయ బూర్జువాగాని, కార్మికవర్గంగాని లేవు. తక్కిన దేశాలలో పెట్టుబడిదారీ ఉత్పత్తి సంబంధాలు స్వాతంత్ర్యానికిపూర్వమే తగినంతగా అభివృద్ధి చెందాయి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత వీటికి పెద్ద ప్రోత్సాహం లభించింది నూతనంగా స్వాతంత్ర్యం సంపాదించిన దేశాలలో పెట్టుబడిదారీ విధానం అభివృద్ధిచెందిన దేశాలలో భారతదేశం ఇదివరలోను, ఇపుడూ కూడ ముందున్నది

పెట్టుబడిదారీ అభివృద్ధిని యెక్కువగా సాధించినదేశాలలో కమ్యూనిస్టు ఉద్యమం యెదుర్కొన్న సమస్య ఏమంటే జాతీయ ప్రజాతంత్ర విప్లవాన్ని పూర్తిచేసే క్రమంలో పాలక వర్గమైన జాతీయ బూర్జువా పట్ల కమ్యూనిస్టు ఉద్యమం ఎలాంటి వైఖరిని అవలంబించాలనేది

జాతీయ ప్రజాతంత్ర సంఘటనలో కార్మికవర్గం, రైతాంగం, పట్టణ మధ్య తరగతి ప్రజలు భాగంగా ఉంటారనేది సుస్పష్టం. కార్మిక కర్షక మైత్రి ఈ జాతీయ ప్రజాతంత్ర సంఘటనకు ప్రాతిపదిక

సామాజిక వైరుధ్యాలు పెరిగిన కొద్దీ, స్వదేశంలోని అభివృద్ధి నిరోధకులతోను సామ్రాజ్యవాదంతోను జాతీయ బూర్జువా రాజీపడటానికి మొగ్గుచూపుతుంది కాని అది తప్పనిసరిగా సామ్రాజ్యవాదానికి లొంగిపోవడమూ జాతీయ ప్రజాతంత్రవిప్లవానికి శత్రువులయిన వారి కూటమి వైపు వెళ్ళిపోవడమూ తప్పనిసరికాదు

సామ్రాజ్యవాద వ్యతిరేక, భూస్వామ్య వ్యతిరేక విప్లవాన్ని పూర్తిచేయడంలో జాతీయ బూర్జువా సహజంగానే అస్థిరత కల్గియుండి కొద్దిమంది గుత్తవ్యాపారులు, - ఏ దేశాలలో వారు ప్రత్యేక వర్గంగా మెసాయిదుతారో అక్కడ - సామ్రాజ్యవాదంతోను, స్వదేశంలోని అభివృద్ధి నిరోధకులతోను సహకరించటానికిమరీమరీనుముఖత చూపుతారు యావత్తు జాతీయ పెట్టుబడిదారీ వరం పైన తన నాయకత్వాన్ని ఏర్పర్చుకోడానికి రాజ్యాంగయంత్రం పైన అధికారం వశపరచుకోడానికి ఈ గుత్త వ్యాపారవరం ప్రయత్నించుతుంది.

ఘర్షణలు, వైరుధ్యాలు

ప్రజలకూ సామ్రాజ్యవాదానికి మధ్య ప్రజలకూ భూస్వామ్యవర్గానికి మధ్య మాత్రమే నేగాక, జాతీయ బూర్జువావర్గంలోనే ఘర్షణలు వైరుధ్యాలు ఉన్నాయి.

ఈ వైరుధ్యాలను సరిగా పరిష్కరించడానికీ, జాతీయ ప్రజాతంత్ర విప్లవాన్ని పూర్తి చేయడానికై ముందుకు పోడానికీ కార్మికవర్గమూ దాని రాజకీయపార్టీ జాతీయ ప్రజాతంత్ర కార్యక్రమాన్ని ఒక దానిని ప్రతిపాదించుతుంది అనేక దేశాలలో స్వతంత్ర జాతీయ ప్రజాతంత్ర ప్రభుత్వాన్ని నెలకొల్పవలసిందని పిలుపు ఇస్తుంది

ఈ కార్యక్రమాన్ని పూర్తిచేయడానికి గుత్త వ్యాపారులుకాని దేశభక్తి కల్గిన జాతీయ బూర్జువాతో కార్మికవర్గం కలవాలని కోరడమే గాక, దానితో కలిసి అధికారాన్ని నాయకత్వాన్ని రూపొందించడానికి ఇష్టపడుతుంది.

స్వాతంత్ర్య పోరాటానికి తన నాయకత్వం ఉండటంవల్లా స్వాతంత్ర్యం అనంతరం అది అభివృద్ధిచెంది నిర్వహించిన పాత్ర వల్లా ఈ దేశాల జాతీయ బూర్జువా వర్గం తూర్పు యూరప్ చైనాలలోని బూర్జువావర్గాల కన్నా ఆర్థికంగా చాలా శక్తివంతమయినదే గాక ఎక్కువ రాజకీయ పటుకుబడినీ, విస్తృతంగా ప్రజల్లో పలుకుబడినీ కలిపుంది అధికారంలోను నాయకత్వంలోనుభాగం ఇవ్వాలనే అవగాహన లేకుండా దానిని జాతీయ ప్రజాతంత్ర సంఘటనలోనికి తీసుకురాగలమని ఊహించడం అవాస్తవకం అలాగే జాతీయ బూర్జువాకే ప్రత్యేకంగా నాయకత్వమూ రాజకీయ గుత్తఅధికారమూ ఉంటే, జాతీయ ప్రజాతంత్రం సాధించబడజాలదు.

అందుచేత జాతీయబూర్జువావర్గ ఐక్యత

(మిగతా 6 వ పేజీలో)

జగతి పులకించింది !

—'సత్యం'

పాగింది పొలములో
గ్రామికుని జయ రథము
ఎదురు లేదిక అతనిదే
దిగ్విజయ పథము !

అతనికై తన ఎదద
నర్పించినది వసుధ
ఆకాశమున నుండి
వాకలై కురిసె సుధ !

అతని చేరగబోరు
అతులతమ్మగు భాగ్య
లక్ష్మి మొలకగ మారి
భువి తొంగిచూచినది !

అది చూచి కర్షకుని
హృదయ ముప్పొంగినది
అతని హృదయము వేయి
రేకలుగ విరిసినది .
రేక రేకున ఆశ
జ్యోతియై వెలిగినది
ఆ దివ్య జ్యోతిలో
జగతి పులకించింది

ఫాసిజానికీ యుద్ధానికీ వ్యతిరేకంగా పోరాడిన కార్మిక నాయకుడు డిమిట్రాఫ్

బల్గేరియా విప్లవవీరుడూ అంతర్జాతీయ కమ్యూనిస్టు నాయకుడయిన జార్జి డిమిట్రాఫ్‌కు, ఆయన 82 వ జన్మదినోత్సవమైన జూన్ 18 న ప్రపంచ కార్మికవర్గం జోహార్లర్పించింది.

రీచ్‌స్టాగ్ దహనకాండ కేసు కాలంలో అంతర్జాతీయ కార్మికవర్గ ఉద్యమంలో శక్తివంతమయిన మూర్తిగా జార్జి డిమిట్రాఫ్ పైకి వచ్చారు నాజీ కోర్టులో బోను నుండి ఆయన పాసిజంపై తీర్పు ఇచ్చారు. ప్రపంచ చరిత్రయే చిరకాల నిర్ధారణంగా పాసిజంపై ఆ తీర్పును ఆమోదించింది. లీప్‌జిగ్ విచారణలో డిమిట్రాఫ్ చూపిన ధైర్యసాహసాలు పాసిజానికి యుద్ధానికీ వ్యతిరేకంగా ప్రపంచ శాంతికోసం సాగించే పోరాటంలో ప్రపంచ వ్యాపిత కార్మిక ప్రజలకు ఉత్సాహాన్ని పురికొల్పాయి. లీప్‌జిగ్‌లో ఆయన సాగించిన సాహసవంతమైన పోరాట మొక్కటే కాదు కార్మిక ప్రజలకోసం, కమ్యూనిజం కోసం విస్పష్టంగా అనేక చేసిన ఆయన మీద జీవిత చరిత్ర.

డిమిట్రాఫ్ యవ్వనప్రాయంలోనే విప్లవోద్యమంలో చేరారు మొదట బల్గేరియా కార్మిక ఉద్యమానికి ఆ తర్వాత అంతర్జాతీయ కార్మికవర్గ ఉద్యమానికి నాయకత్వం వహించారు యుద్ధానికీ, ఫాసిజానికీ వ్యతిరేకంగా సాగించిన పోరాటంలో తనశక్తిని కేంద్రీకరించారు కార్మికవర్గాన్ని, కార్మిక ప్రజలందరినీ, అభ్యుదయ ప్రజాతంత్ర శక్తులన్నిటినీ శాంతిపోరాటంలో ఐక్యపరచేందుకై తన శక్తినంతనూ వినియోగించారు

1910 లో మొదటి బాల్కన్ పోరు లో డెమొక్రటిక్ మహాసభలో డిమిట్రాఫ్ పాల్గొన్నారు ఈ మహాసభ ఉద్దేశ్యం, బాల్కన్ దేశాల పెట్టుబడిదారులు సామ్రాజ్యం చేస్తున్న యుద్ధానికి వ్యతిరేకంగా ఈ దేశాలలోని సామాజికంగా చైతన్యవంతులైన గ్రామికులను ఐక్యపరచడం యుద్ధ నూరంగా బల్గేరియా తీవ్ర నాశనానికి గురయ్యే ప్రమాదాలనుండి కాపాడటానికి తీవ్రంగా కృషి చేయడం

రెండవ ప్రపంచ యుద్ధకాలంలో ఫాసిస్టు దురాక్రమణదారులను చిత్తు చేయడానికి దేశభక్తియుత శక్తులన్నిటినీ ఐక్యం చేయడానికి వారందరినీ కలిపే సంస్థ నిర్మాణానికి డిమిట్రాఫ్ నిర్విరామంగా కృషిచేశారు బల్గేరియాలో నాజీ దురాక్రమణ దాడులను, వారధిక ఫాసిస్టు ప్రభుత్వాలకి వ్యతిరేకంగా అయిన నాయకత్వాన దేశభక్తి శక్తుల ఐక్య సంఘటన ఏర్పడింది ఈ ఐక్యసంఘటనయే 1944 సెప్టెంబర్ 9 న విజయవంతమైన ప్రజా తిరుగుబాటును నడిపింది.

లెనిన్‌కు విశ్వాస పాత్రమైన యోధులు సంతక్తికి చెందిన గ్రామికవర విప్లవ యోధులు కోవకు చెందినవారు డిమిట్రాఫ్.

లీప్‌జిగ్ కోర్టులో జర్మన్ మహాకవి

వ్యతిరేకంగా గ్రామికవర శక్తులను గోతేను ఉటంకించుతూ డిమిట్రాఫ్ ఇలా ఇతర అభ్యుదయ శక్తులను ఐక్యపరచడానికి ఆహ్వానించారు

డిమిట్రాఫ్ కృషిచేశారు

లీప్‌జిగ్ విచారణలో ఫాసిజానికి తగిలిన దెబ్బ అంతర్జాతీయ శాంతి ప్రజాతంత్ర శక్తులకు శక్తివంతమైన ప్రోత్సాహాన్నిచ్చింది.

ఫాసిజానికీ యుద్ధానికీ వ్యతిరేకంగాసాగించే పోరాటాలలో తమ తమ కమ్యూనిస్టుపార్టీల చుట్టూ సమీకృతం కావాలని 1935 లో అంతర్జాతీయ కమ్యూనిస్టు సంస్థ 7 వ కాంగ్రెస్‌లో దాని ప్రధాన కార్యదర్శిగా డిమిట్రాఫ్ గారు మైన విజ్ఞప్తిచేశారు మరోనూతన యుద్ధానికి ఫాసిజం చేస్తున్న రాక్షస సన్నాహాలను బయటపెట్టి వమ్ముచేయడానికి డిమిట్రాఫ్ తన యావత్శక్తినీ ఉపయోగించారు అందుకు కార్మిక తదితర అభ్యుదయ శక్తుల ఐక్యత కోసం తీవ్రంగా పనిచేశారు

రెండవ ప్రపంచ యుద్ధకాలంలో ఫాసిస్టు దురాక్రమణదారులను చిత్తు చేయడానికి దేశభక్తియుత శక్తులన్నిటినీ ఐక్యం చేయడానికి వారందరినీ కలిపే సంస్థ నిర్మాణానికి డిమిట్రాఫ్ నిర్విరామంగా కృషిచేశారు బల్గేరియాలో నాజీ దురాక్రమణ దాడులను, వారధిక ఫాసిస్టు ప్రభుత్వాలకి వ్యతిరేకంగా అయిన నాయకత్వాన దేశభక్తి శక్తుల ఐక్య సంఘటన ఏర్పడింది ఈ ఐక్యసంఘటనయే 1944 సెప్టెంబర్ 9 న విజయవంతమైన ప్రజా తిరుగుబాటును నడిపింది.

లెనిన్‌కు విశ్వాస పాత్రమైన యోధులు సంతక్తికి చెందిన గ్రామికవర విప్లవ యోధులు కోవకు చెందినవారు డిమిట్రాఫ్.

లీప్‌జిగ్ కోర్టులో జర్మన్ మహాకవి "డాంటె (ఇటువంటివీ) కాదలచుకోపోతే సుత్తికావాలి" (దెబ్బలు తినేది దాంటె దెబ్బకొట్టేది సుత్తి)

గ్రామిక జనులు యావత్ కార్యకలాపాలు మహా పుష్కలంలోనూ ఈ అధిపాయమే కోడక సూత్రంగావుంది. శాంతి సమస్యలపట్ల ఆయన వైఖరిని ఇది తెలియచేస్తుంది. శాంతిని నాశనంచేసే మాత్రాన సరిపోదు దానికోసం పోరాడాలి అనేదే ఆ సూత్రం.

నందిగ్రామ అహింసావాదుల యుద్ధ వ్యతిరేకత డిమిట్రాఫ్‌ను సంతృప్తి పరచలేదు యూనిక్ ఒకటండికి తర్వాత 1988లో ఆయన ఇలా వ్రాశారు (ప్రపంచశాంతి పరిరక్షణ సాయుధమైన ఫాసిస్టుల దురాక్రమణకు వ్యతిరేకంగా ప్రజలను సంరక్షించడం, అహింసవాదుల ప్రకటనలతో శపథాలతో సాధించబడజాలదు చురుకైన పోరాటం, నిర్ణీతమైన ప్రతిఘటన అవసరం"

విజయం పొందాలంటే, యుద్ధ ప్రేరేపకులకు వ్యతిరేకంగా యుద్ధోన్మాదుల నిర్దిష్టదుర్యలకు వ్యతిరేకంగా శాంతి పోరాటాన్ని నడపాలి అభివృద్ధి నిరోధక సామ్రాజ్యవాద ముఠాలకు మనదేశాలలోని అజయ మనస్తత్వవాదులకూ కళ్ళెం వేయకుండా విశృంఖ ఫాసిస్టు నేరస్థులను అదుపులో పెట్టటం ప్రజల స్వేచ్ఛా స్వాతంత్ర్యాల రక్షణ. శాంతి సంరక్షణలో జయప్రదమైనపోరాటాన్ని మనం నడపవలెం' అని డిమిట్రాఫ్ అన్నారు.

రెండు ప్రపంచ మహాయుద్ధాల మధ్య కాలంలో శాంతి సమస్యను డిమిట్రాఫ్ నిజమైన మార్క్సిస్టువలె గతి తార్కికంగా విశదీకరించారు ఈ విశదీకరణ మనకు మార్గదర్శకం. అట్టి పరిస్థితులలో కూడా శాంతిని కాపాడటానికి శక్తివంతమైన అంశాలు పనిచేస్తున్నాయని ఆయన నిరూపించారు అదుపులేని నిర్దయాత్మకమైన శాంతి విధానం అవలంబించే సోవియట్ యూనియన్, పెట్టుబడిదారీ దేశాలలోని గ్రామికవర్గం, రైతాంగప్రజాసామాన్యం, పెట్టుబడిదారీ దేశాలలోని కర్షకులూంతా, అందరకు శాంతిని కాపాడుకోడంలో అభిలాష ఉన్న అనేక పెట్టుబడిదారీదేశాలు, ఇవీ ఆ అంశాలు.

శాంతికై కృషి చేయడంలో సోవియట్ యూనియన్ భారీ శక్తివంతమైన అంశమని, శాంతిరంగంలో అగ్రశక్తి సోవియటేనని డిమిట్రాఫ్ తెలియజేశారు శాంతి ప్రజాతంత్రాలకు ఎవరు మిత్రులు ఎవరు శత్రువు అని చెప్పడానికిసోవియట్ యూనియన్‌పట్ల అవలంబించే వైఖరే అచ్చితమయిన గీటురాయి అనీ ప్రతి ప్రజాతంత్రవాది చిత్తశుద్ధికీ నీతికీ అదే గీటురాయి అనీ ఆయన తెలియచేశారు

రెండవ ప్రపంచ యుద్ధానంతరం ప్రపంచమందలి శాంతిశక్తుల వన్నిటినీ నూతన యుద్ధ ప్రేరేపకులకు వ్యతిరేకంగా ఐక్యపరచడానికి సర్వశక్తులూ పనిచేశారు

దనిపోయేవరకూ డిమిట్రాఫ్ తన దేశంలో ప్రభుత్వానికి నాయకత్వం వహించారు

బల్గేరియా ప్రజారిపబ్లిక్ సురూపొందిందడంలో డిమిట్రాఫ్ పాత్రధ్యం వహించారు వెనుకబడ్డ సామ్రాజ్యవాదానికి బదులైనట్టి బల్గేరియాను స్వేచ్ఛా స్వాతంత్ర్యాలతోనిండిన దేశంగా, ఆర్థిక సాంస్కృతిక అభివృద్ధివైపు తీవ్రంగా పురోగమిచే దేశంగా, బాల్కన్ దేశాలలో శాంతికి దృఢమైన కేంద్రంగా మార్చడానికి కృషి చేశారు.

శక్తివంతమైన సోషలిస్టు శిబిరంలోని దేశాలతో సోదర ఐక్యతాభావతో కలిసి బల్గేరియా నేడు శాంతిని కాపాడుతున్నది. శాంతియుత సహజీవనం కోసం పోరాడుతున్నది

వితేలాంధ

సోషలిస్టు వాస్తవికత

[సుప్రసిద్ధ సోవియట్ రచయిత అలెగ్జాండర్ ఫెడెయేవ్ సాహిత్యం, కళల విషయంపై రాసిన వ్యాసాలూ ఉపన్యాసాలూ, లేఖలూ, నోట్సూ "ముప్పై యేళ్ళ కాలంలో" అన్న గ్రంథరూపంలో ప్రకటింపబడినాయి సోషలిస్టు వాస్తవికత గురించి ఆ గ్రంథంలో వున్న అభిప్రాయాలు యిక్కడ యిస్తున్నాము]

ప్రజలు మరిచిపోతున్న కొన్ని సూక్ష్మ సత్యాలను మరు పునరుద్ధరించడం

నూతన సమాజం యొక్క భావాలూ ఆశలూ ప్రయోజనాలూ అనుభూతులకూ ఉద్దేశాలకూ పురోగామి వాఙ్మయానికీ అత్యంత అద్భుతకర ఎల్లవేళల సిద్ధాంతమైన కార్మికవర్గ సోషలిస్టు సిద్ధాంతాన్ని అర్థం చేసుకోవడం అవశ్యకమని చెప్పడం సరే నదేనా ? బాగు సరైనదే

ఐతే పురోగామి విప్లవకారులయినా సరే ఉండ దానికి ఇక్కొక్కటే దారు వి చెప్పడ సరైన దేనా ? కాదు సరైనదికాదు దానికి ఇంకా అనేక యోగ్యతలు కావాలి

! సృజనాత్మకశక్తి లేక ప్రజ్ఞ పొందడం అవశ్యం అనగా, తన భావాలనూ అనుభూతులనూ, కళాసమయ వర్ణనలలో దాచుపూర్తిగా విశ్వసనీయంగా రస విరుచికమైన నొక్కటంతో వ్యక్తం చేయుటలక్తి విచ్చే ఒక 'వరం', అంతకంటె ఎక్కువగా వ్యక్తంచేయనని ఒత్తిడి పెట్టే ఒక 'వరం' అవశ్యకం.

2 రచనలో అనుభవమూ, నేర్పూ రచన మీద ఆ అధికారమూ సంపాయించడ అవశ్యకం. సృజనాత్మక కళ తన తన దానే వస్తుందనీ సిద్ధాంతం పక్కటే లెక్కచూచేది అస్పష్టదృష్టిని అనుభవమూ నేర్పూ అధికారమూ, రచనాసంగీతమూ, భాషాజ్ఞానమూ కృతినిర్మాణ సామర్థ్యమూ సృజనాత్మక కళకు అవసరంలేదనీ మార్క్సిజం లెనినిజం యేనాడూ అనలేదు

3 ఎట్టుదలగా శ్రద్ధగా కష్టపడి పని చేయడం అవశ్యకం కొంతమంది రచయితలూ, విమర్శకులూ, ఒక రచయిత రచనను మానవ శ్రమ రూపంగా పరిగణించ మని మందిరచనలు తయారుచేయడానికి మార్క్సిస్టు సిద్ధాంతమో, పుస్తకంలో వచ్చిన ప్రశ్నలో దాయనని వాళ్ల అనుకు టున్నట్టు వుంది ఈ పెద్ద పొరపాటు అటువంటి రచయితలకూ, విమర్శకులకూ మరణాంతకం కావచ్చు.

4 నీవ్వుకాపేనవయాంగురించి, కూలంగా వాస్తవాల గురించి, నీకు బాగా తెలిసి వుండడం అవశ్యకం .

ఒక రచనలో యీ నాలుగు యోగ్యతలూ లేకపోతే, విశాలమైన అర్థంలో సృజనాత్మక పద్ధతికి కైకింద దిగిన సమస్యలను పరిష్కరించడానికి అది ప్రాతిపదికగా ఉపయోగపడదు

సృజనాత్మక విప్లవకళయొక్క ప్రయోజనం పరిశుద్ధ పద్ధతి అనేదానిని గాది పడం కాదనీ, నూతన సోషలిస్టు సమాజం కొరకు కోటాను కోట్ల ప్రజలు చేసే పోరాటంలో సృజనాత్మక రచన అనే మహా ఆయుధ సహాయంతో పాలొనడమనీ, తెలియపరుచుచూ గుర్తిస్తాము.

నందిగ్రామ సాధించడానికి సృజనాత్మక రచనకు ప్రచారమంగా విప్లవ విశ్వాసమూ, వివేకమూ సత్యమూ పుండాలని తెలియపరుచుచూ గుర్తిస్తాము.

సృజనాత్మక రచనయొక్క విశ్వాసానికీ, వివేకానికీ సత్యానికీ తోడ్పడగల మార్గాల కొరకు ప్రయత్నించడ లోనే సృజనాత్మక పద్ధతి అనేదాని అభివృద్ధి చెందిందని తెలియపరుచుచూ గుర్తిస్తాము.

పాత మేధోప జీవి రచయితలకు కార్మికవర వైఖరులు అవలంబించడమూ, కార్మిక సిద్ధాంతాన్ని సర్వాత్మకా అంగీకరించడమూ (ఇది కేవల సిద్ధాంత గ్రంథ పఠనంద్వారా సాధ్యంకాదు వైవిధ్య పూరితమైన మానవ జాతి యొక్క జీవితానుభవం నుండి నేర్చుకునే సిద్ధాంతమైన మార్క్సు లెనిన్ల ఎల్లవేళల సిద్ధాంతం యొక్క మార్గదర్శకత్వం కింద

నేటి ప్రపంచం

విషమ రూపం దాల్చుతూన్న మలేషియా సమాఖ్య సమస్య

లావోస్ దక్షిణ వియత్నామ్ దేశాల్లో అమెరికా బాహాటంగా సాగిస్తూన్న యుద్ధ విస్తరణ సన్నాహాలతో సంతుభితమయి ఉన్న ఆగ్నేయాసియా రంగాన్ని మలేషియా సమాఖ్యను గురించిన తాజా పరిణామాలు మరింత ఉద్రిక్తం చేస్తున్నాయి

మలేషియా సమస్య విషయమై టోక్యోలో ఇటీవల జరిగిన శిఖరాగ్ర సమావేశం పూర్తిగా విఫలమయింది ఉత్తర బోర్నియోలో తన గెరిల్లాలను ఉపసంహరించుకోడానికి ఇండోనీషియా అంగీకరించినట్లూ పరిహద్దుపై తనిఖీ కేంద్రాలనుకూడా ఏర్పరచడానికి ఒప్పందం కుదిరినట్లూ మొదట్లో వార్తలు వెలువడ్డాయి కాని ఎవరి దేశాలకు వాడు తిరిగి రాగానే, టోక్యో సమావేశం పూర్తిగా విఫలమయినట్లుగానే ఇండోనీషియా అధ్యక్షుడు సోకర్నో మలేషియా ప్రధాని టుంకు అబ్దుల్ రహ్మాన్ లిద్దరూ వ్యవహరించారు

టోక్యో సమావేశం విఫలమయింది కాబట్టి మలేషియా సమాఖ్యను పూర్తిగా ఎదుర్కోడానికి తమకు స్వేచ్ఛ లభించిందని సోకర్నో అన్నారు మలేషియా సమాఖ్యను అణచివేస్తామనికూడా ఆయన అన్నారు

ఇండోనీషియాను ఎదుర్కోడానికి తాను కామన్వెల్త్‌లోని తక్కిన దేశాల సైనిక సహాయాన్ని తీసుకుంటానని టుంకుఅబ్దుల్‌రహ్మాన్ ప్రకటించారు. ఈ సంఘర్షణనను విస్తరింపజేయాలనే దుర్బుద్ధిని ఆయన ఈ విధంగా బయటపెట్టారు

ఉత్తర బోర్నియోను ఇండోనీషియా పరిహద్దు ప్రాంతాల్లో సంఘర్షణలు అప్పుడే తీవ్రం కావాలంటి చాయ

మలేషియా అంతటా బ్రిటిష్ సేనలను ఇప్పటికే సమీకరించి ఉన్నారు నిజానికి ఈ ప్రాంతాలు బ్రిటన్ వలస దేశాలుగా ఉన్నప్పటికంటే ఇప్పుడే అక్కడ బ్రిటిష్ సేనల సంఖ్య ఎక్కువగా ఉండవలసిస్తూంది.

దీనికితోడు మలేషియా సమాఖ్యలో భాగమయిన ఉత్తరబోర్నియోలో రాకెట్ ఆయుధ ప్రయోగ స్థావరాన్నొకటి నిర్మించేందుకు కూడా బ్రిటిష్ ప్రభుత్వం నిర్ణయించుకుంది.

"మలేషియా సమాఖ్య నిర్మాణం నూతన వలసవిధానానికి ఒక నిర్దిష్టరూపను ని సోవియట్ ప్రభావ ఉపగ్రహాలు అనస్తాన్ మికోయాన్ మొన్న ఇండోనీషియా పార్లమెంటు సభ్యుల సమావేశంలో అన్న మాటలు ఎలా అక్షరాలా నిజమో, ఈనాడు యావత్తు మలేషియా టూరాంగంపై బ్రిటన్ చెలాయిస్తున్న సైనిక ఆధిపత్యాన్నిబట్టి స్పష్టమవుతూంది ఆ రంగంలో ఉద్రిక్తతను నిరంతరంగా కొనసాగించి ఆగ్నేయాసియాలో తనసైనిక ప్రమోజనాలను కాపాడుకోవడం కోసమే బ్రిటన్ ఈ ప్రత్యేకమైన కొత్తరకం వలస వ్యవస్థను ఏర్పరచింది ని అయిన చేసిన విమర్శను కూడా ఈ బ్రిటిష్ సైనిక సన్నాహాలు నిరూపిస్తున్నాయి

ఆగ్నేయాసియాలో కొత్తగా స్వాతంత్ర్యం పొందిన దేశాలను దెబ్బతీయడానికి జాతీయ స్వాతంత్ర్య ఉద్యమాలను అణచడానికి అమెరికా బ్రిటిష్ సామ్రాజ్యవాదుల వ్యూహంలో ఇదొక భాగమనికూడా మికోయాన్ అన్నారు, దక్షిణ వియత్నామ్, మలేషియా విషయాల్లో బ్రిటన్ అమెరికాలు పరస్పరం సహాయం తీసుకోడాన్ని ఇందుకు ఉదాహరణగా చూపారు.

ఉత్తర బోర్నియోను విముక్తం చేసుకోడానికి ఇండోనీషియా పాలిస్తూన్న పోరాటాన్ని సోవియట్ బలపరుస్తున్నదని ఆయన తెలిపారు ఐక్యసామ్రాజ్యవాద శక్తులను ఎదుర్కోడానికి సోవలిస్టుదేశాలూ, నూతన స్వతంత్రదేశాలూ పెట్టుబడిదారీ దేశాల్లోన్ని జాతీయ ప్రభుత్వాలూ కార్మికసంఘాలూ ఒక్కటై నిలవాలి అని మికోయాన్ ఉద్బోధించారు

సామ్రాజ్యవాద శక్తులను యీ విధంగా సమైక్యంగా ప్రతిఘటే దశం ఒక్క ఆగ్నేయాసియాలో కాంతిని జాతీయస్వాతంత్ర్యాన్ని కాపాడేందుకే కాకుండా, ఆసియాలోని కొత్తగా స్వాతంత్ర్యం పొందిన దేశాలన్నిటిస్వాతంత్ర్య రక్షణకు కూడా అత్యవసరం

మలేషియా సమస్యపై ఏర్పడిన సంఘర్షణను విస్తృతమైన యుద్ధంగా మార్చడానికి బ్రిటన్ మద్దతుతో మలేషియా ప్రభుత్వం ప్రయత్నిస్తూన్న ప్రస్తుత పరిస్థితిలో ఈ ఐక్య ప్రతిఘటన అవశ్యకతను అత్యుదయ కాముక శక్తులన్నీ గుర్తించగలవనే ఆశించుదాము

కాంగోలో దుష్టశక్తుల కలయికకు కుట్ర

కాంగో జాతీయ విముక్తి పోరాటం ఇటీవల మహనీయ సాధించింది ఉత్తర కాటంగా రాష్ట్ర ముఖ్యపట్టణం ఆల్బర్ట్ విల్లిని జాతీయ విముక్తి సేనలు స్వాధీనం చేసుకున్నాయి రాష్ట్ర గవర్నరు సెంట్వే తన మంత్రివర్గంతో సహాసలాయనం చిత్తగించారు

పొరుగునున్నకివు క్విలా రాష్ట్రాల్లోకూడా విముక్తి పోరాటం వుధృతమవుతూనే ఉంది అయితే ఈ విముక్తి పోరాటం వార్తలను బయటికి పొక్కనీయకూడదని బి యెం పార్టీ విల్లిలో కాంగో కేంద్ర ప్రభుత్వ గట్టికట్టడి చేయడంవల్ల వార్తలు అంతగా వెలువడడం లేదు

ఊరోగా, ఈ ప్రజా పోరాటాన్ని అణచడానికి తానత్రయంతో కాంగో ప్రభుత్వం ఎంత నైరాశ్యానికి ఒడిగడుతున్నదో అయట పడింది

కాంగో దురవస్థకు ఒక ముఖ్యకారకుడు మోపే షోంబే ప్రస్తుతం తన యజమానులయిన బెల్జియం సామ్రాజ్యవాదుల వందనం, బ్రెస్సెల్స్‌లో తలదాచుకొని ఉంటున్నాడు తను దేశంలో ఉంటే దేశానికి కాంతి ఉండదని కాంగో కేంద్ర ప్రభుత్వం అతనిని ఇందుమీదు దేశంలో నుంచి వెళ్ళగొట్టింది.

అతను కాంగోను వదిలిపెట్టాడేగాని తిరిగి అక్కడ తిష్ఠవేయాలనే వన్నాగాలు మానుకోలేదు లోగడ తన చేతికింద ఉన్న కిరాయి సైనిక దళాలను కాంగో పొలిమేరల్లో అట్టిపెట్టేఉంచాడు కాటంగా నుండి అపహరించుకుపోయిన అపార ధనరాసులు ఇంకా అతని చేతుల్లోనే ఉన్నాయి ఇవన్నీ కిరాయి సైనికదళాలకు ఆశ్రయమివ్వడానికి అంగోలాలోని పోర్చుగీసు వలస పాలకులూ బెల్జియం పాలకవర్గాలు సహాయం చేస్తున్నాయి. అవకాశం దొరికితే ఈ కిరాతక కిరాయిసైన్యంతో వచ్చి కాటంగాలో తిరిగి అధికారం చేపట్టాలని షోంబే కలలు గంటున్నాడు

ఆ అవకాశాన్ని అతనికి కాంగో కేంద్ర ప్రభుత్వ కల్పించ దలచుకున్నట్లు ఇటీవల వెలువడిన వార్తలను బట్టి తెలుస్తూంది ఒక్క కాటంగా రాష్ట్రంలోనే ఏమిటర్మ్ మొత్తం కాంగో దేశమంతటిపైనా అధికారం చెలాయించడంలోఅతని వంటి ఇన్వడాని కీలవౌలా ప్రభుత్వం సిద్ధంగా ఉందనిపిస్తూంది.

దేశంలో ఉధృతంగా సాగుతూన్న ప్రజా విముక్తి పోరాటానికి దీనికి సంబంధం లేకపోలేదు

ఈ జాతీయ విముక్తి పోరాటాన్ని అణచడం జనరల్ మొబుటూ సర్వసైన్యాధి పత్యం కింద ఉన్నతన సేనలకు అలవికాని పని అని కాంగో ప్రభుత్వం గుర్తించినట్లుంది. అంతేకాకుండా ఆయా ప్రాంతాల్లో ప్రభుత్వ సైనిక దళాలు ప్రజా విముక్తి సైన్యంలో చేరిపోతాయేమోఅన్న బెదురుకూడా దీనికి లేకపోలేదు మే మాసంలో ఒకసారి ఆల్బర్ట్ విల్లి నగరంలో ఇంతే జరిగింది.

అందుచేత షోంబేచేతికిందఉన్న నుశిక్షిత కిరాయి సైనికుల అవసరం కాంగో ప్రభుత్వానికి కలిగినట్లుంది. అమూకలుకూడా తమతో కలిస్తే ప్రజావిముక్తి సేనలను నాశనం చేయగలమని వారి అందనా

ఈ ఉద్దేశంతో షోంబేకి అతని అనుచరులకు కాంగోప్రభుత్వం ఇటీవల పూర్తి క్షమాదానం ప్రకటించింది తిరిగి దేశంలో కాలు పెట్ట వలసిందిగా తలుపులు తెరిచింది కేంద్ర ప్రభుత్వంలో షోంబే వర్గాన్ని కూడా కలుపుకోడానికి ప్రయత్నాలు ప్రారంభమయినట్లు కూడా తెలుస్తూంది

నిజమైన దేశభక్తుడు గిజెంగాకు కతిన కారాగారం, పెంపెల్లగా ప్రాణాలతోదీవేత, ప్రోహ్ ప్రజాహంతకుడు అయిన మోపె షోంబేకి అందలం! దేశ స్వాతంత్ర్యాన్నీ, అభివృద్ధినీ కోరే వరాలపై, పోరాటం! దేశంలో పరాయి దోపిడీ దారుల నిలువు దోపిడీకి రక్షక మూకలయిన కిరాయి సైనిక దళాలకు సుస్వాగతం!! ఇది కాంగో కేంద్ర ప్రభుత్వం ఒడిగడుతున్న దాడుణం

అయితే జనతామత్రంచేత నీచ కాంగో వాదులకు తెలుసు,

ఈ దుష్ట వన్నాగం నెరవేరితే ఒక్క సైప్రస్‌కు మాత్రమే కాకుండా, ఆ ప్రాంతం అంతటా శాంతిభద్రతలకు ఎంత ప్రమాదమో శాంతి అభ్యుదయ కాముక దేశాలు గుర్తించాయి సైప్రస్ స్వాతంత్ర్యానికి భంగం రాకుండా చూడాలనే సంకల్పంతో ఈ దేశాలన్నీ సైప్రస్ స్వతంత్రదేశంగానే ఉండాలనీ సైప్రస్ సమస్య శాంతియుతంగానే పరిష్కారం కావాలనీ నొక్కి చెబుతూ సోవియట్ ఇటీవల టర్కీ అమెరికా బ్రిటిష్ ఫ్రెంచి గ్రీకు సైప్రస్ ప్రభుత్వాలు, లేఖలు పంపడం ఇందుకు ఒక విధానం ఇతరుల జోక్యం లేకుండా, సైప్రస్‌లోని గ్రీకు టర్కీ జాతీయులకు ప్రాతినిధ్యం వహించే మంత్రులు సహవేశమై ఈ సమస్యకు శాంతియుత పరిష్కారాన్ని సాధించుకోవాలని కూడ సోవియట్ ప్రభుత్వం ఈ లేఖల్లో సూచించింది.

మొహిత్‌సేన్

(శివ పేజీ తరువాయి)

పోరాటం' అనే ద్వంద్వ ఎత్తుగడల విధానాన్ని కార్మికవర్గం అవలంబించుతుంది అందుచేత దేశంపైన జాతీయ బూర్జువాకు ఇపుడున్న ప్రత్యేక నాయకత్వాన్ని, గుత్తాధికారాన్ని అంతం చేయడానికి కార్మికవర్గం పనిచేస్తుంది

అదే సమయంలో జాతీయ ప్రజాతంత్ర విప్లవానికి శత్రువులైన సామ్రాజ్యవాదం భూస్వామ్య విధానం, స్వదేశంలోని గుత్త పెట్టుబడిదార్లపైన కార్మిక వర్గమూ, దాని రాజకీయ పార్టీ తన దాడిని కేంద్రీకరించుతుంది, అంతేగాని తనతో మైత్రి తుదుర్చుకొన్న ఊగిసలాడే స్వభావం గల్గిన, దేశభక్తియున్న గుత్త వ్యాపార్లుకాని పెట్టుబడిదారీ వర్గంపైన దాడిని కేంద్రీకరించడు

ఆ విధంగా నూతన శకంలో వలస విధానం వలనమైన నూతన పరిస్థితులలో భిన్నపరిస్థితులలో భిన్నకాలాలలోను సముచితమైన జన ప్రజాతంత్రమనే పూర్వపు రూపం స్థానే జాతీయ ప్రజాతంత్రం సోషలిజానికి పరివర్తనారూపంగా అనేక నూతనస్వాతంత్ర్య దేశాలలో ఉపయోగపడుతుంది.

ప్రజాపోరాటాన్ని అణచగలుగుతారనుకోవడం పట్టి భ్రమ ఆపోరాటానికినేడుఇరుగు పొరుగు మిత్ర దేశాల తోడ్పాటుఉంది సోవియట్ మొదలయిన అభివృద్ధి కాముక దేశాల ఆశీర్వాదం ఉంది. తుది విజయం జాతీయ విముక్తి పోరాటానిదే అనేది నిస్సందేహం.

—తాపీ మోహనరావు.

శరీరానికి అతికించేందుకు విడిభాగాలు

ఆధునిక శస్త్ర చికిత్స సాధించిన విజయాలు

ప్లాస్టిక్ సర్జరీ తొలిదశలో ప్రారంభమైన వింతలలో ఒకటి ముక్కులేని వారికి ముక్కును అతికించడం దాదాపు శతాబ్దాల కిందట ఇటువంటి విశేషం భారత దేశంలో ఉండేది అక్రమ పద్ధతులతో భార్యల ముక్కులను కోసేసిన నకిలీ ముక్కులను అతికించే ఆచారం ఉండేది

కొత్త అవయవాన్ని అతికించితే అది సక్రమంగా పనిచేస్తుందా దానికి సవ్యమయిన రక్తం, తద్వారా ప్రాణవాయువు సప్లయిఅయ్యే రక్తం, తద్వారా ప్రాణవాయువు సప్లయిపై ఆధారపడి ఉంటుంది! ఇది మూత్రపిండం, ఊపిరితిత్తులు, చర్మం వంటి వాటన్నింటికీ వర్తించుతుంది ఈ సూత్రం కార్బియాకు మాత్రమే దాదాపు తక్కువ ప్రాణవాయువు అవసరమవుతుంది.

గాయపడిన కొద్ది గంటల వ్యవధిలో కాళ్లు చేతులు, వేళ్ళవంటి వాటిని తీసివేసి వాటికి బదులు కొత్త వాటిని అతికించి, తత్సంబంధమైన నరాలనూ, రక్తనాళాలనూ సర్జన్లు కలిపేసిన సందర్భాలు దాదాపు ఉన్నాయి రక్త ప్రవరణలు మళ్ళీ మామూలుగా జరిగేశాయి

డా. బార్బరాజివాన్స్

ఇట్లా అతికించే అవయవాలు సక్రమంగా శరీరంలో నాటుకుంటాని కనుకనే ఈ చికిత్స అంతా త్వరత్వరగా జరుగడం అవసరం.

దంతాలు

విస్సినప్పుడు వచ్చిన దంతాలకు బదులు ఆరోగ్యవంతమైన వండ్లను అమర్చవచ్చు అయితే రోగి నోట్లోనుంచి వంటిని తీసేసిన బాటిలోని అరలోనే కొత్తవన్నును అమర్చాలి ఇటువంటి చికిత్సలో ఉపయోగించే దంతాలు ఆరోగ్యవంతంగా ఉండడం చాలా అవసరము

ఇటువంటి చికిత్స జరిగే రోగుల దవడలో కొత్తగా అమర్చే దంతంఘట్టూ రక్తవాహకాలు కొత్తవన్నును పైకన్నులోకి ప్రవేశిస్తవి

ఈ రకం శస్త్ర చికిత్సలలో ఉపయోగించే అవయవాలూ రక్తనాళాలూ చాలా భద్రంగా అట్టిపెట్టాలి అవసరంలేనివారి శరీరంలోనుంచి రక్తనాళాలను వేరుచేసి భద్రం చెయ్యాలి

వ్యాధి కారణంగా చెడిన రక్తనాళాలబదులు కృత్రిమ నాళాలు కొంతమంది సర్జన్లు ఉపయోగిస్తున్నారు టిస్సూ నైలాన్ డాక్రన్‌వంటి వాటిని హృదయ కవాటాలు వంటి వాటికి జరిగే చికిత్సలలో ఉపయోగిస్తున్నారు

రోగి శరీరంలో అమర్చటానికి వీలైన కవాటాలను లండన్, నెయింట్‌జార్జి ఆస్పత్రిలో కొంతమంది బ్రిటిష్ డాక్టర్లు రూపొందించినారు

మరో పద్ధతి

కవాలనుంచి కవాటాలను వేరుచేసి భద్రం చేసే పద్ధతే మంచిదని మరి కొందరు వర్తన్లు అభిప్రాయం

ఈ విధంగా అవయవాలను అతికించే చికిత్సలో వచ్చే సమస్యలు అవయవాలను శరీరం నుంచి వేరుచేయడానికి సంబంధించినవి అతికించడానికి సంబంధించినవే కాకుండా కొత్త అవయవాన్ని తనలోకి శరీరం తీసుకోవడానికి సంబంధించినవి ఎందుచేతనంటే అస్వదేహాలు లోపలికి ప్రవేశించడానికి వీలు లేకుండా ప్రతి శరీరంలోనూ రక్షణ ఉన్నది ఇతర గ్రంథులనూ నాళాలనూ అంత త్వరగా తనలోనికి చేరనివ్వదు శరీరం అయితే కార్బియా విషయంలో ఇట్లా జరుగదు

పోతే కవలలో మాత్రం ఒకరి అవయవాలను మరొకరికి సులభంగా అమర్చవచ్చు ఒకే ఒక జత గ్రంథులనుంచి కవలల అవయవాలన్నీ రూపొందినవి కనుక ఇవి సులభం ఇటువంటి టిస్యూలను గురించి ప్రత్యేక కృషి చేసినందుకు బ్రిటిష్ శరీరశాస్త్రవేత్త డాక్టర్ పీటర్ మెడావర్, ఆస్ట్రేలియా శాస్త్రవేత్త సర్ మెక్ఫర్‌లేన్ ఒన్నెట్‌లకు నోబెల్ బహుమతి లభించినది కొత్త దారులను నిగ్రహించే శక్తిని తగ్గించే అంశాల గురించి ప్రత్యేక కృషిచేసినారు వారిద్దరూ.

సమస్యలు

బందువు ప్రాణాన్ని లేదా స్నేహితుని ప్రాణాన్ని నిలబెట్టేందుకు ఆరోగ్యవంతమైన మూత్రపిండాన్ని ఇస్తానని ఎవరన్నా అన్నారనుకోండి, దానిని తీసుకోవడంలో చాలా చిక్కులున్నాయి. ఒకే పోలికనఉండే కవలల అవయవాలు మాత్రమే ఇట్లా అతకడానికి పనికి వస్తవని తెలుస్తూన్నాము గదా!

అటువంటి ఒకరి అవయవమును మరొకరికి అమర్చితే కొత్త అవయవాన్ని శరీరం నిగ్రహించే అవకాశం తగ్గుతుంది. ఇక్కడ గమనించవలసిన ముఖ్యమైన సంగతి ఇద్దరి రక్తమూ ఒకే కోవలోనిదై ఉండాలి ఇందుకు ఉపయోగపడే అవయవ పరిజ్ఞానపద్ధతి ప్రస్తుతం పరిశీలనలో ఉన్నది.

శవాల అవయవాలు

ఒక రోగి కోసమని ఆరోగ్యవంతుని మూత్రపిండం వంటి అవయవాలను వేరు చేస్తే, రోగి శరీరంలో అవి అమరుతవో లేవో తెలియదు కనుక ఇటువంటి ప్రయోగాన్ని విరమించేందుకని బందువుల అనుమతితో శవాల నుంచి అవయవాలను వేరుచేసి భద్రంచేస్తున్నారు, నిపుణులు, మంచుగడ్డలో భద్రం చెయ్యాలి ఇట్టి మూత్ర పిండాలను బయటికి తీసిన వెంటనే అమర్చాలి. వాటిని ఆ విధంగా భద్రంచేసి ఉంచడం ఓ సమస్య. కార్బియాలూ రక్తనాళాలు వలే మూత్రపిండాలను వేరుచేసి నిలవ ఉంచడం సాధ్యంకాని పని ప్రస్తుతం

శస్త్రచికిత్సా విధానాలు చాలా అభివృద్ధి చెందినవని మూత్రపిండాలనూ ఊపిరితిత్తులనూ రివర్సుగా శరీరంలో అతకడం సాంకేతికంగా సాధ్యమే, అయితే సాధించవలసినది ఇంకా చాలా వున్నది, కవలలుకాని ఇతరుల మూత్ర పిండాలను తీసి ఒకరి మూత్రపిండాలను మరొకరిలో అమర్చితే అవసరమయ్యే మాత్రమే సంవత్సరంకంటే ఎక్కువకాలం బ్రతికినారు

ఇటువంటివి మూడు సందర్భాలను ఎడింబరో డాక్టరు ఆదార్య ఎమ్ ఎఫ్ ఎ పుడఫ్ చెప్పినారు, ఇట్టి చికిత్స చేసిన రోగులకు వారు "ఇమురాన్ ఏక్టినోమిగిన్‌షి' వాడినారు.

ఇటువంటి మందులను రోగికివాడే చికిత్సలో కూడా కొన్ని అపాయకరమైనవి అంటున్నారు. ఇవి రోగి వ్యాధుని నిరోధించే శక్తి తగ్గుతుంది రోగికి చిప్పాంజీ మూత్రపిండాన్ని ఒక రోగికి ఇచ్చేటప్పుడు అమర్చినచో మూత్రపిండం లోపలవల్ల కాక న్యుమోనియా వ్యాధితో మరణించినారు ఆ రోగి.

మూత్రపిండాలు వ్యాధులు రాకడానికి కారణ మేమిటనే అంశంగురించి ఇతర అవయవాలు తిరస్కరించకుండా చేసే మందులను గురించి ఇంకా ఇంకా పరిశోధనలు జరగాలి.

బర్గేరియన్ కథానిక:

పగడాలు

ఆర్మాండ్ బరౌచ్

ఆ సంవత్సరం సెప్టెంబరు మాసంలో వాతావరణం అద్భుతంగా వున్నది రాజధాని నగరంలో ఆకురాలుకాలపు మాసాలన్నీ ఇలాగే వుంటాయి నేను చెబుతున్న చిరస్మరణీయమైన ఆ రాత్రి భవిష్యత్తునిగురించి కలలుకంటూ వచ్చిన ఒక వ్యక్తి జీవితంలో చిరరాత్రి, కలలుకంటూ జీవించే వేలాది వ్యక్తుల్లో ఒకరు, అతనిని నే నెన్నటికీ మర్చిపోలేను

విశోషావర్తత శిఖరాల్లోంచి సంధ్య వెలుగు సన్నగా జారుకుంటోంది. ట్రాము కాన్‌వాల్ దగ్గర అగినప్పుడు దూరంలోవున్న నగరం సద్దుమణిగిపోతున్నది. ఒక గంట తర్వాత హాజీ-ఇవనోవ్ చికిత్సాకేంద్రంలోని లైట్లు కనబడసాగాయి. నాకళ్ళక్రింద యెందుటాకులు చప్పుడు వినబడుతున్నది. ఆకాశంలోని నక్షత్రాలవైపు చూడకుండా గబగబానడుచుకు వెళ్ళిపోతున్నాను కొద్ది సేపటి తర్వాత పొదల అవతలనుంచి ఒక కుక్కమొరిగింది.

"ఎవరా వెళ్ళేది? - ఒక మనిషికంఠం వినిపించింది.

నాపేరు చెప్పాను కుక్క నావైపు ఇంకా తోడేలులాగ అలానే మొరుగుతున్నది. ఒక పొదచాటునుంచి మనిషి ఆకారం బయటికి వచ్చింది; కోపంతో కంఠం పలికింది.

"ఆ గనుల మనిషి దగ్గరికి వెళ్ళుతున్న వాడివేగా! చికిత్సాకేంద్రం కావాలా మనిషి దాకంటం 'తొందరగా వెళ్లవయ్యా పికోసం ఒక డజనుసార్లయినా అడిగిపుంటారు; నువ్వు వచ్చేదాకా దాపు ఆగుతుందనుకున్నావా?'

పీకటిలో దీపాలు మిణుకు మిణుకు మెరుస్తున్న ఆ బంగళావైపు కాపలా మనిషి తీసుకు వెళ్ళాడు మెట్లన్నీ ఒక్క ఊపులో ఎగిరి పీల్చుకోటానికి యెక్కడా ఆగనైనా ఆగకుండా యెక్కేశాను నెం 26 గది నెమ్మదిగా తెరిచాను ఏసాయిల్ వాసన గుప్పున కొట్టింది. శీతాకాలంలో కూడా తెరిచి వుంచబడుతూ వచ్చిన కిటికీ మూసి వుంచబడటం గమనించాను జబ్బుమనిషి మంచంమీద పడుకొని వున్నాడు కళ్ళు మూసుకొని వున్నాడు అయినా అతని ముఖంమీద యేదో వింతయిన వెలుగుమాత్రం కనబడుతున్నది బుగలపైన యెర్రని మచ్చలు అగుపడుతున్నాయి నన్నుగా వున్న చేతులు దుప్పటి బయట కనబడుతున్నాయి పొంగిన నీలిసిరలతో గదిలో వాతావరణమంతా అదో విధంగా వున్నది

విశ్వాస్థంగా రోగి మంచం దగ్గరికి వెళ్ళాను నెమ్మదిగా అతనిచేయి నా చేతిలోనికి తీసుకొని అతనికి ధైర్యం కలిగిందటానికి చిన్నగా నవ్వాను ఆ చిరునవ్వు కృత్రిమమైనదని నాకు తెలుసు. అతడు ఒకసారి నలికి కళ్ళు తెరిచాడు. పరిగ్రహ అదేసమయంలో యెవరో నా భుజం మీద చెయ్యివేశారు వెనక్కి తిరిగాను మొదట్లో లెనాను గుర్తు పట్టలేకపోయాను మూడు రోజులక్రితం నేను వచ్చినప్పటికీ ఇప్పటికీ ఆమె దాదా చిక్కిపోయింది ఆస్థినంబరం లాగున్నది. ఆ కళ్ళుమాత్రమే మునుపటిలాగే వున్నాయి. విశాలమైన నేత్రాలు యేడ్చి యేడ్చి యెరుపెక్కి పోయాయి విచారంగా నా వైపు చూడసాగాయి

రోగిని పదిరి తనకో రమ్మన్నట్లు సైగ చేసింది. బహుశా యేదో నాకు చెప్పదలచినట్లున్నది. కాని ఆ టూగర్భశాస్త్రజ్ఞుడు - రోగి - నేను తనదగ్గర్నుంచి వెళ్ళిపోతున్నానని గ్రహించినా చెయ్యగట్టిగానుచ్చుకొని వదలేడేమ, ప్రేమ్న తల్లగా మంచులాగున్నాయి అతడు ఆనందంగా నన్ను నా కళ్ళల్లోకి చూశాడు

"ఎవ్వ డొచ్చాడు. అలా కుర్చీలో కూర్చోండి అన్నాడు విసీ వినవడని స్వరంలో

లెనావైపుచూచి చిన్నగా నవ్వుతూ ఆమె మీద ఫిర్యాదు చేయసాగాడు.

"లెనాగ్రహించాలి అసలు దాపు అనేదే లేదని తెలుసుకోవాలి!" ఆ మాట నిజమే నని నేను ఒప్పుకోవాలన్నట్లు నా కళ్ళల్లోకి చూశాడు 'ఆమె గ్రహించటంలేదు ఇదంతా అమెకు భయంకరంగా కనబడుతున్నది. కలల్లో అమెకు అస్థిపంజరాలు కనబడు తున్నాయట ఇదంతా సహజమైన విషయమేనని అమెకు చెప్పండి."

మళ్ళీ అతడు తెలివైనవి దూరాడు అమే కళ్ళకోసిళ్లు తిరుగుతున్నాయి అదిచూచి అతడు చెబుతున్న విషయం మానివేశాడు

పిదైనా సంతోషకర విషయం చెప్పండి అన్నాడు

అతని పెదవులు ఎర్రబారాయి. దగ్గు తెర వచ్చింది. చాలా సేపు నోరు అరిచేతులతో నొక్కి పట్టుకొన్నాడు. చాలా సేపు అలా దగ్గి సతమతమైపోయాడు దగ్గు తెర ఆగాక స్థిమిత ఎత్తాడు కొద్దిసేపటికి అతనికి ఏదో గుర్తుకు వచ్చి కళ్ళు ఆర్పిచాయి మంచం ప్రక్కవున్న టేబుల్‌మీద వెలికి రెండుగా కోసివున్నా ఒక నిమ్మకాయ బయటికి తీశాడు. అందులోంచి కొన్ని రాళ్ళు క్రిందికి రాలాయి తడేక దీక్షతోచూస్తూన్నా మా వైపుచూశాడు

'ఎందుకలా భయపడుతున్నారు' అన్నాడు

లెనా తన పెదవులు కొరుక్కొంటున్నది. తెల్లని దుస్తుల్లో ఆమె అస్థిపంజరంలాగ కనబడుతున్నది. రోగికి తనమీద కోపం వచ్చినట్లనిపించింది. ధైర్యం తెచ్చుకొని అతనివైపే చివరవ్వుతో చూచింది.

చాలా కాలంగా వాడు ఒక రకమైన కళ ప్రేమించుకుంటున్నారు. భూగర్భశాస్త్రం దదనమని లెనా అతనిని ప్రోత్సహించింది. కాని నిశ్చయవిద్యాలయంలో చేరిన మొదటిరోజులలోనే అతడు విద్యాలయం నుండి బహిష్కరింపబడ్డాడు ఆమె వగటిపూట పనిలోకి వెళుతూ సాయంత్రాలు దడువు చెప్పసాగింది. అతడు విదేశాలలో దడువుకోటానికి వెళ్ళాడు భూగర్భ శాస్త్రజ్ఞునిగా పట్టం పొంది తిరిగివచ్చాడు, ఇద్దరూ కలిసి ఒక చిన్న గది అద్దెకు తీసుకొని నివసింపసాగారు. గాలి వెలుతురు చాలని గది అది.

బల్గేరియానిలో భూగర్భ పంచదను గురించి అతడు లెనాకు చెప్పిన కథలు చెబుతుండేవారు దాల్కన్ పర్వత శ్రేణుల్లో మూర్తిగా నదీ గర్భం క్రింద బ్రహ్మాండమైన అనిజ సంపద దాగి వున్నదని చెప్పేవాడు "లెనా! ఈ భూగర్భ సంపద బయటికి వచ్చినా దు బల్గేరియా ప్రజలు పొదుగ్యంతో తులతూగుతారు అని అంటుండేవాడు, కాని జీవితం అతనిపట్ల నిర్దాక్షిణ్యంగా వ్యవహరించింది. ప్యారిస్‌లో మురికి కొంపలో జీవించిన పరితం కనబడసాగింది, అనాటి ఆకలిబాధల ప్రభావం కనిపించింది అతని ఊపిరితిత్తుల దెబ్బతిన్నాయి మధురమైనకలలతోపాటు భయంకర మయిన క్షయవ్యాధిని కూడా వెంటబెట్టుకొని వచ్చాడు మందుడు, డాక్టర్లు, హాస్పిటళ్లు ఆరోగ్య కేంద్రాలు అతని కేసహాయం చేయలేకపోయాయి.

మృత్యువు అతని గులాబి బుగ మీదికి ప్రాకసాగింది అతని ఊహలను దాని నుండి మరల్చటానికి ప్రయత్నించాను

చెల్యూస్కిన్ కుటుంబంవార్తి చూదాను అబ్బ యెంత గొప్ప-

అతడు నన్ను మధ్యలో ఆపాడు

'నా మనస్సు రంజింపజేయాలని ప్రయత్నిస్తున్నారా? లాభంలేదు నేను భయపడటం లేదు అడుగో, భయపడుతున్నది ఆమె" అంటూ అతని కళ్లు లెనా వైపు తిరిగాయి ఆమెకళ్ళవెంట నీళ్ళు జలజలా రాలుతున్నాయి నేను మందలిస్తూ ఆమెవైపు చూడగానే సంబాళించుకొని మంచం ప్రక్కనున్న స్టూలుమీద కూలబడ్డది ఆమె ముఖం వెలవెల బోయున్నది

అనిజాని భూగర్భ శాస్త్రజ్ఞుడు కదిలలేక పోయాడు ప్రక్కకు ఒత్తిగిలి ఆమె మద్దకంచి మాట్లాడసాగాడు

లెనా, నేను వ్రాసిన ఆ వ్యాసం మళ్ళీ ఒకసారి చదివి వినిపించవూ? మందం ప్రక్క టేబుల్‌మీద పున్న పుస్తకం ఒకటి తీశాడు.

లెనా పుస్తకం తీసుకొని మొదటిపుటలు తిరగవేసింది తక్కిని దస్తూరికో వ్రాయబడి వున్నది పుస్తకం. ఒకవిట్టూర్పువిడిచి లేచినిలబడ్డాడు.

అందులో కొంత భాగం చదివి వినిపించు చక్కని వ్యాసం వ్రాశాననుకొంటున్నాను అంటూ తిరిగి లెనా వైపుచూశాడు.

లెనా కళ్లుతుడుచుకొన్నది. గద్గద స్వరంతో చదవసారంభించింది.

పగడాల కథ "

మీదుగున కొట్టిన గాలి ఊపుకు కిటికీ తెరుచుకొన్నది వెండిన అకులు గదిలోకివచ్చిపడ్డాయి లెనా భూగర్భశాస్త్రజ్ఞుని కంఠంవరకూ దుప్పటి లాగి మళ్ళీ స్టూలు దగ్గరికి వచ్చి కూర్చున్నది

బహుళ శక్తివంతమైన సాగరం నీబారియన్ యుగంలో మమ్మల్ని కన్నది. చీకటి సాగర గర్భంలో కొన్ని యుగాలపాటు జీవించాము భవిష్యత్తు ఆలోచనలేకుండా మేము అజ్ఞాతంగా అక్కడే మరణించాము వల్లని శిరకాలు మా మీద భీకరంగా విహరించాయి సూర్య కాంతిలో మిలమిల మెరిసే సముద్రతలాన్ని చూచే ఓపికైనా మాకు లేకపోయింది. తన దురాశను సంతృప్తి పర్చుకోవేందుకు సముద్రం మమ్మల్ని సృష్టించింది ప్రతి నిముషం సముద్రం లక్షలాది వగడాలను వంపుకూ వచ్చింది. నిస్సహాయులైన కోటాను కోట్ల జీవులం, నోరు మెదపకుండా అంతా భరించాము.

కాలం గడిచింది మేము వెలుగును గురించి కలలు కనసాగాము యుగాలు గడిచాయి. జీవించటానికి మాకూ హక్కు ఉన్నదన్న ఒక ఆశ మాలో ఉద్భవించింది. ఒక్కొక్కప్పుడు సూర్యునివెలుగు మాకు అగుపించేది. కోటాను కోట్ల పగడాల హృదయాలు ఆనందగీతికలను ఆలాపించేవి.

కాని అది క్షణికమైన ఆనంద సమయాలే

ఒక మృత్యుతరంగం మమ్మల్నందర్నీ యిసుకను విరజిమ్మినట్లు చీకటి సాగరగర్భం లోకి విరజిమ్మేసింది కోటానుకోట్ల పగడాలు సాగరతలంపై పుజుగ్గా మరణించాయి మళ్లీ కోటానుకోట్లు ఉద్భవించాయి. తమ తండ్రులు తాతలకంటే శక్తివంతము ధైర్యవంతము అయినవి అవి వెలుగు వైపుకు ఉరికాయి వాటినికూడా మృత్యువు వదలలేదు ఇసుక లాగ అవికూడా సాగరగర్భంలోకి రాలిపోయాయి

దశాబ్దాలు గడిచాయి. మృత్యువును యెదిరిస్తూ మళ్ళీ కోట్లు ఉద్భవించాయి వా

సాహితీస్రవంతి

20 వ శతాబ్దంలో తమిళ సాహిత్యం

20 వ శతాబ్దంలోని కవితకు పూర్వపు కవితకు దాని వ్యత్యాసంపుంది జాతీయ కవితమైన భారతిలో యీ వ్యత్యాసం స్పష్టం పిరిపై ఇతర భాషల ప్రభావం జాతీయ ప్రభావం పద్దాయి ఆయన కవిత తమిళనాడు ప్రజాసీకంలో దేశభక్తి ప్రబోధించింది.

తిరువేల్వేలి కుట్రకేసు, చిదంబరం పిళ్ళై పాగించిన జాతీయ పోరాటం ఆతని రచనలలో ప్రతిబింబించాయి. ప్రభుత్వ నిర్బంధ విధానం నుండి తప్పించుకోటానికి ఆయన పుదుచ్చేరి చేరుకోవటం, అక్కడి అరవింద ఘోష్‌తో పరిచయం యేర్పడటం జరిగింది, అరవిందుని ప్రోత్సహంతో 'శక్తిపాటలు' 'వేదాంత పాటలు' 'జయల్‌పాట' 'కణ్ణన్ పాట' 'పాంచాలి శపథం' మొదలైనవి రచించాడు

భారతి కవిత్వం పెళ్ళి వడకను పోలి వుంటుంది బైరన్ వీరతరరసం వర్ణనవర్తు రసికత మిళ్లను ఉన్నతి వీరి కవితలో కనిపిస్తుంది. అలాగే కాళిదాసు శృంగారం కూడా కనిపిస్తుంది.

1908 లో బెంగాల్ విభజన పలితంగా దేశంలో అలజడి ప్రారంభమైంది. బంకిం చంద్రుని 'వందేమాతరం' గీతం జాతీయ గీతంగా మారింది 'ఆనందమఠం' నవల విప్లవోద్యమాలకు చేయూతనిచ్చింది. ఆ సందర్భంలోనే సుబ్రహ్మణ్యభారతి వందేమాతరమ్ గీతాన్ని తమిళంలోనికి అనువదించాడు

అలాగే 1917 లో రష్యాలో విప్లవం జయించిన తరువాత, విప్లవాన్ని కీర్తిస్తూ ఆతడు కవితను అల్లాడు

ఆంగ్లేయులకు దేశభక్తుల జవాబంటూ ఆతడు రాసిన కవిత్వం ప్రజలలో ఉద్రేకాన్ని కలుగజేస్తుంది.

వ్యదేశంలో వరులకు సేవలు చేస్తూ
గదిపాం - ఇక - భయపడబోము
ఏ దేశంలోనైనా యిటువంటి నీతి
నిర్వరునా? దైవ చూచునా?"

తూత్తుకుడి మిల్లులో పమ్మెజరిగిన తరువాత చిదంబరం పిళ్ళేను ప్రభుత్వం అరెస్టుచేసింది కలెక్టరుకు చిదంబరం పిళ్ళే చెప్పిన జవాబును ఆయన వీరావేశపూరితంగా రచించాడు ఆంగ్లేయులకు దేశభక్తుల జవాబు అనేది పై కవితకు చెందినదే

నిజా దీవులలోని చెరుకుతోటలలో పని చేసే తమిళుల కష్టాలను ఒక కవితలో కన్నులకు కట్టినట్లు తెలియజేశాడు. పాంచాలి శపథం అనే కావ్యంలో రాజనీతిని ప్రబోధించాడు.

భారతి మంచి వేదాంతి భారతి 'అరువది యూచు' అను కవిత పూర్తిగా వేదాంతంతోనే నిండివుంది.

వారి కవితా సంపుటి కొద్దికాలం క్రితం కవ్యన్ భాషలోనికి అనువదింపబడి, అనేక వేల ప్రతులు అమ్ముడు పోయాయి

ఈయన వంశానే అనుసరించిన భారతదాసన్ అనే కనకసుబ్బరత్నం తమ రచనలను సాగించాడు, వారు తమ అభిరోజులలో చిత్ర సీమలో ప్రవేశించి, తమిళ చిత్రాలకు పాటలను రాశారు, ఈ మధ్యనే వీరు మరణించారు.

తమిళ కవిత్వం రచించిన వారిలో ముఖ్యులు శ్రీ దేశవినాయకం పిళ్ళై నామక్కల్ రామలింగం పిళ్ళై, కంథదాసమలి చెప్పాలి, కంథదాసన్ కవిత్వం, తరువాత ప్రజలతో దగ్గర సంబంధం యేర్పరచుకొంది, దీనికి కార్కాణం ఏడు రచించిన అరుణోదయ కవితా సంపుటియే వీరు చిత్రసీమలో ప్రవేశించారు, వీరి కవితానంపుటి 'జ్ఞానోదయం'

నేటి ప్రజాజీవితాన్ని ప్రతిబింబిస్తూ 'తమిళ ఒలి' 'కశైవాణన్' 'అలగిరిస్వామి' 'నాణల్' మొదలైనవారు కవితను అల్లారు 'తమిళఒలి' 'నానేవక్రం': ఆ ఊ వ్రాసిన గేయ సంపుటిలో గ్రామిక శిల్పం దోపిడీ వర్గాలమధ్య సంఘర్షణ విముక్తి ప్రబోధం హర్షించదగినవి అలాగే బాల సాహిత్యం కూడ వెలువరించి, దీనికి సుబ్రహ్మణ్య భారతి మార్గదర్శి అలాగే శిమిళణ్ కూడ బాలకవితను రచించారు

"అందదవాలి - తమ్ముడా!
బాటపట్టితే పలితంకాదు
వరుగెత్తి ఆదాలి - కొంచెం విశ్రాంతి
దీనుకొన్న పిదపే పాతందదివి
విజ్ఞానాన్ని వెదకి పొందాలి- విద్య
నత్యసించి ముందుకు సాగాలి!
ఇలాంటివి ఆయన రచనలు.

జానపద గేయాలు

జానపద గేయాలకు ముగ్ధులై ప్రాచీన కవులు తమగ్రంథాలలో పేర్కొన్నారు దీనికి కారణం ఆ పాటల విశిష్టతేనని చెప్పాలి ఈ పాటలలో గూడిన ప్రాచీన గ్రంథం 'తొలి కావ్యం' నవీనమైనవి భారతి రచనలు తొలి కావ్యంలో వాటిని వ్యాకరణ సహితంగా వ్రాశారు. ఈనాడు ఆ పాటలను అన్ని కాలాల పండితులు ప్రశంసిస్తూ వచ్చారు

అయితే వీటిని యెవరు రచించారు? ఎప్పుడు రచింపబడ్డాయి? అని చెప్పటం కష్టం,

పొలాలు రైతులు పనిపాటలు చేసే స్త్రీలు మొదలైనవారు తమ తమ సమయంలో గలిగే శ్రమను మరచి పోవటానికి పాడేపాటలు ఒక రకం. వీరప్రజలు సంక్రాంతి సందుగోజులలో ఆచోళ గూడి ఆడుకొంటూ పాడేపాటలు ఆ రకం. పిల్లలను నిద్రపుచ్చుకూ అన్నం తిపిస్తూ, ఆడిస్తూ తల్లులు పిల్లలతో పిల్లలుగా పాడే పాటలు మరోరకం. అన్నిజాతుల వారూ ఆ సందర్భాలలో పేడుక సమయాలలో పాడే పాటలు ఒకరకం.

శ్రమనిచేసేటప్పుడు పాడే పాటలలో ముఖ్యమైనది ఏత్తుంపోలి మచ్చుకు—

ఆ చెట్టుదారిగా-కేలయ్యా
వనిలో దృష్టింది-సుబ్బయ్యా
కంచె పక్కగా పోయుంది-కేలయ్యా
వంచెగుడ్డ పేసుకొంది-సుబ్బయ్యా
చిన్నగుడ్డ కట్టుకొంది-కేలయ్యా
చిన్నిపల్లలావుంది-సుబ్బయ్యా

పిలకు తల్లులుమాటలు నేర్పేదప్పుడు పిల్లలకు 'ళ' 'ళ' అడ్డువస్తాయి, అని ఏలిగే టట్లు చేయటానికి ఒక ప్రత్యేకమైన పాట ప్రజల వాడుకలో వుంది,

కుంభకోణమే కోక్కణం
కురవన్ నాట్టదేసోకం
రామన్ పట్టదే దాణం అదు
ఎంగె సోబోదో కాణం

దీనికి అర్థంలేదు, కాని అక్షరాలు అలవాటు పడటానికి మాత్రమే ఉపయోగపడుతుంది

జానపద గీతాలకు అంతం అనేదిలేదు మానవజాతివున్నంతవరకు అవి వుంటాయి సమాజంలోవచ్చే మార్పులను తనలో యిమిడ్చుకొని అవి అభివృద్ధిచెందుతూనేవుంటాయి దేశంలో కనిపించే కొత్తదనం మొట్టమొదట జానపద గీతాలలో కనుపిస్తుంది. ఆంగ్ల పాలన వచ్చినప్పటి నుండి ఆంగ్లభాష ప్రభావం కూడ ఉద్యోగ స్థానం నుండి పల్లెటింట వరకు ప్రాకింది పాశ్చాత్య గ్రంథాలలోనికి ఆంగ్ల పదాలు ప్రవేశించేటప్పుడు జానపద గేయాలలోనికి ప్రవేశించేటప్పుడు జానపద గేయాలలోనికి ప్రవే

"సాక్షి"

శిందడం ఆశ్చర్యమేమీలేదు ఉదాహరణకు-
1 అల్‌రడీ తిరువ్వేలి పెరియ ముత్తమ్మా!
అదివే కొంచెం కోపకారి ఫిన్నముత్తమ్మా!
2 నాటకాల్ సార్! ఒదువల్‌సార్!
మియాన్ మి యాన్ సార్! మిమ్కు
ద్రింకుసార్!

ఓడి పోదు సార్!

చిన్నకథ

శ్రీఆర్ ఎస్ దేశికన్ ఎం ఏ గారు 'పుదుమై పిత్తన్' కథల సంపుటికిరాసిన పరిచయంలో (1940) యిలా చెప్పారు చిన్నకథను గురించి

"సాహిత్యమనేది ఏ నిర్దిష్టమైన నందనవనం, అందులో అన్నిరకాల పువ్వుల మొక్కలూ వుంటాయి, అయితే ఒక్కొక్క సమయంలో ఒక్కొక్క జాతి పువ్వులు విశేషంగా కనిపిస్తుంటాయి, కథలు పుష్పిస్తాయి నవలలు పుష్పిస్తాయి కావ్యాలు పుష్పిస్తాయి, నాటకాలు పుష్పిస్తాయి, ఆ నందనవనంలో తమిళసాహిత్యంలో పెద్దపెద్దకావ్యాలు ఉద్భవించలేనట్లుగానే మంచి నాటకాలు గూడ వెలువడలేదు ఉన్నతమైన నవలలుగూడ లేవు, అయితే చిన్న కథకుమాత్రం ఉన్నతమైన స్థానం వుంది

పూర్వం పుష్పించి వాడి మట్టిలో గలిసి పోయి యెరువుగా యేర్పడిన చిన్నకథ వాడని పువ్వులుగా పుష్పించటానికి కారణమైంది చిన్నకథ ఒక సంపుటనతో ఒక వరిధికి ఎరిమిరమైవుంటుంది ఆ పరిధిని అనేక అలంకారాలతో చిత్రికరించవచ్చు

"నాటికలలోగే చిన్నకథలోకూడఒక్కొక్క మాటకు ఒక్కొక్క ప్రయోజనం వుంటుంది మాటలు పుష్టికరంగా వుంటాయి వర్ణన వర్ణనకేనని హాస్యం హాస్యానికేనని చెప్పి చిన్న కథలో యిమడ్చగూడదు, హాస్యంతో గూడిన విషయం కథా విధానాన్ని రసవంతం చేస్తుంది కథ అని గమనించాలి అలా కాకపోతే, దాన్ని పూర్తిగా తొలగించాలి.

కథలోని రసం శరీరంలో విరక్తనాళంలా యేర్పడి వ్యాపించాలి కథను తనివి ముగిందగానే ఒక భావం మనస్సులో మిగిలిపోవాలి కథ చివరభాగంలో కనిపించే ఘటన కథంతటికి ప్రతిధ్వనించాలి కథకు కావ్యానికి అధిక వ్యత్యాసమనేది లేదు. చిన్నకథారచయిత తను కొంచెం నిదానించి చూస్తే అతడొక కవి అనేది స్పష్టమవుతుంది కవి హృదయం గల వారే కథారచన చేయ గలుగుతారు

శ్రీ సుబ్రహ్మణ్య భారతి పంచతంత్రాన్ని పోలిన కథలను అలాగే అనేక చిన్న కథలను గూడ రచించారు, ఈ కథలలో ఉన్నత మనోభావాలు నూతన పద్ధతులలో స్పష్టంగా కనిపిస్తాయి వీటిల్లో అత్యధికమైనవి 'స్వదేశ మిత్రన్' పత్రికలో 'కాళిదాసన్' లేక శక్తిదాసన్' పేరుతో వెలువడ్డాయి వీటన్నిటిని ఒక సంపుటిగా ప్రచురించారు వీటిల్లో సుబ్రహ్మణ్య భారతి తమ సొంత అనుభవాలను అభిప్రాయాలను ఉహలను ప్రపంచానికిచాటారు

'మిలగాయ్ పలసామియార్' కథలు శ్రీ స్వాతంత్ర్యాన్ని గురించి. 'పుదియ కోణంగి సింగళ వరువం' కథలలో మూఢభక్తికి అర్థం లేని నమ్మకాలను, ఆచారాలను ఖండించారు

ఆ తరువాత చిన్న కథారచయితగా చెప్పుకోదగ్గవారు 'కల్కి' కృష్ణమూర్తి కథ వాస్తవ విషయాల్లోనుంచి తప్పిపోకుండా వినోదాన్ని కలిగించే వంతలోవుంటుంది. అనేక కథలు వీరికలం నుండి వెలువడ్డాయి రెండువందల కథలు వినిమాగా తీయబడ్డాయికూడా. చిన్న కథమగురించి కల్కి యిలా అన్నారు,

" కథలను నాల్గు విధాలుగా విభజించవచ్చు (1) కట్టుకథ తరిచేటప్పుడు విషయమంతా అబద్ధమనే తెలుస్తుంది. అయితే వినటానికి, చదవటానికి ఆసక్తిగా వుంటాయి (2) వినోదకథలు అద్భుత సంఘటనలు ఇందులో యేమీవుండవు అయితే వాస్తవంగా జరిగిన విషయాలు మాత్రంకావు కల్పనయని మనకు తెలుస్తుంది అలా తెలిసినప్పటికీ వినోదానికి చదువుతాం (3) కావ్యరసంతో గూడిన కథలు ఇవి మానవ వర్ణనయొక్క హృదయ తత్వానికి చెందినవి శోకం ప్రేమ హాస్యం మొదలగు నవరసాలలోకూడిన(గ్రీక్ కథలు (4) భావపూరిత కథలు: సమాజ పురోగతి దేశ పురోభివృద్ధి ఉద్దేశించి పెద్దలు తమ అమోఘ అభిప్రాయాలను ప్రచారం చేసే కథలు

పాశ్చాత్య దేశాల ప్రభావంతో మన దేశంలో గూడా రచయితలు నూతన పెక్నిక్కును ఉపయోగించి రాస్తుంటేవారు. చిన్న కథలకు మార్గదర్శి శ్రీ మాళవయ్యర్ వారిలాగే భావపూరిత రచనలను శ్రీ రాజగోపాలాచారి గారు చేస్తున్నారు కీ॥ శే॥ వేదవేదు అయ్యరు 'లైలామజ్నూ' కులత్తంగరై అరసమరం అనే కథలను కావ్యరసంలో కూడిన కథలుగా మన కట్టి వచ్చు తమిళ కథా రచయితలలో కొందరు కావ్యరస పూరిత కథలను కొందరు హాస్య కథలను రాస్తున్నారు మరికొంత మంది భావపూరితమైన కథలను రాస్తున్నారు అలానే యింకొందరు కథాంతంలో దిగ్భ్రాంతిని గొల్పే సంఘటనను కల్పించి మనలను ఆశ్చర్య పూరితులుగా జేస్తున్నారు. కథాచదన అనేది ఒకరి దగ్గరనుండి అత్యంతవలసినది గాదు కథ రాయాలని అన్నిక్రిగల్గితే అది దానంతటదే కలాన్నిపట్టి నడిపిస్తుంది

వీరి కథలు రెండు మూడు మాత్రమే తెనుగులోనికి అనువదింపబడ్డాయి 'చేవకి యిన్ కణవన్' పుస్తకరూపంలో వెలువడింది.

చక్రవర్తుల రాజగోపాలాచారిగారి కథలు విషయాన్ని తప్పించి ప్రక్కదారిన పట్టవు ఒకే విషయానికి కట్టుబడి వుంటాయి ఆయన కథలు 'కల్కి' పత్రికలో నెల కొకసారైనా వెలువడుతుంటాయి, ఒక సంపుటి మాత్రమే తెనుగులోనికి వెలువడి ది. చెప్పదలచుకున్న దేమో పూర్తిగా చెప్పేయాలి ఏమాత్రం అలస్యం చేయగూడదు ఇద్దరు వ్యక్తులు హోటల్‌లోగాని, స్టేషనులోగాని కల్సుకొన్నప్పుడు 'నేను మీరూ ఒకే శిలలు- మానవులం ఈ కథను వినండి! మీరే అంగీకరిస్తారు!' అంటూ యెట్టి నాన్చుడూ లేకుండా చెప్పేసేటట్లుగా కథను గూడా చెప్పేయాలి, కథలోని భావం సరికూలంగా వుండాలి, మోతాదు హెచ్చినా, తగ్గినా ప్రమాదమే!" అంటారు రాజగోపాలాచారిగారు

కీ॥శే॥ పుదుమై పిత్తన్ కథలు విషయాన్ని సూటిగా చెప్పుతూ సమాజంలోని కుట్రలను కడిగే విధానంతో కూడి వుంటాయి శ్రీదేకన్ గారు "పుదుమై పిత్తన్ సాహిత్యం కొరకే పుట్టాడు సాహిత్యం కొరకే గిట్టాడ"న్నారు అద్భుతమైన శక్తిమయితమైన శ్రీ రమునాదన్ "నేవూ నేనూ" అనే కథల సంపుటి ప్రచురిందబడింది

ఈ మధ్య నీతిదాయకమైన కథలు పొన్ మొలికరైగళ్ అనే పేరుతో 'పాపి' 'మణియన్'లు కొన్ని కథలనురాశారు. ఒక్కొక్క కథ ఒకొక్క నీతిని ఆధారం చేసుకొని రచింపబడ్డాయి. ఉదాహరణకు - "సంసార జీవితానికి కావలసిన నడత భార్యకు లేకపోతే వారిజీవితం యెంత హాయిగా జరిగినా వరితం శూన్యం" అనే నీతిని ఆధారంగాచేసుకొని ఉన్నదాన్‌మీనా" అనే కథను మణియన్, బై బిల్‌లోని ఒక వాక్యమైన "పిల్లలను మంచి పద్ధతులకు అలవాటుచేసి మంచిమార్గంలోనికి పెట్టకపోయినట్లయితే, వారి జీవితాంతం వరకు వారిని మంచిమార్గంలో నడిపించలేం అనే దాన్ని ఆధారంగా జేసుకొని తొట్టిల్ పళక్కం' అనే కథను 'పాపి' రచించారు

ఏకాంకి నాటికలు - నాటకాలు

ఇంతకు ముందే మనంనాటకాలను గురించి చర్చించాం తమిళంలో సరైన నాటకాలు లేవని, అయితే అనేకనాటక కంపెనీలుబయలుదేరాయి నాటక కంపెనీలను నడిపించే వారే తమ నాటకాలను రాసుకొనేవారు. నేడు తమిళ దేశంలో ప్రఖ్యాతి చెందిన నాటక కంపెనీ టి కె ఎస్ కంపెనీ చలన చిత్ర పరిశ్రమలు అభివృద్ధి కావటంతో నాటకాలు దెబ్బతిన్నప్పటికీ వీరు ప్రజల అభిరుచికి అనుగుణంగా నాటకాలలో సినీ పెక్నిక్కును అమలుజరిపారు అన్యదన్యరు చిత్రాలను సినీకంపెనీకి వరలకుండా నడుపుతూ వచ్చారు వారికి కావలసిన నాటకాలను వారే రాసుకొనేవారు. అలాగే ప్రారంభంలో వీరికి గురువైన శంకరదాస్ వ్రాస్తూవుండేవారు ఆ తరువాత నాటక రచయిత శ్రీ కందస్వామి గూడ వీరికి నాటకాలు రాసిపెడ్డేవారు. వీరు ప్రఖ్యాత సిమ్మి నటులైన ఎం కే రాధ తండ్రిగారు.

ఎస్ ఎస్ కృష్ణన్ కంపెనీకి 'ద్రావిడ మునేత్రకజగం' నాయకులైన అన్నాదొరై 'దండ్రమోహన్' లేక శివాజీ కందహిందూ సామ్రాజ్యం అనే నాటకాన్ని రచించాడు ఇందులో గణేశన్ శివాజీ పాత్రను ధరించేవారు. అప్పటినుండి అయనను శివాజీ గణేశన్ అని పిలవసాగారు అలాగే అన్నాదురై 'పేరిక్కా' అనే నాటకాన్ని గూడ రచించాడు తరువాత ఇది చిత్రంగా కూడ తీయబడింది.

నేడు రామయ్య అనే సినిమా కథకుడు నాటక రచయితగా అభివృద్ధిలోనికి వచ్చాడు వీరిని నాటక రచనకు ప్రేరేపించింది 'దినమణి సంపాదకులైన శ్రీ శివరామన్ 1930 ఉప్పు సత్యాగ్రహంలో విద్యార్థులు జైలులో మన్నప్పుడు శ్రీ శివరామన్‌గారు శ్రీ ద్విజేంద్రలాల్‌రాయ్ రచించిన బాండీనాటకాలైన 'దుర్గాదాస్' 'మేవాడ్ పతనం' 'షాజహాన్' నాటకాలను చదివి చెప్పే వారట రామయ్యగారి మొదటి నాటకం ఉషాపరిణయం ప్రదర్శింప బడిన తరువాత ఆతనికి మరింత ప్రోత్సాహం కలిగింది. అయితే మెహబూబ్ ఖాన్ నిర్మించిన 'అన్' తమిళ అనువాద చిత్రానికి వీరు పనిచేయటం వల్ల అందులో మమగ్నులై పోయారు శ్రీ ఎస్ వి. సహస్రనామం తమ సేవా స్టేజి నాటక కంపెనీకుమంచి నాటకం ఒకటికావాలనికోరటం చేత వీరు రవ్యన్ రచయిత గోగోల్ నాటకమైన 'ఇన్‌స్పెక్టరు జనరల్'-నాటకాన్ని తగు మార్పులతో తయారుచేసి దానికి 'ప్రెసిడెంటు వంచాకరం' అని పేరుపెట్టి యిచ్చారు ఇది విజయాన్ని సాధించింది.

తరువాత 'సుల్లియమంగళం'అనేనాటకాన్ని రాశారు ఇదికూడ విజయాన్ని సాధించింది తరువాత యిదిచిత్రంగా తయారు చేయబడింది 'ఇరోటియగన్' అనే రేడియో నాటకాన్ని రచించారు దాన్ని మార్చి స్టేజి నాటకంగా తయారు చేశారు దానికి 'తమిళ వలర్చి కజగం'వారు 1000రూపాలబహుమతియిచ్చారు తరువాత భారత కావ్యమైన 'పాంచాలి శపథం' కావ్యాన్ని సంగీత నాటకంగా రూపొందించారు మరో నాటకం 'పోలీసు కాదన్ మగల్' ఇది కూడ చిత్రంగా తయారు చేయబడింది

ఏకాంక నాటికను గురించి చూచాం నుమారు 40 ఎండవత్సరాల క్రిందట ఏకాంక నాటకాలు తమిళ సాహిత్యంలోబయలుదేరాయి

అయితే అంకాలు గల దానికే నాటకం అని పేరు ఆ రకంగా తక్కువ అంకాలు వుంటే నాటిక యని పిలుస్తారు. కొన్ని శతాబ్దాల క్రితం గల తాళ పత్రాలలోని నాటకాలలో అంక విభజన అనేదే కనిపించదు

ఉదా - మాక్కాంచేయ నాటకం, ప్రావదిస్వయంవర నాటకం. హిరణ్యకశిప నాటకం ఆ రోజులలో రాత్రంతా ప్రదర్శన జరుగుతూ వుండేవి 'హరిశ్చంద్ర విలాసం' లాంటి నాటకాలు వున్నప్పుడు నాటికల అవసరం లేకపోయింది

కొన్ని శతాబ్దాల క్రితం రాయబడిన 'కురవంజి' నాటకం, 'నాంది' నాటకం మొదలగు నాటకాలను యేకాంక నాటకాలనే చెప్పాలి అవి చిన్నవియేగాక ఒకే రంగంపై జరిగే సంఘటనలు గలవిగా వుండేవి

ఇంచుమించుగా 62 సంవత్సరాలకు పూర్వం రాయబడిన నాటకాలలో సంస్కృత నాటకాలను అనుసరించే అంకాలు విభజింపబడ్డాయి ఆ రోజులలో మూడునాలుగు గంటల కాలం ప్రదర్శించబడే నాటకాలకే అవకాశం వుంది, 40 సంవత్సరాలకు పూర్వం నటరతి అనే హాస్య వినోద పూరితమైన నాటిక వచ్చింది. అటు తరువాత స్కూళ్ళ వార్షికోత్సవాలలో ప్రదర్శింపబడటానికే నాటికలు తయారవుతూ వచ్చాయి 30 సంవత్సరాల క్రిందట రేడియో రావటంతో రేడియో నాటికలు తయారయ్యాయి

ఈ కాలంలోని ముఖ్యమైన నాటిక రచయితలు శ్రీ ఎం పి పెరియస్వామి తూరన్ అనే తూరన్ శ్రీ ఎం పి. సోమసుందరం అనే సోమ', శ్రీ ఎస్ వృద్ధాచలం అనే పుదుమైపిత్తన్" శ్రీ చిదంబరం సుబ్రహ్మణ్యం సుబ్రహ్మణ్యం రాఘవన్, రమునాదన్ మొదలైనవారు.

నవలలు

మన తెలుగులో వీరేశలింగం పంతులుగారి 'రాజశేఖర చరిత్రం'తో నవలా యుగం యే విధంగా ప్రారంభమైందో, తమిళంలో గూడ, 'ప్రతాప మొదలియార్ చరిత్ర' పద్మావతి చరిత్రలతో నవలాయుగం ప్రారంభమైందనీ చెప్పాలి

జాతీయ కవియైన శ్రీ సుబ్రహ్మణ్య భారతి శ్రీ స్వాతంత్ర సంస్కరణలు మొదలైన వాటికి తమ కవిత్వం ద్వారా ప్రచారం చేయడమే గాకుండా, వీరేశలింగం పంతులుగారు సాగించిన శ్రీ పునర్వివాహ ఉద్యమానికి ఆకర్షించబడిన వారిలో వీరుగూడ ఒకరు వీరేశలింగంగారు, వారు సాగించిన ఉద్యమాన్ని ఆధారం చేసుకొని భారతి 'దండ్రిక' అనే నవలా రచనకు పూనుకొన్నారు అయితే దురదృష్టవశాత్తు ఆయన నవల పూర్తికాకుండానే వుండిపోవలసి వచ్చింది ఈ అసంపూర్ణ నవలను ఆయన వదన రచన సంపుటిలో చేర్చారు.

'కల్కి' కృష్ణమూర్తిగారు రచించిన నవలలు పామరజనం మొదలుకొని పండితుల వరకు నెచాష్ అనిపించుకొన్నాయి వీరు నవలను చిత్రీకరించటంలో కొత్త పెక్నిక్‌ను చేబట్టారు ఈయన 'అలై ఓసై' నవల ఉపోద్ఘాతంలో ఇలా పేర్కొన్నారు

నేను చేసే రచనలో ఏదైనా యాలై లేక వంద సంవత్సరాలు విల్వగలుగుతుందంటే అది 'అలై ఓసై' యని చెప్పాలి"

ఈ నవల సాహిత్య ఎకాడమీ బహుమతిని పొందింది. ఈ మధ్యనే సోవియట్ రచయితలు దీన్ని అనువదించి ప్రకటించినట్లు పత్రికలలోగూడ చదివాం, ఇది ప్రజాదరణను పొందిందంటే కారణం కథాంశమే నని చెప్పాలి జాతీయోద్యమాన్ని ఆధారంగా చేసి కొని రచించబడింది యీ నవల 'కిరణామి శవద 'కాల్డబన్ కు యీ రచనా కాలం 1800 సంవత్సరం ఎల్లవుడక వరి మహేంద్రవర్మ ఎలాగున్నదని పిలువబడే నరసింహవర్మ పురిశేకి వ్యతిరేకంగా సాగించిన పోరాటం కథాంశం ఆ కాలంలో జైన బౌద్ధమతాలు శివ వైష్ణవ మతాల ప్రభావాలు కపాలిసులు నరహంతకులు యీ రెండు నవలల ద్వారా మనం స్పష్టంగా తెలుసుకొంటాం 'కల్కి' ఎంతో పరిశోధన జరిపి కొన్ని ప్రదేశాలను వీక్షించి యీ నవలను రచించినట్లు వారు చెప్పుకొన్నారు ఇందులో చరిత్రకు యేమాత్రం అపకారం కలుగలేదనే చెప్పాలి

ఈ రెండు నవలలు చిత్రంగా నిర్మింపబడ్డాయి 'పార్థిబన్ కనవు' తెలుగులోకి డబ్బింగ్ చేయబడిందికూడ. ఈ నవల 'శివగామి' పేరుతో తెలుగులో ప్రచురింపబడింది 'శివకామి శపథం' గూడ తెనుగీదబడింది కాని పుస్తకరూపంలో రాలేదు

తరువాత యువ రచయితలలో ఎమిరు 'అభిమన్ అని పిలవబడే అభిమానం వీరు మంచి కథాపద్ధతిలో కూడిన సాంఘిక నవలలను చారిత్రక నవలలను రచించారు చారిత్రక నవలలలో ముఖ్యమైనవి 'వేంగయిన్ మైందన్' నవల ఇది పోళ చక్రవర్తుల పరిపాలనను తెలియ జేస్తుంది (సుమారు 1000 కాలం) సింహళ దేశపు జయించి ఆ రాజకన్యను ఎత్తుకుపోవటం వారి తమ స్వాతంత్ర్యాన్ని తిరిగి నిలబెట్టుకోటానికే, చేసే కుట్రలు దమనుపూర పుంబ పినిమా చూసోట్లు వుంటుంది. గంగైకొండ చోళ పని ఉత్తర దండయాత్ర యీ నవలలో చిత్రించబడ్డది ఈ నవల 'అభిమన్'కు అభిమాన కీర్తిని దెచ్చింది. సాహిత్య ఎకాడమీ వారు యీ మధ్యనే యీ నవలకు బహుమతి ప్రదానం చేశారు.

తరువాత చెప్పుకోదగ్గ చరిత్ర నవల 'పల్లికొట్టై' 'నేజి నరైగళ్' అనేదిసాంఘిక చారిత్రక నవలని చెప్పాలి కథ ఈరోడ్‌లో ప్రారంభమై బర్మావరకు పోయింది. యుద్ధ కాలంలో బర్మాను జపానువారు ఆక్రమించుకొన్నప్పుడు. వారికి వ్యతిరేకంగా ప్రజాసైనికులు సాగించిన పోరాటంతో కూడివుంది. దీనికి 'తమిళ్ వలర్చికజగం' వారు మొదటి బహుమతులుగా రచయితకు రూ 1,000/- బహుమతి యిచ్చారు.

వీరు రచించిన సాంఘిక నవలలు 'పాలై విలక్కు' 'పోదు వెల్లం' ఇవి రెండు అద్భుతమైన నవలా అందాలను చెప్పాలి ఈ రెండు నవలలోను అదర్శాన్ని పెట్టుకొని ఆశయాల సాధనకు చేసే పోరాటం స్పష్టమవుతుంది, మొదటి నవల పిల్మాగా తమిళంలో తయారైంది.

'ఎంబుల-పనియం' అనే నవలలో తమిళ దేశంలోని చేనేత కార్మికుల నివిస్థితులను మాష్టరు పీవర్ల దోపిడీని శ్రీ రమునాథన్ కన్నులను కట్టినట్లు రచించారు అలాగే 'మయాలి', 'అర్వి', 'సోమ', 'అమ్మీ', 'తుమిలన్', జయకాంతన్, వెల్లిపు మొదలైనవారు తమ రచనలను చాల అద్భుతంగా రచించారనే చెప్పాలి

ఇతర రచనలు

హాస్యరచనలు ముఖ్యంగా 'పాపి' రచించిన 'వాషింగ్టన్ వివాహం' చాలా మెచ్చుకోదగినవే ద్రా ఆహారమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యంగారు 'నా ప్రయాణ పర్యటన' అనే పుస్తకాన్ని రచించారు ఇందులో సుబ్రహ్మణ్యంగారు చరిత్రకు సంబంధించిన విషయాలను తెలియజేయడంలో బాటు ఆ దేశాల లౌకిక విషయాలు నేటి రాజకీయాలను వివరంగా తెలియజేయటంచేత చాల ఆసక్తిని కలుగచేస్తుంది. అలాగే శ్రీ యం పి పోమసుందరంగారు ఇంగ్లాండులోని తమ అనుభవాలను శ్రీ ఆర్ శె నారాయణగారు 'నా అమెరికా పర్యటన' అనే పర్యటన గ్రంథాలను ప్రకటించారు

సాహిత్యంలోని భాగాలుగానే నాట్యం, హరికథా కాలక్షేపం, నాటకం, సంగీతాలను కూడ మనం చూడవలసి వుంటుంది అయితే వీటి నన్నిటిని పరిశోధించటం చాల కష్టతరమైన పని అయినా స్థూలంగా మీ ముందుంచుతాను

నేటి నాట్యాచార్యులలో ముఖ్యుడు శ్రీ వందనల్లూరు చొక్కలింగంపిళ్ళై వీరి పూర్వీలుకూడా నాట్యాచార్యులే వీరిది 'కూచి పూడి'వారి నాట్య పంథానే అనుసరించి వుంటుంది వీరిదగర నాట్యాన్ని అభ్యసించిన వారిలో నేడు చాలమంది 'నాట్యకళాభూషణ్' అనే బిరుదు పొందారు నాట్యంలో బాల సరస్వతి ప్రమందఖ్యాతిని పొందింది అభినయంలో ఆమెకుసాటి యెవరూ లేరు

హరికథా కాలక్షేపంలో సరస్వతీఖండే అందెవేసిన చెయ్యి ఈమె హరికథాకాలక్షేపం కొత్త పెక్నిక్‌లు అనుసరించింది. మదాలీ పథాలో వుంటుంది మన ఆదిభట్ల నారాయణదాస్ పక్కిలో వుంటుంది కథ చెప్పుతున్నప్పుడు సమయా సమయానుబట్టి అన్ని భాషలను - మరాఠీ కన్నడం, తెలుగు ఇంగ్లీషు భాషలను ఆమె ప్రయోగిస్తుందట. ఆమె హరికథంటే యెంత దూరంనుండైనా ప్రజాసీకం తండోపతండాలుగా వస్తారట

నాటకాలలో కథానాయికి పాత్ర మొదలుకొని కథానాయకుని పాత్ర ఇతర చిల్లర పాత్రల వరకు నటించి నాటకాభిమానుల చేత సెభాష్ అని పించుకొన్న వారు శ్రీమతి టి పి రాజలక్ష్మి ఈమె 'కుచేల' తమిళ చిత్రంలో శ్రీ కృష్ణుని పాత్రను, కుచేలుని భార్యగా నటించి తన పాటలతో ప్రజలను ఉర్రూత లూగించింది నటులలో చెప్పదగిన వారు శ్రీ ఎం. కె. రాధ వీరు 'రక్త కన్నీరు' నాటకాన్ని ఒకే ఊరిలో నెలల తరబడి ప్రదర్శించిన ఘటనలున్నాయి ప్రభుత్వం నిషేధించినా, తనను శిక్షించిన 'గీహాయణం' (రామాయణ నాటకాన్ని విమర్శిస్తూ) నాటకాన్ని ప్రదర్శించారు ఈయన విరక్తరాయుడే అయినా ప్రతిభతో ప్రజలను రంజింప చేశాడు

సంగీతంలో అఖిలభారత ఖ్యాతిని గాకుండా, యీ మధ్య ఇంగ్లాండు మొదలైన దేశాలకు వెళ్ళి అక్కడి ప్రజలను కూడ తనసంగీతంతో ఉర్రూత లూగించింది శ్రీమతి ఎం. ఎస్ సుబ్బులక్ష్మి

గ్రంథ సమీక్ష

కోర్టుమార్షల్ - కథల సంపుటి

క్రొవ్విడి లక్ష్మన్న ఎం ఏ బి ఎల్
వెల 3-00 దేశవిదేశ మరియు విజయవాడ

ఈ సంపుటిలో మొత్తం పదహారు కథలు కథానిక లున్నాయి

ఇవులో కోర్టు మార్షల్ విజయోత్సవం కొండవాలు వాదావిడి తరిలిన పేరికేంగులు తుంది- పంచికథలు రెండో ప్రపంచ యుద్ధకాలంలో సైన్యంలో ఆఫీసర్లుగా ఉద్యోగం చేసిన వారి అనుభవాలు కిష్టమైనవి సంబంధించినవి వీరిలో యుద్ధకాలపు జీవిత చిత్రణ దక్కుగాపు ది

కామయ్య అనారు, మొదలై నవివిరుద్యోగం దారిద్ర్యపు దాదనువ్వ క్తం చేసిన బాధితులపట్ల రచయిత సానుభూతి ఇందో వ్యక్తమౌతుంది కాని కథన విధానం కృత్రిమం అనిపిస్తుంది.

ఒక్క క్షణం, మా అబ్బాయి దృక్పథాలు పెట్టుబాటు గారి ప్రయాణం, అత్యంతాలు త్యాగం హేమహేములు మనస్తత్వచిత్రణాపరమైనవి వీటన్నిటా హాస్యం, అవహేళన, కుటుంబ జీవితంలోని అనుబంధాలు, దక్కుగా వర్ణితమయ

జూలై 10 న విడుదలకానున్న "డాక్టర్ చక్రవర్తి" లో జగ్గయ్య జానకి

చిత్ర సమీక్ష:

కైసే కహూం

అమ్మాయి అందచందాలు కలిగి, అణకువ అధ్యయనం కలిగిందీ అయినా తన అభిప్రాయాలనుఇతరులకు-అవసరమైనప్పుడు కూడాఅమెచెప్పలేదు; బహుశా అభిమానం వల్ల నేమో 'ఎలాచెప్పను: (కైసేకహూం") అనే తత్త్వం అన్పించింది. ఇలాంటి అమ్మాయి కథే బృందావన్ పిక్చర్సువారి కైసేకహూం చిత్రం.

ఈ నెల 26 న విడుదల అయిన యీ చిత్రాన్ని విజయవాడ శేషమహల్ త్రికళ వారికి 24 వ తేదీన ప్రివ్యూ ఇచ్చారు.

అమర్ (బిశ్వజిత్) దక్కని గాయకుడు పండిత్ జీ (మన్‌మోహన్ కృష్ణ) వద్ద సంగీతాభ్యాసం చేసి గొప్ప గాయకుడయ్యాడు ఆ సందర్భంలో అమర్‌నుపండిత్ తీసుకూతురైన రేఖ (నందా) మనస్సులోనే ప్రేమించింది. దీనిని అమర్ అంతగా పట్టించుకోలేదు. కాని, ఆమె తనకు కానుగా ఎలా చెప్పగలను" అనుకొంటూంటుంది

అయినప్పటికీ ఆమె అంతర్యాన్ని కనిపెట్టిన పండిత్‌జీ, అమర్ మామ (ఓంప్రకాశ్) వారి వివాహ విషయాన్ని మాట్లాడుతున్న సమయంలోనే అనిత (నాజ్) అనే యువతితో యింట్లోకి ప్రవేశించిన అమర్, తా నామెను వివాహమాడతనన్నట్లు తెలిపి అందరికీ ఆశ్చర్యపర్చాడు రేఖ ఆశలు కూలిపోయినవి

ఒక రోజున హఠాత్తుగా అమర్‌కు వరమ చెపుడు ప్రాప్తించింది. దీనితో అమితలో కొంత విముఖత ఏర్పడినట్లు అతనికి పొడగట్టింది.

అమెరికా వెళ్ళి ఆదర విన్యాసం ద్వారా డబ్బు కనిపెట్టేదనుకు చదువుకొని వచ్చాడు. కాని అది దాలేదు. మామ ప్రోత్సాహంపై ఆపరేషన్‌కు అమర్ అంగీకరించాడు

కాని ఆపరేషన్ చేయవచ్చిన డాక్టర్ (రెహమాన్) అనితాతో కలిసి తిరుగుతున్నాడే అమర్‌కు, ఆమనూనం తగిలింది కాని ఆపరేషన్‌ను జయప్రదమైంది. అనితాను డాక్టర్ చేతిలో పెట్టి తాను రేఖా పాణిగ్రహణం చేశాడు

కథ మామూలుదే అయినా బర్మన్ సంగీతం హాయిగొల్పుతుంది. మి రెమూర్తి ఛాయాగ్రహణంకూడా హాయిగూర్చుతుంది.

ముగ్ధ భావంతో దుఃఖంతో అభినాత్యంతో కూడిన పాత్రలకు నందా మంచి పోషకురాలే అయినప్పటికీ భాగా నటించింది. అమర్‌గా

హిందీచిత్ర వార్తలు

యస్ యస్ పిలిమ్స్ కలర్ చిత్రం 'జబ్ యాద్ కిసీ కి అతీహై' పేరుతోవచ్చు పూర్తి అయింది పెట్స్‌మీదికి వెళ్ళబోతున్నారు మాలాసిన్హా ధర్మేంద్ర నాయకీనాయకులుగా నటిస్తున్నారు. నిర్మాత, దర్శకుడు నరేష్ సైగల్, సంగీతం: మదన్మోహన్.

* * *

పి. యస్ వీరప్ప నిర్మిస్తున్న మొదటి హిందీ చిత్రంలో ధర్మేంద్ర సిమి, దిలీప్ కుమార్ వహీదా నటిస్తున్నారు. ఈస్ట్‌మన్ కలర్‌లో నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని శంకర్ జైకిషన్ చేస్తారు. విషాద్ సంగీతం నమ కూర్చారు

* * *

మాలాసిన్హా, మనోజ్‌కుమార్ నటిస్తున్న హర్స్ అండ్ మూవీస్ 'అప్నీహుయే పరాయే' పూర్తి కాబోతుంది. ఈ చిత్రంలో శశికళ లలితాపవార్, నీతా సుందర్ అగాలు నటిస్తున్నారు. నిర్మాత దర్శకుడు అజిత్ చక్రవర్తి పాటలు శైలేంద్ర హస్రత్ జైపురి, సంగీతం శంకర్ జైకిషన్.

* * *

నిర్మాత-దర్శకుడు-రచయిత రామానంద సాగర్ 'అర్జున్' ఈస్ట్‌మన్ కలర్ చిత్రంకోసం వారం రోజులు వరుసగా కర్జాత్ స్టూడియోలో షూటింగు జరిపించారు.

రాజేంద్రకుమార్ సాధన మెహమూద్ నానాపల్సికర్, మాలికా విరోజ్‌ఖాన్ శశికళ దూమల్ నటిస్తున్న ఈ చిత్రానికి శంకర్ జైకిషన్‌లు బాణీలు కడుతున్నారు శైలేంద్ర, హస్రత్ జైపురి పాటలు వ్రాస్తున్నారు.

* * *

నీతి పిలిమ్స్ 'హాజ్‌హైనెస్' చిత్రం పూర్తయినట్లు తెలుస్తోంది. జైరాజ్, దాండ్ ఉస్మానీ, హెలెన్ నటించారు నిర్మాత దర్శకుడు అనంద్‌జోషి సంగీతం భానూ తఖర్ (నూతన సంగీత దర్శకుడు)

* * *

మూవీ ఫేర్స్ 'హాలిడే ఇన్‌రంగూన్' చిత్రం కోసం సంగీత దర్శకుడు చిత్రగుప్త ప్రేమ్‌దవన్ వ్రాసిన ఒకపాటను రికార్డుచేయించారు. అశోక్‌కుమార్ రాగిణి, శైలేష్‌కుమార్ నటిస్తున్నారు బానాలియట్ దర్శకత్వం నిర్వహిస్తున్నారు.

* * *

మిత్రా ప్రొడక్షన్స్ 'జీ దాహతాహై' పూర్తి కావచ్చిందనితెలుస్తోంది. జాయ్‌ముఖర్జీ రాజశ్రీ, శ్యామా నటిస్తున్నారు

నిర్మాత, దర్శకుడు: పి మిత్ర, సంగీతం: ఆనంద్‌జీ.

* * *

తమ చిత్రానికి కాయో" పేరు మన్నిరు పాటలు: తం: ప్రేమ్‌నాథ్

* * *

పౌరాణిక చిత్రం శ్రీ వెళ్ళబోతోంది కాలేదు దర్శకత్వం రామచంద్ర

* * *

మూర్ నాయకీ నాయ్ ప్స్ 'పల్కి' ఈస్ట్ పటిస్తున్నాడు జానీ పాత్ర దరిస్తున్నాడు. మన్ యు సన్ని' సంగీతం నౌషాద్

* * *

దర్శకత్వంలో 'ట్రిప్ కాపురో తయారవు నిర్మాతదర్శకుడు ఈస్ట్‌మన్ కలర్ డి యో (బోంబే)లో

సినిమా

సోవియట్ చలన చిత్రాలు - వాటి వికాసాభివృద్ధులు

సోవియట్ సినిమా విప్లవ జ్వాలల్లో చేదిండుకొని సమస్త విప్లవాలకి నుంచి ఉద్భవించిందని చెప్పాలి ప్రపంచప్రథమ సోషలిస్టు రాజ్యావిర్భావంతోపాటు సోవియట్ సినిమా కూడా అవతరించింది అక్టోబరు విప్లవం పిమ్మట వెంటనే జారిస్టు అధికారుల ఉబ్బు ముఖాలు నిరక్షుక శ్రీమంతుల శోక కోట్లు, బంగరు మలామాల చమక్కులు ప్రదర్శించే యువకుల శేష విలాసాలు వెండితెరపై కనిపించకుండా శాశ్వతంగా చెరపివేయడం జరిగింది చరిత్రలో మొట్టమొదటి పారిగా శ్రమవల్ల అలసిన కార్మిక కర్షక సైనికులముఖాలు ఛాయా గ్రహణ యంత్రంతో తెరపైకి ఎక్కించబడ్డవి. ఆ కాలమున తీయబడ్డ చిత్రాలలో తమ ప్రజాసీకాన్ని విముక్తం చేయ నెంచిన మహోద్యమంలో కొందరు ఎంతటి వీరోచిత పోరాటాలు జరిపారో ఎందరు వీరస్వర్గ మలంకరించారో చూపబడింది. ఆ చిత్రాలు సోవియట్ ప్రజల పోరాటానికి శాశ్వత దర్పణాలు.

అయితే ఆ చిత్రాలు సాంకేతికంగా ఉత్తమమైనవి కాకపోవచ్చు ఆ కాలంలో సినిమా సాంకేతిక కళ అరంభదశలోవుంది. మరి పిల్మ్ దొరికేదికాదు అనుభవజ్ఞులైన ఛాయాగ్రాహకులు అరుదు. కాని కాలం గడిచినకొద్దీ సినిమారంగుకు తిరిగిన ఆ పిల్మ్ ముక్కలే అమరమైన ఎల్లవ ప్రతిబింబాన్ని రాబోవు తరాలవారికి చూపగలిగాయి గనుక సోవియట్ ప్రజలకు అవి అత్యంతప్రీతి పాత్రమైనవి

విప్లవం తరువాత కొన్నేండ్లు గడిచాయి. ఈ మధ్యకాలంలో సోవియట్ ఫిల్మ్ పరిశ్రమ శక్తిని అనుభవాన్ని సమకూర్చుకుంది. బెర్జిజనెస్టీన్ "పోట్యాంకిన్ యుద్ధనౌక" అనే చిత్రాన్ని నిర్మించాడు. ఇది నేటికి 26 ఏండ్ల క్రితం తీయబడ్డ చిత్రం. ఈ చిత్రం అనాడు ప్రదర్శింపబడటంతోనే సినిమా కళ గొప్ప విజయం సాధించిందని ప్రపంచమంతటా ప్రశంసలు వ్యక్తం చేయబడ్డాయి ఆ తరువాత ఐసెన్‌స్టీన్ మరొక చిత్రం తీయకపోయినా అతను ప్రపంచంలోని గొప్ప తలచిత్ర దర్శకులలో ఒకరుగా వినుతింపబడేవాడు

పోట్యాంకిన్ యుద్ధనౌక" సినిమా కళలోని జంగా గొప్ప విప్లవం తెచ్చింది. అది అన్ని కాలాలకూ, అందరి ప్రజలకూ చెందిన ఉత్తమ చిత్రమని నేటికీ పరిగణింప బడుతున్నది. దాని ఛాయాగ్రాహకుడు టిస్సె - యుద్ధ రంగంలో ఛాయాగ్రాహకుడుగా పని చేసిన వారిలో అతడు గణనీయుడు విప్లవంలో కూడ పాల్గొన్నవాడు అతడూ, ఐసెన్‌స్టీన్ కలసి విప్లవ ధ్వజ మెత్తిన నావికుల సాహస కృత్యాలను చూపుతూ ఉత్తమ కళాఖండం నిర్మించారు.అచిత్రంలో వ్యక్తమైన శక్తి వైతన్యాలు అనేక పూరితమైన అభివ్యక్తీకరణ ఎంత గొప్పవంటే, చిత్రం విప్లవంలోని ఒక్క సంఘటనకుగల పరిమితులను దాటి తొక్కింది. పాశ్చాత్య సినిమాలకూ నీడే నేడా వుంది. సామ్యవాద భావాలు, సామ్యవాద విన్యాసాత వాస్తవికత వీరోచిత పోరాటం విముక్త మానవుని కృషి-ఇవి సోవియట్ సినిమాకు ముఖ్య ఇతివృత్తాలు అయ్యాయి

"పోట్యాంకిన్ యుద్ధనౌక" అరంభంమాత్రమే అతరువాత పుడోవ్‌కిన్ రంగంపైకి వచ్చాడు 'తల్లి" అనే చిత్రం తీసి సోవియట్ సినిమా విప్లవాత్మక కళను నిలబెట్టాడు. తల్లి చిత్రం ఒక సాధారణ శ్రీకాళ అమెఒకకుటుంబానికి మాత్రమే పరిమితమైన వ్యక్తి కాని విప్లవకారుడైన తన కుమారుని ప్రభావ వల్ల ఆమెకూడా పోరాటంలోకి దూకుతుంది. ప్రజలనుబట్టే తన ధ్యేయమని భావిస్తుంది.

అయితే పుడోవ్‌కిన్ పద్ధతి వేరు ఆ పద్ధతిలో సృజనాత్మకత వుంది అతను వట్టుదల కలవాడు, వాస్తవికతను చూపాలనేవాడు కాబట్టే గొప్ప దర్శకుడయ్యాడు ఐసెన్ స్టీన్ రీతి వేరు. అతనిది కాల్పనికశైలి అతని చిత్రాలలో భావుకత, కవిత్వం కన్పిస్తాయి అయితే వీరు ఉభయులూ తమ ప్రజలపై అచంచల విశ్వాసంతో విస్పష్టభావంతో ఒకే ధ్యేయంతో కళాఖండాలు సృష్టించారు.

కాలం గడించింది కొత్త నిర్మాతలు వచ్చారు. యుక్రేనియన్ కళాకారుడు అలెగ్జాండర్ దొజెంకో ఐసెన్ స్టీన్ కల్పనికశైలిని అనుసరించాడు, రూపకాల కారాలు, అతిశయోక్తులు అతనికిష్టం గ్రిగరి కొజింట్సేవ్, లియొనిడ్ ట్రౌబెర్గ్ నెర్జీ గెరాసిమొవ్ వంటి

అనతోలీ పరోవ్

వారు 'పదనం' వంటి పద్ధతిని చేపట్టారు. అయితే వీరందరి లక్ష్యం ఒకటే. అదే సామ్యవాద వాస్తవికత అంటే వివిధ రీతుల కళాదులకు ఇందులో సంపూర్ణమైన అవకాశాన్నాయి

1920-1930 మధ్య ఉత్తమ చిత్రాలెన్నో వచ్చాయి వాటి నిర్మాణంవల్ల సోవియట్ ఛాయాగ్రహణ కళ ఉత్తమ శ్రేణికి వచ్చింది పెంకో చిత్రం నేల కంటా మయమైన కాకుండా పాత కొత్తలకు జరిగే సంఘర్షణ, పలుక్కుల నిర్మూలన సామూహిక క్షేత్రాల అవతరణ యీ చిత్రంలో చూపబడ్డాయి సర్వకాలాలోను, సర్వప్రజలలోను వది ఉత్తమ చిత్రాల లెక్క వచ్చినవుడు వాటిలో నేల కూడ ఒకటవుతుంది. సోవియట్ రష్యాలో చివరి మూకీ చిత్రాలలో (శబ్దం లేనివి) ఇది ఒకటి.

ఈ కాలంలోనే జార్జిపెట్రోవ్ వాసిల్‌యేవ్ అను వారలు చెపయేవ్ అనే చిత్రాన్ని నిర్మించారు. ఇది సోవియట్ చిత్రాల నైపుణ్యాన్ని చూపడమేగాక, యుద్ధనౌక" చిత్రం వలె సోవియట్ సినిమా ప్రగతిని ఒక అడుగు ముందుకు తీసుకుపోయింది. "చెపయేవ్" లో విప్లవకారులు వీరకర ముఖాలతో మౌనంగా రాతి మనుషులవలె ఉండరు. ఇందులో విజయీలు ధాయలు కనిపిస్తాయి కథానాయకుడు చెపయేవ్ జానపద నాయకుడు సైనిక నాయకుడు మామూలుగా వుండే లోపాలు, బలహీనతలు అతనికి వున్నాయి.

థియొనిడ్ ట్రేబెర్గ్, గ్రిగర్ కొజింట్సేవ్ మూడు చిత్రాలు నిర్మించారు వీటిలో ముఖ్య పాత్ర పనిచేసే జీవనోపాధి సంపాదించుకొనే కుర్రవాడు, ప్రేక్షకులను దాలా ఆకర్షిస్తాడు, జీవితంలోని మనిషివలె వాస్తవమైన పాత్ర అతను సినిమా కథా నాయకుడి వలెగాక పాటి మనిషి వలె ప్రేక్షకులకు అగుపిస్తాడు

ఈ విధంగా అకాలపు చిత్రాలపైవిధ్వంతో కూడివున్నాయి రష్యాసమర విప్లవసమరాన్ని, సామ్యవాదంకోసం జరిగే పోరాటాన్ని సోవియట్ అధికార స్థానాన్ని అవి చూపెట్టాయి అగ్రాండరు జర్జీ అయొసెఫ్ హీపిత్స్ అనువారలు ప్రొఫెసర్ పొలెజయేవ్ పద్ధతి ననుసరించి అభ్యుదయవాదులైన వేదావులు విప్లవంలోకి ప్రవేశించడాన్ని బాల్టిక్ దివ్యాటీ అనే చిత్రంలో చూపారు. ఈ ఉభయులే ప్రతిత్వ సత్యుడు" అనే చిత్రాన్ని తీశారు ఇందులో గ్రామసీమలో సామూహిక క్షేత్రాల విజయం, ఒకప్పుడు అణచివేయబడినట్టి పేదరైతులలో ఆత్మగౌరవం పెంపొందడం చిత్రింప బడింది, నెర్జీ యుత్తెవిచ్ పైయెత్తు అనేచిత్రాన్నితీశారు ఇందులో కార్మికులమధ్య పోర్పుడ్డ కొత్త అనుబంధాలు చూపబడ్డవి.

ఈ చిత్రాల్లో ఇంత వైవిధ్యమున్నప్పటికీ మూల విషయం ఒక్కటే నూతన సామ్యవాద కళలో మనిషి ఎలా పెంపొంది వ్యక్తిత్వం తెచ్చుకుంటాడో అదే సర్వసామాన్య వస్తువు

రెండవ ప్రపంచ యుద్ధం, ఆ తర్వాత

రెండవ ప్రపంచ యుద్ధంలో సోవియట్ ఛాయా గ్రహణం మరొక దశకు చేరుకుంది. సోవియట్ ప్రజల జీవితంలో అది అత్యంత క్లిష్ట సమయం అయినా సినిమా నిలదొక్కుకొని స్థైర్యం ప్రదర్శించి ప్రజలను పాసిజంపై పోరాటంజరువవలసిందిగా ప్రబోధించింది. వార్తా చిత్రాల నిర్మాతలు యుద్ధరంగంలో అగ్రస్థానాలకు వెళ్ళి పనిచేశారు. 'టిల్లాపార్టీ స్పెక్టేటర్ దండయాత్ర", యుద్ధం తరువాత సాయంకాలం 6 గంటలకు", 'తన దేశ రక్షణకు పూనుకున్న వనిత"వంటి కథాచిత్రాలు ప్రజలకు శత్రువుపై రెచ్చిపోయే ప్రోత్సాహం కలిగించాయి. విజయం వారిదేనన్న విశ్వాసం కలిగించాయి

అయితే సోవియట్ సినిమా అభివృద్ధి పాపీగాపాగలేదు యుద్ధానంతరంవ్యక్తీపూజవల్ల సంస్కారిత్యా నాణ్య రీత్యా పరిశ్రమ క్షీణించింది వర్తమానాన్ని చూపే చిత్రాల సంఖ్య తగ్గింది



జూన్ 27 న విడుదలయిన "శ్రీ సత్యనారాయణ మహాత్మ్యం" లో కృష్ణకుమారి

ఎప్పుడో తాతలనాటి కాలాన్ని, చారిత్రక వస్తువులను చూపడం మొదలుపెట్టాయి.

రష్యా కమ్యూనిస్టుపార్టీ 20వ కేంద్రమహాసభతో సోవియట్ ప్రజల సృజనాత్మకశక్తి వికసించిం తక్కిన రంగాలవలెనే సినిమా రంగంలో కూడా వాస్తవమైన నవచైతన్యం కన్పించింది. రంగంలోని వృద్ధులు, యువకులు కలసికట్టుగా పనిచేసి కొత్త చిత్రాలు నిర్మించారు. అవి సోవియట్ సినిమాకు అంతర్జాతీయ ఖ్యాతి నార్జించాయి ఇది మరొకదశ అయితే పార్టీ 20 వ మహాసభనుండి నేటి వరకూ సోవియట్ సినిమా "అభివృద్ధి శేషం పూలబాట అని చెప్పడానికి వీలులేదు. చుట్టూరాయ్ తీసిన నిర్మలాకాశం" "నలభై ఒకటి" "నైనిక పని పాట" ఆండ్రిటర్‌కోవిస్కీ నిర్మించిన "ఇవాన్ బాల్యం, మిఖేల్ కలటోజోవ్ తీసిన "ది క్రేన్స్ ఆర్ ఫ్లయింగ్"

తుంగభద్రాతీరంలో ఛాయాచిత్ర వారి ఔట్ డోర్ షూటింగ్

ఎన్. టి రామారావు, జగ్గయ్య, జమున గీతాంజలి గుమ్మడి నర్మనాథం, మిక్కిలినేని, రాజబాబు, హేమలత మున్నగువారు నటిస్తున్న భాయ చిత్రవారి చిత్రంలో కొన్ని సన్నివేశాలు ఇటీవల తుంగభద్రాతీరంలో ఔట్‌డోర్‌లోతీయబడ్డాయి ఈ ఔట్‌డోర్ షూటింగులో రామారావు, జగ్గయ్య, జమున పాల్గొన్నారు ఇప్పటికి ఈ చిత్రంలో దాదాపు ముప్పాతికవంతు పూర్తి అయింది.

శ్రీ కె ప్రత్యగాత్మ దర్శకత్వంలోనున్న ఈ చిత్రానికి కథ, మాటలు: పినిశెట్టి, సంగీతం రాజేశ్వరరావు కలవతిరావు పాటలు: కొసరాజు దాశరథి శ్రీశ్రీ: ఛాయ: ఎస్. కె రాజు కళ: కృష్ణారావు, నిర్మాతలు: కె సుబ్బరాజు టి చలపతిరావు.

శ్రీ విరల్ ప్రొడక్షన్స్ అండ్ కంపెనీవారి "అగ్నిపరీక్ష లో రాజశ్రీ, జయంతి

వంటి చిత్రాలతోపాటు వినుగు పుట్టించే కొన్ని తప్పు చిత్రాలు కూడా వచ్చాయి ఇందుకు కారణం ఏమిటంటే ఫిల్ము నిర్మాతలు ప్రజల అద్భుతమైన పాంస్కృతికావృద్ధిని గ్రహించలేక పోవడమే ప్రజలలో సంస్కృతి పెరిగినపుడు వారి కోర్కెలు కూడా కొత్త దిశలవైపు పోతాయి. ఈనాడు సోవియట్ సినిమా ప్రేక్షకుడు వెండి తెరపై సాటిమనిషిని చూడగోరుతాడు తనలోని ప్రతిభావ్యుత్పత్తులు తాను ఎన్ని రకాలుగా వున్నాడో తెరపై కన్పించే కథానాయకుడు కూడా అలాగే వుండాలి సినిమాలోని ముఖ్య పాత్రలు చేసే పనులను చూడడమేకాక వారి అంతరంగిక ప్రపంచాన్ని కూడా చూడ నభిలషిస్తారు వేటి రష్యా ప్రేక్షకుడు

పాత్రల అంతరంగిక ప్రపంచం

సినిమా దర్శకులు తమ ఇతివృత్తాన్ని గాఢంగా పరిశీలించి పాత్రల అంతరంగాన్ని మూపెట్టే సంఘటనలను పరిణామ విశేషాలనూ గుర్తించగా, మహోదాత్తంగా చూపిదేనే తామ కృతార్థులమని ఇప్పుడివుడే గుర్తిస్తున్నారు ఈ గుర్తింపువల్లనే మిఖేల్‌లోయ్ తీసిన "సంవత్సరంలో కొమ్మిది రోజులు అన్న చిత్రం రష్యాలోనూ విదేశాలలోనూ విజయ విహారం చేసింది. సామాన్యంగా చిత్రాలలో పాత్రలు ఎదురెదిరి లేకుండా నటించాలని అంటూవుంటారు కాని యీ చిత్రంలో పాత్రలు అలా నటించవు అని అలోచిస్తాయి బాబోవ వాదాలు చేస్తాయి వర్షపు జడుపుతాయి కాని ఆ అలోచనలు, వాదాలు తర్కాలు వినడానికి ఆసక్తిని కలిగిస్తాయి వాటిల్లో వర్తమాన విశేషాలే వుంటాయి అవి ప్రజ లెదుర్కొనే సమస్యలు కావడంచేత ప్రేక్షకులు కుతూహలంతో చూస్తారు. ఎంతగా ఆనందిస్తారు.

నేను ఇ తరరకూ సోవియట్ చిత్ర నిర్మాతలలో పాత తరంవారిని గూర్చి, కొత్తతరం వారినిగూర్చి చెప్పాను కాన యీ విభజన వాస్తవానికి కృత్రిమమైనది. అంద్రీటర్‌కోవిస్కీ యువదర్శకుడు ఇవాన్ బాల్యం" తీసి మంచిపేరు తెచ్చుకున్నాడు మరి మిఖేల్ కలటోజోవ్ వయస్సు అధికమై దాటింది కాని అయన తీసిన "ది క్రేన్స్ ఆర్ ఫ్లయింగ్ గొప్ప విషాదాంత చిత్రం. అందులో అసాధారణమైన అంతరంగిక శక్తులెన్నో పున్నాయి అమోఘమైన నటనవుంది కెమెరా పనితనం వుంది. అనేక కళలను సమన్వయించి దక్కిన సమ్మేళనం సాధించాడు యువహృదయం గల ఆ మహానుభావుడు. మిఖేల్ కలటోజోవ్ సమ సమభ్యుదయ ప్రసందదృష్టిని, ముఖ్యంగా సోవియట్ ప్రజలు దృష్టినీ ఆకర్షిస్తూవున్న క్యూబాను గూర్చి గూడా ఒక ఫిల్ము తీసి అతి క్లిష్టమైన కార్యాన్ని సాధించిన వాడయ్యాడు

విఖ్యాత ఇటాలియన్ ఫిల్ము డైరెక్టర్ గ్యూసెప్పీ డాటిన్ సోవియట్ ఫిల్ము నిర్మాతలతో కలిసి పాపిస్టు వ్యతిరేక ఇతివృత్తంగల తూర్పువైపు వెళ్ళారు అన్న చిత్రాన్ని నిర్మిస్తున్నాడంటే సోవియట్ సినిమా కళ కాదుల ప్రశస్తి ఎట్టిదో బోధ పడగలదు ఇది ఎడతెగని వాస్తవికత వల్ల వచ్చిన ప్రశస్తి ఈ చిత్రంలో ప్రసిద్ధ సోవియట్ సినిమా అభినేత్రి కాతియానా సామోయిలోవా నటిస్తూవున్నది.

సోవియట్ సినిమాకళ మానవత్వం ప్రజలమైత్రి అనే ఉన్నత సూత్రాలను అదర్శాలుగా పెట్టుకొని వాస్తవికత అనే మంజాలో చురోగమిస్తున్నది.

(మొదటికాలం తరువాయి)

ఫిలిం పరిశ్రమ కేంద్రాలను అధ్యక్షులరీలను, థియేటర్లను సందర్శించాడు. జూన్ 10 న హంకాంగ్ అతరువాత శుక్రవారం బాంగ్‌కాక్ సందర్శించాడు జూన్ 14 న సింగపూర్ వచ్చాడు అదేరోజు వారి సతీమణి శ్రీమతి అన్నపూర్ణ వారిని సింగపూర్‌లో కలుసుకొన్నారు మలేషియాలోని ఆంధ్ర అసోసియేషన్ ఆఫ్ ఫెడరేషన్ ఆఫ్ మలయా అండ్ అర్ట్స్ కౌన్సిల్ పెనాంగ్‌లో శ్రీనివాసం మీద 15 రోజులపాటు వారిసతీమణితోబాటుగా పర్యటించారు. మలయాలోస్థిరపడిన ఆంధ్రులు అనేక ప్రాంతాలలో శ్రీ అక్కినేని, వారి సతీమణికి సన్మానం చేశారు

వీరు జూలై 2 నహైద్రాబాద్‌కువస్తున్నారు

'తండ్రికోసం అన్వేషణ'

హృదయాన్ని కదిపివేసే సోవియట్ చిత్రం

సోవియట్ దేశపు దైతోరష్యా నుమిగాలము దట్టము అయిన అడవుల్లో ఆ బాలికకథ ఉద్భవించింది. మైత్రి మానవత్వం, ప్రేమల కథ యిది జర్మన్ ఫాసిస్టులకు వ్యతిరేకంగా దేశభక్తి ప్రపూరితయుద్ధంలో సోవియట్ ప్రజలు జరిపిన వీరోచిత పర్యవలకథ.

శాంతియుతగా, ఆనందంతో జీవిస్తున్న ఒక సోవియట్ నగర ప్రజలపైన జర్మన్ ఫాసిస్టులు తెచ్చిపెట్టిన ద్వితీయ ప్రపంచ సంగ్రామం భాయలు పడి అమాయకులైన అనేక మంది స్త్రీ పురుషులు. వారికలు హత మారిపోయారు శత్రువులచేత నగరం శేష మట్టము చేయబడుతుంది. చుట్టిపోయిన తల్లిని హత్తుకొని కన్నీరు కారుస్తూ బడు సంవత్సరాల బాలిక లెనా వుంటుంది

ఒక ముసలివాడు యేడుస్తున్న లెనాను చూచి ఆమెను తన యింటికి తీసుకువెళతాడు. పూర్వం అడవి కాపలావాడుగా పనిచేసిన ఆ ముసలివాడు యిప్పుడు దట్టమైన అడవిలో మనుమరు యాంకా వుంటున్నారు. యాంకా, లెనాలు స్నేహితులయ్యారు. యాంకా పెంపుడు కుక్క వాళ్ళకు తోడు.

నాజీలు సోవియట్ ప్రజలతో జరుపుతున్న పోరాటాల్లో ఓడిపోతున్నారు రైలో రష్యన్ గెరిల్లాలు ప్రతిచోట చురుకుగా పనిచేస్తున్నారు. డాడ్ వనాన్‌వారికి నాయకుడు. అతనిని పట్టుకొంటే వేలకొద్దీ మార్కులు బహుమతి యిస్తామని నాజీలు ప్రకటించారు కాని దేశద్రోహులు యెవ్వరూ కనబడరు. గెరిల్లాలకు సోవియట్ ప్రజలు పూర్తి చుట్టుకున్నారు ఇలా వుండగా లెనా బందువుల కోసం వెతకటానికి వెళ్ళిన ముసలివాడు నాజీలకు పట్టుబడుతాడు. లెనా యెక్కడున్నదో మామను అతనిని బలవంత పెడతారు ముసలివానికి అప్పుడు తెలుస్తుంది. లెనా గెరిల్లా నాయకుడు డాడ్ వనాన్ కూతురని, లెనాను తంపేస్తామని బెదిరించి వనాన్‌ను పట్టుకోవాలని వారిలక్ష్యం.

ముసలివాడు నాజీలను అడవిలోకి తీసుకుపోయి వారిని మోసం చేస్తాడు కాని ఒక చోట జరిగిన పోరాటంలో చనిపోతాడు లెనా యాంకాలు తప్పించుకు పారిపోతారు. కాని తర్వాత బందింపబడతారు

డాడ్ వనాన్ జర్మన్ ఆఫీసర్ దుస్తులలో స్వయంగా వచ్చి జర్మన్ కమాండర్ మీదికి తుపాకి యెక్కుపెట్టి లెనాను తీసుకొని పారిపోతాడు

"తండ్రికోసం అన్వేషణ" అనే యీ వర్ణచిత్రం సోవియట్ దేశంలోని "కైలోయిస్ ఫిల్మ్" స్టూడియోలో నిర్మింపబడింది. కిన్ నొరాల్ దీనికి దర్శకుడు

లెనా యాంకాలుగా అన్యాలొమెంకోత్సా, వోవా గుస్కోవ్‌లు అద్భుతంగా నటించారు.

చిత్రంలో యుద్ధకాల వాతావరణం అద్భుతంగా చిత్రింపబడింది. గెరిల్లాలు జరిపిన వీరోచిత తర్యలు దక్కుగా చూపబడ్డాయి.

జూన్ 18 వ తేదీనుండి యీ చిత్రం మద్రాసు పాప్సీ థియేటర్‌లో చూపబడుతున్నది

దీనితోపాటు "తండ్రదరోకానికి యాత్రా" అనే మరొక డాక్యుమెంటరీ చిత్రం కూడా చూపబడుతున్నది. దీనిలో రోదసీ పరిశోధక విజ్ఞానమూడు కె ఇ త్సియోల్కోవ్‌స్కీ మొదలు కొని యిప్పటివరకూ కొనసాగిన రోదసీ పరిశోధనల గురించి చూపబడింది. అదుగో రోదసీనౌకలు రోదసీ యాత్రికులు [illegible] విధానం ఇందులో చూపించబడ్డాయి.

జులైలో రానున్న 'బభ్రువాహన'

శ్రీ నేషనల్ ఆర్టుపిక్చర్స్‌వారు నిర్మిస్తున్న పౌరాణిక చిత్రం 'బభ్రువాహన' జూలైలో విడుదల కావచ్చునని తెలుస్తున్నది

ఇందులో అర్జునుడుగా ఎన్ టి రామారావు, బభ్రువాహనుడుగా దేవం ఉయాచిగా, యమ్. వరలక్ష్మి, చిత్రాంగదగా రాజసులోచన, శ్రీ కృష్ణుడుగా కాంతారావు నటిస్తున్నారు. వీరు గాక యిలా రేలంగి ముక్కామల, వంగర, పేకేటి, మాస్టర్ నాగరాజ వేలంగి, సీతారాం, ఎల్ విజయలక్ష్మి మున్నగువారు నటిస్తున్నారు.

ఈ చిత్రానికి రచయితగానేకాక దర్శకులుగా కూడా శ్రీ సముద్రాల రాఘవాచార్యులు గారు పని చేస్తున్నారు సంగీతం పామర్తి రాయ కమల్ హాస్.

మహాభారత యుద్ధానంతరం యుద్ధంలో అనేకులను చంపిన పాపపరిహారార్థం ధర్మరాజు తలపెట్టిన అశ్వమేధయాగపు అశ్వాన్ని గురించి వచ్చిన తగాదాలలో తండ్రికొడుకులు అర్జున బభ్రువాహనుల మధ్య జరిగిన యుద్ధమే ఈ చిత్రానికి మూలకథ.

కొత్తపుంతలు తొక్కుతున్న భారతీయ సినిమారంగం

భారతీయచిత్రాలలో ఈ ఏడాది రాష్ట్రపతి పతకం శ్రీ కె ఏ అబ్బాస్ నిర్మించిన 'సెహర్ ఔర్ సప్నా' ఒక లభించడంతో భారతీయ చిత్రరంగంలో కొత్త పుంతల్ని త్రొక్కుతున్నట్టే భావించుకోవచ్చు. రాష్ట్రపతి పతకం ప్రదానం చేయడం వల్లనే యీ మార్పు వచ్చిందన భావించడానికి వీలులేదు అసలు ఆ చిత్రంలోనే అటువంటి విప్లవాత్మకమైన మలుపు లున్నాయి

కథ: నగర జీవితంలో మురికి కూపాల్లో హీనాతి హీనమైన బ్రతుకును వెళ్ళబోసే అతి సాధారణమైనప్రేమికయువదంపతులగాథఅది, ఆకరకు పూర్వంరాజకపూర్ లాంటి అభ్యుదయ దర్శకులు కమ్యూనిస్టులైతీసిన చూపాలు గాని అబ్బాస్ మాత్రం అలాగాక వాస్తవకథా వైదగ్ధ్యాన్ని అడుగడుగా చూపించాడు.

హీరోహీరోయిన్లు వరికొత్తవారు అంతకుముందు ఇరవలుతీసిన అభ్యుదయ చిత్రాల్లో హీరో హీరోయిన్లను ప్రతిభ శ్రేణికి చెందినవారినే పెట్టారుగాని వరికొత్త వారిని పెట్టలేదు. 'సెహర్ ఔర్ సప్నా' లో కొత్త ప్రోవఖరి పూర్వం రాజకపూర్‌గాడు, పుల్లయ్యగాడు హెచ్ యం రెడ్డిగాడు మొదలైన ప్రముఖులు, సినీ రంగానికి కొందరిని తీసుకావడానికి మాత్రమే కృషిచేసినవయిందాయ్యారు. కాని అడుగునిక యుగంలో సినీ పరిశ్రమ అంతా వ్యాపార రంగంగా మారిపోయిన ఈ దశలో కొత్తవారిని తీసుకోడం మంచే నష్టానికి సాహసి చడం లాంటిది శ్రీ సుందరంగాడు, శ్రీ అడుర్తి సుబ్బారావుగారు అతిశయోక్తికాదు.

'శేనెమనసులు'లో వున్న వన్నెండు పాత్రలకూ కొత్తవారినే నిర్మాతలు ఎన్నుకున్నారు ఎవరా కొత్తవారు? వారు సినిరంగానికే కొత్తవారు గాని, నాటకరంగానికి మాత్రంకాదు ఆ ఎన్నుకున్న కొత్తవారిని చూసి ఆంధ్రదేశంలోని ఔత్సాహిక నటులంతా నేడు ఎంతో గర్వపడుతున్నారు.

కృష్ణ, రామమోహన్, తలపతిరావు, వెంకటేశ్వరరావు మూర్తి కోటేశ్వరశాస్త్రిగారం నటన